UNIVERSAL LIBRARY

నాటకహర్షము

సంపాదకుఁడు.

యేలూరిపాటి వెంకట సత్యనారాయణ.



మొదటికూర్పు 2000

శ్రీ సీతారామాంజనేయ ప్రె

ఇన్నీస్ పేట

రాజమహేంద్రవరము.

ఒక్కమాట.

నాకు కవిత్వమురాకను, బాగుగ భాషాపజ్ఞానములేకను, అభిప్రాయమే ముఖ్యోద్దేశముగభావించి వ్రాసిన యీచిన్నమర్మము నందెట్టిలోపములుగాని, తప్పులుగాని యున్నను, నన్నుమన్నించి, ఇందలి సత్యాసత్యములు చదువరుల బాగుగ గమనింపగోరెద. చాలానాటకములకు, నటకుల నామములువినిపరుగెత్తుట, నటనజూచి మోసపోవుటవల్ల, యిట్లువ్రాయకుతూహలముపుట్టెను.

నే నే.

—: అంకితము :—

విభుని

బ్రతికించుచున్న

సావిత్రికే.

—: పెద్దలపలుకులు :—

—○ ○ ○—

చిరంజీవి

పోరంకి వెంకట సుబ్బారావు చే

రచియింపబడిన 'నాటకమర్మము' అచ్చుబడకమునుపే నేను ఆమూలాగ్రముగ వింటిని. ఈనాటి నాటకసమాజములలోని సభ్యులు చేయునట్టి అపకృత్యములన్నియు ఇందు వెలిపుచ్చబడినవి. నవలవలె నిది చదువుకొనుటకెంతో మనోహరముగనున్నది.

(Sd) చిలకమర్తి లక్ష్మీనరసింహము.

12 జనవరి 1933.

రాజమహేంద్రవరము.

* * *

నా మిత్రులగు పోరంకి వెంకటసుబ్బారావు గారిచే రచియింపబడిన 'నాటక మర్మమును' తుది వరకు జదివితిని. నాటకములనుజూచుటవలన గల్గిన యనుభవమునుబట్టి వ్రాసినటులతోచుచున్నది. పుస్తకమును ముట్టినవా రికచాలునని వదలరు. నవ్వకుండనుండలేరు. కొనకుండ మానలేరు. పండితులు, పామరులుకూడ చదువతగినది. వేయేల? ఈకాలపు నాటకసమాజాలు యీగ్రంథమును జూచి తమలోని కొన్ని లోపాలు సవరించుకుంటారని నాసమ్మకము. నాట్యకళాభిమానులు తలలూంచి 'సెహబాస్' అని తీరెదరని నానిశ్చయము.

పండిత మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రి.

23 జనవరి 1933.

రాజమహేంద్రవరము.

*   *   *



నాటకపర్వము.

౧

మొదటిభాగము.

కృష్ణానగరం:— బ్రాహ్మణవీధిలో వేసంకాలం ఉదయం 10 గంటలకు.

—— :o: ——



అప్పుడే టిఫిన్ తీసుకుని, కారాకిళ్లీ నములుతూ బీడీ కాలుస్తూ, కోరమీము వడితిప్పుతూ, బొస సవిరించుకుంటూ చిన్నచిన్న త్రేణుపులతో చట్టుచెంగావి మడిపంచి కట్టుకుని అరుగుమీద

గున్నకుర్చీలో నలుబదియైదేండ్లయువకుడు గూర్చుం
డెను. ఆయిల్లు చాల యెత్తరుగులుగల యొక
పెంకుటిల్లు. వీథివైపున నాయింటిగోడలమీద పం
చరంగులతో చిత్రబొమ్మలు వ్రాయబడియున్నవి.
అందు మొదటిది—విగతవస్త్రలై జలకమాడుచున్న
గోపికలు, వారిచీరలదొంగిలించి పొన్నవృక్షమున
దాచబెట్టినకృష్ణుడు. రెండవది—శకుంతలపమిటను
యెడమ చేతితో లాగుచు కుడిచేతిని నామెకుడి
భుజముపైజేర్చుచున్న దుష్యంతుడు. మూడవది—
తన్నొకత్రక్కెడపళ్లెమున గూర్చుండబెట్టి, రెండవదా
నిలో తనయావత్తుధనమునుబోసి తూచుచున్న సత్య
భామనుజూచియు, తులసిదళమును జేత బట్టుకుని
ప్రక్కనునిలుచున్న పతివ్రతాశిరోమణియగు రుక్మి
ణినిజూచియు మందహాసముతోనున్నకృష్ణుడు. నాల్గ
వది—వికృతరూపమున సురాభాండమునందుకొని
తనదుస్థితికి విలపించుచున్న హరిశ్చంద్రుడు. అయిద
వది—బడలికచే నిద్రించుచున్న దమయంతిచీరలో
సగముచించి తానుధరించి అదియేమంచిసమయమని
నామెనువీడి పోవప్రయత్నించుచున్న నలమహా
రాజు. ఇకనారవది—ఆకాశమార్గమునబోవు యము

ధర్మరాజు పాత్రము ధరించినప్పు నత్యాః తుంబురాని మొరపెట్టుచు నాతని వేడుకొను పాటని.

ఇట్టి పాత్రములలో నాగోడలు మిగుల శోభ స్కరముగ వెలుగుచు దారిపోవువారికి కన్నులపం డువుగ నుండెను. అప్పుడప్పుడు దేవతలబొమ్మలున్నపుడు చే పామరులు తమ చుట్టలు పారేసి, చెప్పులు వదిలి నమస్కారములు చేయుచుండిరి. వీటిలో పురుషపా త్రములన్నియు నా సొగసుకు నింపాదిగా ఒప్పున్న యువ కుడు ధరించువాడు. అందుచే నా బొమ్మల నాతడు తదేకదృష్టితో జూచుచు తన భావచింతనలో నిమగ్నుడగుచుండును. తనపటి నాయిని కెదురుగ నున్న బోడిగోడల విశాలమైన దొడ్డిలోనున్న మం చినీళ్ల బావికి వచ్చుచు పోవుచున్న స్త్రీరత్నములు బరువుమోయుటజూచి మిక్కిలి జాలిపడుచుండును. అతడెప్పుడరుగుమీదున్నను ఈ రెండుపనులతో కాలము గడుపగలడు. అయినటి నావిడిగోడల న్నియుగూడ తాను, తనవుంపుడుకత్తెయగు పిచ్చా యియు తదితర నాటకములధరించు పాత్రలుగల ఛా యాపటములతో నిండిపోయెను. ఈతనికి పదునా రవయేటనే నాటకరుచి అంకురించుటచే నాటక

పాండిత్యము సంపాదించగలడని యీ చుట్టుపక్క గ్రామములలో గొప్పవాడుక. కాని అంతపిన్నవయస్సునందే నాటకాభిలాషగలుగుటకు వాడెంతగడేకారిగ నుండెనోయనిగాని, విద్యాభిలాష యెంతతక్కువగ నుండెనోయనిగాని, తలిదండ్రులయందెంతభక్తి గౌరవములుకలిగి యుండెనోయనిగాని, ఎంతటి దుస్సహావాసములుగలిగి యుండెనోయనిగాని యెవరునూ నాలోచింపకుండిరి. ముప్పదియేండ్లనుండి సహవాసముగల పిచ్చాయియే యిందుకు సాక్షి. ఇతనికి తనంతగొప్పయెక్కరు లేడని మహాగర్వము. అందులో నియోగపంతులాంగము మరీని. తనకంపెనీలో వేషధ్రంగించు చాకలిపేరిగాడులగాయితు, ఇంటిలో భార్యవరకూ యెవరితో మాట్లాడినను మాటలసొంపు నాటకపంథే. తన కెవడూ పెట్టిపోషింపలేదని ఎంతటిపెద్దమనిషి వచ్చిమాట్లాడినను నాతని చులకనగా తృణీకరించి నిరసనగా మాట్లాడుటతనిమతము. ఆయూరంతటిలో తనకంపెనీమెంబర్లుదక్క యితరగ్రామస్థులతో నాతనికి స్నేహితుడన్నవాడొక్కడూ లేడు. తక్కిన నటకులను పురుగులవలె యెంచి వారి తప్పులు రోజులకొద్ది చెప్పగలడు. ఎవడైనా నటకు

మర్మము.

డాయూరు వచ్చేడంటే తాను నలుగురుమెంబర్లను వెంటబెట్టుకుని నాతనినాటకముకు వెళ్లి అడుగ డుక్కీ వంకలువెతికి నానాఅల్లరీ చేయుస్తాను. ఇట్టి సుగుణపుంజమగు నాయునకుడే నామర్మనాయకు డగు వెన్నముద్దల కోనేటిరావు. అట్లాతడు బీడీపొగ ఊదుచున్నసమయమున నావీధిని నతితొందరగ బోవు తనకంపెనీమెంబరగు పానకాలరావునుజూచి పానకా! రమ్ము, రమ్ము! చాలదినంబులకు గాని పించితివి. గ్రామముననుంటివా? దేహమున స్వస్థ తయేనా?

పాన— (ఈతడు కోనేటిరావుగర్వము పూర్తిగనెరిగినవాడైనను తానతనికంపెనీలో నుండు టచే సమయస్ఫూర్తిగా ముఖప్రీతి మాటలతో నాతనిపొగడుచు కాలక్షేపము చేయువాడు. కోనే టిరావు నేవిషయమైమాట్లాడినను యీతనూకట్టి యందులకు ఆమోదభావము సూచించుటే గాని దానికి భిన్నాభిప్రాయము వెలిబుచ్చడు. ఈతను కేవలం వెర్రివైదీకి.)

లేకేమండి. కరువులో అధికమాసమన్నట్లు డబ్బులేకపడుస్తూంటే ప్రయాణాలుకూడానా. ఏదో

సంసారతాపత్రయముతో ఇలాకొట్టుకుంటున్నాను.

కోనే — నీవు టిఫిన్ తీసికొంటివా?

పాన — టిఫిన్ లాగేఉంది నాబ్రతుకు. నిన్న రాత్రి మాఅన్నముచేసుకున్న కాలీకాలని కొయ్యకొట్టెముక్కవుంటే అదికాస్తతిని రెండునీళ్ళుతాగ్రేను. మాటీఒకటిఫినేనా. అడక్కండి.

కోనే — ఎచ్చటికింత సూర్యరశ్మికివెరువక బయల్దేరితివి?

పాన — ఆమొర్రే నేను మొదటే మనవి చేసేను. ఇప్పుడావకాయిరోజులు నాప్రాణానికే వచ్చేయి. కాయి, నూని, మన్ను, మంటిగడ్డకోసం ఇలానన్ను తిప్పిచంపుతున్నారు. పోనీ ఊరుకుందామాంటే ఏటికేడాగీఉండేవస్తువు. కూరనారలులేకపోయినా ఊరగాయముక్కతో కాలక్షేపముజేయవచ్చును. గంపెడు పిల్లలు గలవాణ్ణి. మీకీబాధలేమియు లేవుగదా! అదృష్టవంతులు.

కోనే — నీకు వర్తమానము జేయుదలచుకొంటిని. నీవేకానిపించితివి సంతోషము.

పాన — నేనును మిమ్మల్ని కలుసుకుందామని వారంరోజులబట్టి యాయుత్తపడుతున్నాను.

కాని మాఆడవాళ్ల జ్వరము, మాఅమ్మనడుము నేప్పి పిల్లల దగ్గురొంపలచేత తీరుబడి, మనస్థిమితము లేక రాలేకపోయినాను. ఈడబ్బునిక్కచ్చిసమయంలో ఏదోగట్టుకు జేరుస్తారని గంపెడాసతోనున్నాను.

కోనే— నిజముగ బాధపడుచున్నను యట్లు బయటకు తేలుట మంచిదిగాదు. అది మీశాఖలో పము. అయిననేమి లే. ఈమధ్య నాటకములు లేక యూరు పాడుపడినదని పురవాసులు తెగబ్రతిమాలుచుండిరి. నీయభీష్టమేమి?

పాన— శుభం. నన్నుకూడ, మీకోనేటిరావుగారితో జప్పి నాలుగునాటకములు వేయించమని బంతాటలోను, చెరువు గట్టుమీదను, కూర్లమార్కెట్టులోను, పెద్దబజారులోను, ఎక్కడకనిపించినను అందరూ పేపుకుతింటున్నారు. మూడుసంవత్సరాలక్రితం ఆనాడు దుష్యంతకు పురవాసులు జేసిన అల్లరకు మీరు యికనెప్పుడు కృష్ణానగరమున ట్రేజిమొక్కనని జేసినశపథము బాగాపనిచేసింది. పురజనులకు బాగుగ బుద్ధితెప్పించింది. ఇతరకంపెనీలవాళ్లువచ్చి ఆడినను వాళ్లతాతసొమ్ము దాచబెట్టినట్టు డబ్బుదోచుకుపోవడమేగాని మనకంపెనీ ఆటకట్టు,

నాటకచాతుర్యం, పిట్టువరుక—, వైరువరుక— మొద లగు నేత్రానందవిషయాలు న్యా కెక్కడవండీ? అయితేయేమి, 'పెరటిచెట్టు మందుకురాదు.' అయి నదేదో మరిచిపోయి మీరుజాలిదల్చి తల్చుకుంటే పురవాసులకోరికమాటటుండగా నాబోటిగాళ్ళను దరిజేర్చినవారగుదురు. మంచిఖర్చుసమయం. ఊర గాయి ఎలా ఖుండెక్కుతుండాయని తెగబెంగ పెట్టుకున్నాను.

కోనే:—నీఆవకాయి కూలిపోను. నేనుం డగా నీకేమియు భయము లేదు. నాబుణములు జూచినయెడల నీకు పిచ్చెక్కి (Heart failure.) [గుండెకాయి ఆగిపోపుట] కూడ తటస్థించునేమోయని నాభీతి. నీవు నాముఖ్యమిత్రు డవుగాన నీకుదెల్పుచుంటిని వినుము. ఇదివరకో దుష్యంతునకుకుట్టించినపచ్చనుఖమల్ కోటుకున్న, శకుంతలకుకుట్టించిన పట్టులంగాకున్నూ సొమ్మునీ యలేదు. పాదుకకో దశరథునకు రు 50-0-0 లు నీయవలె. ఆరెండుప్రదర్శనములకు పెండాలుసుసు ము రు 150-0-0 లు ఇంకను రెడ్డిగారి కీయలేను. బీడీతాంబూలాది చిల్లరవాడకమునకు రమారమి

మర్మము.

రు30—0 0 లువరకూ పెరిగినది. కాని పాటలయ్య రుపద్దు రు 40—0—0 లయ్యేను. ఇంకనుముఖ్యముగ చెల్లవలయు పెద్దమొత్తమేమన—నేను, రామదాసు, విశ్వామిత్రుడు వాడుకున్నందుకు Universal Wine & Spirits Company [యూనివర్సల్ వైన్ అండ్ స్పిరిట్సు కంపెనీ] వారికి రు 2500/-- లకు [illegible] ఇన్ని దినాము లచే [illegible] సమస్త సద్గు[illegible]మైన సిద్ధార్థ ముకొక్కా—నా! ఊరగాయకే [illegible] ముగవు [illegible] చుంటివి.

పాన:— అయ్యా! పిదూషక మునిబాలక పాత్రలువేయు నాబోటి వెర్రివైదికముండాకొడుకీ—ఊరగాయఖర్చేగొప్పఖర్చు, కురాడిలతకు రాథాళ్య సమే బ్రహ్మాండమైన శుభకార్యము. నూకాలమ్మ తీర్థమే గొప్పయాత్ర. మీబోటి హీరోపాత్రలువే యువారికివన్నియు వట్టిత్రుణప్రాయములు, మీపేరే నాటకానికి పెయ్యరూపాయీలు తెస్తుంది.

కోనే:— అద్దియేనాశ్చైర్యమునూ్నా. రెండు రాత్రిలు రంగు పూసుకొన్నచో ంటివన్నియు భస్మీభూతంబులుకానేరవా—పానకా?

పాన:-- కాకేమండి! అదిగో గంటకూడా కొట్టింది. భగవంతుడు సుహృదయులకట్టి శుభశకునములు కల్పిస్తాడు. నాకొకసందేహము. మీది కేవలంహీరోకేరక్టరుగనుకతప్పదుగాని రామదాసు విశ్వామిత్రులు పవిత్రపాత్రలుగదా, వారుకూడా Spirits company [స్పిరిట్సుకంపెనీ]లో వాడక మేనండీ?

కోనే:--నీవింకను, ననుభవశూన్యుడవుగాన దానిరహస్యమెరుంగవు. నాగొప్పపాత్రలు నీకేతెలియునుగదా. నేను వెదజల్లు రసికత్వమునకున్నూ, విశ్వామిత్రుడు పూరించుకోపమునకున్నూ, రామదాసువొప్పించు భక్తికిన్నీ లోనుండురసమహిమగాని నీతబలాహారోన్మాదియములా! అదిలేనిదే ప్రిదర్శనమంతయు రసాభాసై, చప్పగనీరుగారి, సభవారిచప్పట్లకు లొంగిపోవును. నావన్నియు సాత్విక పాత్రలుగాన ఏ (నాల్గవ జార్జిప్రభువు విస్కీ-యో) (King George IV) సరిపోవునుగాని ఆకాలకౌశికుని క్రోధజ్వాలలకు (ఎక్షా నెంబరు 1.) Exshaw No. *1.* గాని పలుక నేరదు.

పాన:--సరే! ముందెక్కడప్రదర్శింప నిశ్చయించినారు?

మర్మము.

కోనే:-ఇంకను పురజనులకు నానుష్యంతా దిపాత్రములు చూడవలెనని వారికన్ను కాయలు కాచువరకు ఇక్కడ వేయనొల్లను. ఇంకను వేడి పుట్టించవలె. పేరు సంపాదించుటకిదొకమార్గము. ఇప్పటిసామ్మునిక్కచ్చిసమయములో మొదట పల్లెటూళ్ళకే బోవదలచితిని. అచ్చట మాకెన్నిసనుపాయములుండును. ఏఎర్రిమడిపంచికట్టినను, ఏపంజాబీలాల్చీ పరిక్కజేబులతో తొడిగినను, ఏతడికుంకుమమెత్తినను, ఏభైరవిరాగంతీసినను మనలనడుగువారుండరు. మనము పరిదర్శించు దినములన్నియు సంతదినములగుటచే సంతమూకకు భయమొంది తగుపెద్దమనుష్యులెవ్వరురారు. అయినను మనరాబడికవియే మంచిదినములు. స్టేజిసామగ్రికి గడమంచీ మేజాబల్లలు దొరుకును. కాఫీటీలుమీగడపాలతో త్రాగవలెనన్న పల్లెటూళ్ళె పెట్టిందిపేరు. నాటక బడలికలులేకుండా రెండుపూటలయందు గడ్డవంటి పెరుగు త్రాగవచ్చు. ఇత్యాదిరహస్యములింకను గలవు. కాన మొదట నమలాపురము మొదలిడుట మంచిదనితోచినది.

పాన:— మంచిదండీ, పల్లెటూళ్ళే ఇప్పుడు

రాబడికి తావులు. ఏమన్నాపింగుంటే అక్కడేపుంది ప్పుడు. పట్నవాసములలో అన్నితాకట్టులు, వేలాతే గాదూ. పైగా ఏమున్నా నాటకం, నటునుల్ని మెచ్చు కుంటే నాళ్ళగామా ఈరోజుల్లో. ఆమధ్య నేను కొత్తపేటనుంచి పడవలో వస్తూంటే బొబ్బర్లలంకలా కువిూద పోతున్న 6 గంటలకు ఒకపాలికాపురు రాత్రిడు పసుపుల్ని పళ్ళకి చేలో మేపుకుంటూ మీరు తులాభారంలో సత్యభామను వేళాకోళము చేయు పాట పాడుకూ చిదానందముగా కూర్చున్నాడు. వాడికి తబలా—వాడి చేపాటికర్ర మీద వేళ్ళనున్న అమోఘమయిన ఉంగరాలలో కొట్టడమే. అయితే యేమి. ఏమి వాయుస్వరపునరసంధి. ఎక్కడో నేర్చు కున్నాడో గాని. అ ది వి ని నే ను గట్టుమీదనుంకి పడవ లాకుదాటేవరకూ వాడిపాటవింటూ నిలబ డ్డాను. అదేపాట ముక్కాయింపులతో పావుగంటపా డేడు. ఏమిసన్నసంగీతమనుకొండీ! ఎక్కడవిన్నను మీపాటలే, మీసాపేంబులే, మీమట్టులేపాడడం, నలు గురు కూర్చుని నాటకి పద్యమై మొమ్మాడి తేముందు మీ పేరే గాన్నారా. మీరు సుఖము సూపించిన జాలు. అంతాడబ్బే. సంవత్సరాలకొద్దీ మీరాకకె

మర్మను.

గురుచూస్తున్నారు. మీనాటకం చూడాలని ఊరూర పరితపించిపోతున్నారు ప్రజ.

కోనే:- అంతపేరుప్రతిష్ఠలకు కారణ మేమో నీకు తెలియునా? పిల్ఫిన వెంటనే కరపత్రిక పదేపదివేస్తూ బ్రతిమాలించుకోనుటచేతను, క స్త్రీ ప్రిల్లు ఒకరివిరాదరాకరు పోటీలగాచేస్తూ మెచ్చించి, ఒప్పుకున్నడబ్బులో మూడవవంతు కూడా యిచ్చు కొనకపిదే వెళ్ళకపోవుటచేతను, వెళ్లినా రాత్రి స్టేజిమీదనక్క తవితరసముదయములంకు నగుస్తక్కట బడకపోవుటచేతను Self Respect అనే ఆత్మగౌ రవమును కాపాడుకొనుటచే ఇంత ప్రఖ్యాతికి కారణమగుచున్నవి. పిల్ఫిననేచాలని పరుగిడిన, కోనేటి బెట్టునరేపడింది!

పాన:- నిజమే! ఎవడో ఆత్మగౌరవమనే మాట తనతాతముత్తాతలనాటినుండి యెరుగనిమూర్ఖుడు యిదంతా 'గర్వమని' పొట్టముక్క అనగానే సరా, వాడిలెక్కేమిటి. ఆమాత్రంలౌక్యం ఉండాలి. అందులో, మీమౌనస్వభావమే (Reservedness) మిక్కిలి కొనియాడదగ్గది.

కోనే:- నీవు వారం రోజులలో మనకోనసీ

మనుష్యులు సిద్ధముగనుండవలెను. సీనులన్నియు చక్కబెట్టుకొనవలెను.

పాప:- నేనెప్పుడూ సిద్ధమే. అయితే రిహార్సలు చెప్పుడూ మొదలిడదాము. టైము లేనట్లున్నది.

కోనే: నీవెప్పుడడిగిన యిట్టిప్రశ్నలే అడిగితివి. ఇకను పెరటిదారినే యుంటివి. పిండికొట్టి నాటకములకింకను రిహార్సలులేనా—షష్ఠిపూర్తివాటికి కనలేనక్కరలేదు.

పాప—సరే! నేను శలవుతీసుకుని తిరిగికనపిస్తాను.

కోనే—మంచిది. రేపురాత్రి కనిపించుము. కొంచెముపనియున్నది.

పాప—(నడచుచు తనలో; ఊసుపోనికబుర్లతో గంటపని పోగొట్టేడు. మళ్ళీవేస్తున్నాడేదో ప్లాను. కొండకీ వెంట్రుకకీ ముడేస్తాడు. ఇప్పుడీకోనసీచటూరు యెలాగాకొనసాగేదికాదు. నేనెరుగుదు. డ్రస్సా, సామానా, తెర లా! ఏమిట్టుకు ఆడతాడక్కడ? ఏమీఅక్కరలేనట్టు చెపుతాడు కబుర్లు. వీధిభాగోతపాడిలాగ గంతులేనా వెయ్యాలే నివాళ్ళము గొంతుకలెంత బద్దలుగొట్టుకుంటేయే

మర్మము.

ఘుంది. ముందు మంచిపూ రేసుదల్స్తాడు—బాబు-నాజ్యోతిషమే నిజమైతే అమలాపుర తరువాత మస్ఫై కృష్ణాసాగరమే తేలుమనోడు. అమలాపుర మంటే అ తలోకువగాడు ది—నాయనకి. సూదాము 'షిన బోతూం రు చెంమకు' అడగడు.

కోనే—ఒగే ఫ్లే, హ! ే మబీసెలు ే సుసురమ్ము (అని లోపల్లికి కేకలువేసెను.)

షేరి—తెత్తున్నానండి. తెస్తున్నానండి.
(తెచ్చేడు)

[కోనేటిరావు భీష్మించుకొని దృష్టి నూతి వైపుకు పారించేడు. తనలో]

పాపము స్త్రీలెంత బాధపడుచూడిలా బావికడ. తడిబట్టలు కట్టుట, నీరు తోడుకొనుట, బరువుమోయుట, చాల జాలికరముగనున్నదే! ఆ ముసలావిడ అరగంటనుంచి తడిబట్టతో ఉన్నది. ఆ కోమ్మమనిషి యెంతబిందెమోయుచున్నదో! అప చ్చజా కెట్టుఅమ్మాయి ఎంతవగర్పుతో తాడులాగు

నుస్సునో! ప్రతిదినముజూదమాడనుగనుక నేనెంతో జాలిపడుదునుగాని ఇంటివద్దనుండు వీరిభర్తలకుపి రికష్టములు తెలియునా! నాభార్యచేకూడమోయిం చినచో దానికిబాగా బుద్ధివచ్చును. పేరిగాడు తె చ్చుటచే దీనికి పొకితనము హెచ్చగుచున్నది. నామనోహరి పిచ్చాయిచేకూడ కొన్నికొన్నిప నులు చేయించును. పాపము ... మొన్నపిచ్చాయికి నాలుగుపట్టుపరికిణులు, ... మజ తల బాగారపు గాజులు కొనేసరికి నుబ్బ ... నిద్రాహారములులేక పడ్చి యిరుగుపొరుగువారితో చెప్పి నన్నుగొట్టచేయునా! ... అంతర్గత లేకతమా! ఇ ... నాకు రిమ్మతిగినచో నానక్కి ... వాడులును. ఎవరొచ్చెదరో చూడుము. ఏటయి నదో లేదో యియకను. పన్నెండుకొట్టుచున్నది. యీనాడుపుకాళ్ళ ముకిక్టిముండ త్వరగాచెయ్యదు. పిచ్చాయి అసలేఉండలేదు. తన ఆచారంతో మమ్మల్ని చంపివేయుచున్నది. ఆశనిమహాపురు షుడు యేడేళ్ళగాని, యీశనిదేవత జన్మమంతాను చమురుకాళ్ళ ఉడుకుపోతుముండ. (అని విసు క్కుంటూ లోపలికెళ్ళేను.)

మర్నాడు.

(మధ్యాహ్నం 4 గంటలకు.)

భీమరాజుపేటనుంచి వెంకటదాసను నాటకకంట్రాక్టరు ఇల్లువెతుక్కుంటూ వచ్చి గోడల మీద బొమ్మలుజూచి ఆగి కుర్చీలో కోనేటిరావునుజూచి—

అయ్యా! నాటకాల కోనేటిరావుగారి యిల్లిదేనాండి? మీరేనాండి? (అనిఅడిగెను.)

కోనే—(అతికీవిగా) ఏంకావిషయమై? మీగ్రామ నామధేయమేమి?

వెంక—మాది భీమరాజుపేటండి. ఇంటిపేరు సంయితం నేను రెండొడ్ల వెంకటదాసునండి. నాటకం కంట్రాక్టుకు వచ్చేనండి.

కోనే—(ఆతురతతో) రండి, రండి! (అని ఒకకుర్చీ తనదగ్గరకులాగెను.)

వెంక—నాకొకవారంరోజులలో రెండునాటకాలు కావాలండి.

కోనే—(పెదవివిరిచి) లాభంలేదు. మేము రెండునెలల్లో కొనసీమటూరు పెట్టుకుంటిమి. పదిహేను దినములవరకూ రాలేదు. ఈరోజున మూహూర్తలేదు. మీరు ఇరువదితారీకుపిమ్మట ఏర్పరచుకొనుడు. ఏనాటకములు కావలెను?

వెంక — అరిశ్చంద్రుడు, రామదాసులు చూసి చాలాగొప్ప తొందరంటున్నారండి మాపూర్వగోళ్ళు.

కోనే — నిష్ఠూరస్వరాన వేవెలికితీశారే! సరే పలుకుడు.

వెంక — మీరే చెప్పాలి.

కోనే — చెప్పటకేమున్నది. మా నాటకములకు మూడేసివందలరూపాయీలు మామూలే. మనిషినిబట్టి మేముచెప్పము. ఎవరైననూసరే. ఒక్కటే రేటు. చూడండి తలుపుమీద కంపెనీనాటకపు రేట్లు, నాపాత్రల రేట్లు. (అని వీధితలుపు చూపించేడు)

వెంక — (చూసివచ్చి) కొంచెం యిశిదంగా చెప్పాలండి.

కోనే — అనగా!

వెంక — ఒక్కనాటకానికే మూడొందలాండీ!

కోనే — అవును. రాకపోకలుమావి. భోజనాదులుమీవి.

వెంక — ఇంకాభోజనాలాండీ! అంటే భోజనమేనాండి!

మర్మము

కోనే—ఒక్కటేమి—ఉదయం 6 గంటలకు మధ్యాహ్నం 2గంటలకు ఫలహారములు—మాపుర మాయింపుమీద. ఉదయం 9గంటలకు సాయం త్రం 7గంటలకు భోజనము. రోజుకు పాతిక బీడీకట్టలు, వందకారాకిళ్ళీలు. అక్కడున్న దినములలో నలుగురునౌఖర్లు, ఇద్దరుచాకళ్ళు, ఒకమంగలి. వేడి నీళ్ళస్నానములు, మీగడపాలు, ముంతపెరుగులు కావలెను. పరాయిగ్రామంలో భోజనసదుపాయములకు చిక్కుపడమా! అవెల్లప్పుడూ కంట్రాక్టరువే. అవికాకనే మా రేటు. పూర్వము రైలుఖర్చులుకూడా మీవే. కాని యివిమంచిరోజులుకాకపోవుటచే వాటినిప్పుడు మేమేభరించుచున్నాము.

వెంక—మీరెరుగుండి యింకాయింతపెద్ద రేట్లు సెలవిస్తున్నారా! మొన్నమానాడొకడు నాటకంతీసుకుంటే నూటపాతికొచ్చేసరికి బ్రహ్మాండమైంది. పాతికఖర్చులయ్యాయి. వొందాళ్ళకిచ్చేడు, మనిషిమిగిలేదు, పడినకష్టంతోసరా. అదీనయమే. కొంతమట్టుకు చేద్ది తగలకుండాను.

కోనే— అట్టివారినాటకములకు అల్లే వచ్చును. మాకు మూడువందలిచ్చుట మీకేమీ

నష్టము లేదు. క్రొత్తవారిదగ్గర మేము బేరమాడము. ఊరికే చెప్పుటకాదు. మీరాబడి చూచుకొనుడు. మాకూ, మా సామానుకే వందరూపాయిలగును. మే మెంతశ్రమపడవలెనో మీకే తెలియునుగదా. హరిశ్చంద్ర రామదాసులు రెండూ మొదటినుండి చివరవరకూ నావే నాటకాలు. చాలకష్టము. రామదాసునాటకమున నేను ఉపవాసముతో నాటించవలెను. అది భక్తిరసప్రదాయకమైన నాటకము.

వెంక:- మరోమాటరానివ్వండి. నన్ను మాట్లాడకుండచేస్తేసరి. ఈరోజుల్లో డబ్బెవ్వడి దగ్గరా లేదండి. వెండిబంగారాలన్నీ మారువాడీకొట్లెక్కుతున్నాయి. నూరెక్కడమే కష్టమైపోయిన రోజులొచ్చేయి.

కోనే:- అయినను మీరాబడి చూచుకొనుడు. ఏమీభయము లేదు. మమ్ముల తీసుకెళ్లిన వారికెన్నడు నష్టమన్నశబ్దము లేదు.

వెంక:... అంతికే కాదండి, మరీ. మీదగ్గరకు రావటం.

కోనే:- మీగ్రామం చిన్నదిగావున రు 250లు యివ్వండి. ఇక బేరము పెట్టకండి.

మర్మము.

వెంక:— అబ్బో యింకా యెక్కువే. నేనింతను కోలేను. ఇంకా రెండుమెట్లుదిగాలి మీరు.

కోనే:— ఇంకను జేరమా! మాకుకిట్టదండీ మరి. సరే రు 200లు ఇత్తురా?

వెంక:— ఇన్నిమాటలుచెప్పక ఆఖరుధరమా ట చెప్పండి మరిపోతాను.

కోనే:— అట్లైనవెళ్ళండి. ఆవలిపేధిని 'ధన లక్ష్మీసమాజ,' ఉన్నది. అక్కడదొరుకుతాధనమేమీకు.

వెంక:— శెలవండి (గుమ్మందిగి వెళ్లుచుండగా)

కోనే:— వెంకటదాసుగారూ—రండి—అంత కోపమా.

వెంక:— (అరుగెక్కి) ఏ తమాట. మాకు కోపమెందుకండీ. మీఆట మీదగ్గిరుంది. మాడ బ్బు మాదగ్గిరుంది. ఇదేమైన బలవంతమా. ఇక బే రమెంతుకండీ. తిండి సకంమేము, సకంమీరు పెట్టు కుని నాటకానికి నూరురూపాయీలచొప్పున వస్తారా?

కోనే:— బాగాకోసేసేరు. మీకైనా, నాకైనా తెగింపుండాలి. సొమ్ము తెచ్చినారా?

వెంక:— ఇప్పుడు బజానా రు 50 లిచ్చి తక్కిన రు 150లు నాటకానికి రు 75లు చొప్పున మావూళ్లోయిస్తాను. అందుకిప్పుడు రాసిమ్మంటే కూడా రాసిస్తాను.

కోనే:— మాకు రాతకోతలతో పని లేదు. అనుకున్న ప్రకారం అణాపైసలుతో పుచ్చుకుని వచ్చిఆడుతేమాపని. దగాలు లేవు మాదగ్గిర. అరువులు లేవు. నాటకానంతరమున టిక్కెట్టుసొమ్ము ఇచ్చేదమన్న మీరూరకుందురా. ఈరోజువరకు మీదయవల్ల మాకు ఆలాజరుగుచున్నది.

వెంక — (గుండెల్లోరాయిపడి) అయితే ఎల్లుండి అంతసొమ్మూ తెస్తానండి. శెలవుతీసుకుంటాం.

కోనే — ఖాయమేనా. ఎల్లుండిట్లు మీరారాక కెదురుజూచుచుందును. పోనీ— తెచ్చినదివ్వండీ.

వెంక — అంతా ఎల్లుండేయిస్తాను. మరెళ్లొస్తానండి.

కోనే — మంచిది. మంచిది. మీతోస్నేహముకలిసినందుకు చాలాసంతోషముగాడున్నది. (వెంకటదాసు నడిచిపోవుచు తనలో) మంచిబేరమే


రాబాబు! ఎలాగో యివతలపడ్డాను. ఈయనదరి ద్రమంతా నాదగ్గిరే తీరాలంటే యెలాగ-మా ఇంగ్లీషుడాక్టరుగారిలాగ. తిండి, నౌఖర్లు, కిళ్ళీలు బీడీలు నిర్నయమే. మంగలి, చాకళ్లు, నౌఖర్లతో తేల్చేడీయన. నయమే. అందుకే కంట్రాక్టర్లు బెదిరిపోతారు పిల్లనిచ్చూసి. బాగా వొళ్లువాచున్న వాడుగాని పిల్లతో బాధపడలేదు. తిండిమొఖం యెరగనట్టు అడిగేడయ్యా! ఈయనడపోష్యాలూ, సామానూ, ధరలూ నాకు తెలియవని మహాకోసేడుకోత. ఆయనధర్మమాఅని సొమ్మంతాయిస్తే నేకాని రానని నన్ను బతికించేడు. అక్కడికీ దగ్గరలేకపోయినా రు50 లుయిస్తానన్నాను. పుచ్చుకోకూడదూ. బాగ్రిమ్మడు. ఈరోజుల్లో యిచ్చేవోడెవడు. నాబోటిసన్నాసి ఎలాగిస్తాడు. ఇంకీయనకొక సలాం. ఎందుకొచ్చింది.

కోనే—(తనలో) మళ్ళీసిడ్డొస్తాడా, ఎగేస్తాడా! ధోరణి, మాటలుచూస్తే వచ్చేటట్టేవుంది మరి. నామీదమోజు బాగా నేడున్నట్టుకనిపిస్తుంది. ఎగేస్తే నిష్కారణం బేరంపోతుంది. ఇప్పుడీటూరు దీనితో మెత్తుకుపోతుందేమోయని యాశ. రాక

పోతేపోనీ. నాదగ్గరాకి, నాపేరుకి రు100లకు తగ్గితే లాభిస్తానపనిగాదు. ఈవేళ డబ్బుకక్కుర్తికొద్ది ఇంకాతగ్గితే రేపివేరేళ్ళిపోతాయి. లోకువైపోతుంది. పిడొచ్చినాసరే రాకపోయినాసరే. ఇవ్వాళ పిడొస్తాడని కలగన్నా నా. రాలేదనుకుంటాను. పేరి పేరీ, నాకర్రి, కండువా ఇయ్యి. ఒకసారి తిరిగొస్తాను. అయిదుదాటింది.

పేరి—తెత్తన్నానండి (యిచ్చేడు.) కొనేటి రావు షికారుకెళ్ళేడు.





[మఱినాలుగురోజులలో స్టేజిమేనేజరు వెంకటాద్రి మాష్టరు, నటకులు, రిహార్సలు హాలులో సమావేశము.]

వెంకటాద్రి మాష్టరు సమయానుకూలముగ నూతనపద్ధతుల నాటకమర్మములనేర్పుటలో మిగుల సమర్థుఁడగుటచే ఇతరకంపెనీలవారుకూడ యితన్ని కిరాయిచ్చి మోసుకుపోవుచుందురు.* ఈతడునాటకగుట్టుమట్టు బాగుగ తెలిసినవాఁడునూ, ఎక్కువ అనుభవశాలిన్నీ. నటకులందరుసమావేశమై నిశ్శబ్దముగనున్న వెనుక ఉపన్యసింపమొదలుపెట్టెను.

వెంక:— నటకులారా! మన Andhra Dramatic Experts Company వారు (ఆంధ్ర నటనా నిపుణ సంఘము) కోనసీమంతయు టూరు చేయఁదలచినారుగావున మీలో కొందరికంపెనీకి

కొ్రత్తగావచ్చుటచేత యీకంపెనీపద్ధతులు మీకు తెలియజేయుటకై నేడీసమావేశ ముఖ్యోద్దేశము. సావధానముగ నేర్పుతో వినగలందులకు నాకోరిక.

ఇటీవల రెండురాగములతో తానొకపెద్ద యేక్టరని పెద్దపేరుతో నొకకంపెనీలేవనెత్తి ఊర మొడ్లకువేషము వేయునట్లు దొరికినకుర్రాళ్లకు రంగు పూసి పాడుచేయుచున్న పెద్దమనుష్యులుబయదే రుట మీరెరుగున్నహాంశమే. అట్టికంపెనీలకు తగు అంగబలము, అర్థబలము లేక అచిరకాలములోనే మాశిపోవుటయు మీకు తెలిసినసంగతే. మనకంపె నీఅట్లుగాక తగుకట్టుబాట్లననుసరించియుండుటచే మిగులబ్రిఖ్యాతిగాంచినది. అట్టివేమనగా—

పెద్దలయెడ గౌరవమునటించుట, పొరుగూ రువెళ్లినప్పుడు రాత్రి స్టేజిమీదగాని తదితరసమయ ములందు పురవాసులకు గానిపించకపోవుట, ఏబయ ళ్లయందును, కాలువగట్లయందును, చెరువుగట్లయం దును, రాగములువిసరకపోవుట, ఎవరితోను అనవ సరపుపేచీలు తీసుకురాకుండుటచేతను మనప్రిఖ్యా ఖ్యాతకు కారణమగుచున్నవి. ఇప్పుడుమీకు తెలియ జేయునదేమనగా — ప్రస్థుతదేశపరిస్థితులబట్టి మేము

మర్మము.

విదేశవస్తుబహిష్కారమవలంబించుటచే నటకులందరు కంపెనీవారుసప్లయిచేయు చుట్టబీడీలనేగాని అన్యదేశపు సిగరెట్లుకాల్చగూడదు. కధానాయకులుదక్క తదితరులు వారివారికిత్యదుస్తులనే ధరించవలెను. పాత్రధారులు ఎవరిష్టమవచ్చినరంగు వారు వేసుకొనవచ్చును. అందులకెంతమాత్రమునభ్యంతరంలేదు. ప్రాంప్టరు కునికిపాట్లుపడినప్పుడు నాతని మెలకువ జేయనవసరమైనంత రాగమేగాని నంత కెక్కుడుగాతీయరాదు. పాదముగాని వోట్ల దీర్ఘరాగముమీకు తెలిసినదే. నటకులు ఒకచెంపగొటా వేసుకున్నను,ప్రార్ధనసమయమున స్టేజమీదకువచ్చి ప్రార్థనతరువాత తిర్గివెళ్లి రెండో చెంపపూర్తిచేసికొనవచ్చును. ప్రార్థన తెరచాటునజరుగుటకిదియే ముఖ్యకారణము. కోటాలుపూర్తియైనవారు ప్రార్థనతరువాత స్టేజిమీద ప్రక్కబెంచీలమీదనో, లేక కిటికీలలోనో కూర్చుండవలెనుగాని తెరకిన్నములు పెద్దవిచేయుచు సభనలుప్రక్కలకు తొంగిచూడకూడదు. పొరపాటున ఒకసీనుకు మరోసీనువాల్చినను సభవారితోపాటు మీరుకూడ వెర్రిముఖములతో నిర్ఘాంతపోయి నిలబడక మీవారినిమీరు కధనడుపవలెను. సభికులకుపాత్రలు, పాటలుముఖ్యము

గాని శుద్ధతెరలు గావు. 'తనలో, కోపముతో, నిమ్మళముగ, ప్రకాశంగా, క్రిందపడును, నిష్క్రమించును' ఇత్యాదిగీతలమధ్యస్థమైన పాడిముక్కలు జారీవలికివచ్చినను, మూడుకూపాయిలు ముందుపి ట్టుగోవారికేగాని, మూడవక్లాసులో రూపాయివా రికిమాత్రము వినబడకూడదు. ప్రాంప్టరుమాటలువి నుట,[Hormor ist] కువేసిన యీలలువినుట, నటు కులస్టేజిమీద పరిహాసపుతిట్లువినుట, ప్రక్క తెరల నుండివచ్చు బీడీపొగలు కండ్లబడుట, ఇప్పుడుచెప్పిన పాడిముక్కలువినుట మొదలుగులాభములన్నియు మొదటితరగతివారివే. ఇకను ముఖ్యముగా చెప్ప వలయునదేమనగా పాత్రనటించునప్పుడు తిన్నగా సభవైపేచూడవలెనుగాని ప్రక్కచూపులెంతమా త్రముపనికిరాదు. అవన్నియు హీరోపాత్రములవా రివే. తబలాహార్మోనియమువారలింకను ననుభవము బాగుగ లేనివారుగాన వారికనుగుణ్యముగనే మీరుబాడవలెనుగాని పెద్ద పెద్ద రాగములచే వారినిబెదరగొట్టరాదు. విగ్గులు, గెడ్డములు, మీస ములు క్లిప్పులువదులై జారబోవునప్పుడు సద్దుకొ నునట్లుకనిపించకుండ మీయేక్షనులవల్లనే నొక్కు కొనుచుండవలెను. ముక్కు చెవ్రుల ఆభరణములు

క్రిందబడిపోయినను అతిచమత్కారముగ తీసి ధరించవలెనుగాని అట్లుధరించునప్పుడు సభవారికి కేకలు, నవ్వులు, యీలలును వెల్లిబోయి ముసిముసినవ్వులు మాత్రము మిగులునట్లుగాదు. లోహితాస్య, సత్యవంతాదులు చనిపోయినప్పుడు వారికి నిజముగ నిద్ర వచ్చినను చంద్రమతీసావిత్రులు పైకికనిపించకుండ వారినిగిల్లి మెలుకువ చేయవలెను. వారట్లుచచ్చిపడినప్పుడు దోమకాట్లచే మధ్యలో కాలుచేతులుకదిలించినను, ఆలస్యమైనప్పుడు ఒకప్రక్కనుండి మరియొకప్రక్కకు దొక్కమార్చినను, బట్టమోకాలి క్రిందకులాగుకొనినను, ప్రక్క తెరవారితో సంజ్ఞలు చేసిమాట్లాడినను కండ్లు తెరువకుండమాత్రము చేసినచో యేమియు తప్పులేదు. కాని అట్టిసమయములలో చంద్రమతీసావిత్రులు ఆకదలికలు ఆశ్చర్యముతో గుడ్లు పెద్దవిచేసి జూచి వారు తిరిగి బ్రతుకుదురేమోయని భ్రమనటించినచో ఆకదలికలు తోసుకుపోగలవు. (Once More) (వన్సుమోరు) ఏపద్యమునైన ఉత్కృష్టముగ తిగలేసినను సభవారే దేగాని తప్పులమాత్రము మీపైనుండదు. గానమొనర్చునప్పుడు ఉభయులు అతిచమత్కృతితో శోభనములు చెల్లనటించవలెను. అది

యేసోడలుపులకరించినదని తెలియజేయుమార్గము. అంతియే కాని "కంఠమూయుట, ఆహా ప్రేమ పాశమా! ఏమియీమదనావస్థ"యని హాస్యార్థములుపలుకుట పనికిరాదు. ఇట్లుచేసినచో సభలో గొప్పఆందోళన కలుగును. దీని సారస్యమంతా యువకులదే. నటకులుమెప్పుబడయవచ్చును. కొటికిని Once Mcre (వన్సుమోరు) లుండగలవు. ఒకసారి దుష్యంతలో శకుంతల దుష్యంతుని మోహాంబుధినిమగ్నమై జూచిన చూపునకు మూడు Once Mor లు పడాయి. పాత్రధారులు నిష్క్రమించునప్పుడు తెరవాల్చుమని తెరమనిషికి సంజ్ఞచేయుబాధ్యత వారిదే. ప్రేమ, మోహము లందుకౌగిళ్లకు మెడలో హారములలోని పూసలు ఎన్నిచితికిన ఆటఅంతరక్తికట్టును. ఇంకననేకవిషయములాయాసందర్భముల జెప్పవలసినవేగాని యిట్లు జాపితాయిచ్చుటకుఁ లుతేదు. కావున మిగులజాగరూకతతో పైజెప్పినవిషయములన్నియు జ్ఞప్తి యందుంచుకొని సాధ్యమైనంతవరకు మనకంపెనీ పేరుప్రతిష్ఠలకై మీరందరు పాటుపడుదురని గట్టిగానమ్ముచున్నాను. ఆపైనిమీయిష్టము. (అనివిరమించెను)

మర్మము.

రమణారావు:— (లేచి) కవి, ఒట్టి బోడిపద్యాలేవ్రాసేడుగాని, పోనీ, కాస్తాంత ఆపద్యములు చదువవలసిన రాగాలుకూడా గీతలో (Brack ts) పారేస్తేనోయంటే! గీతలుపట్టవనా? లేక రాగాలుతప్పుతాయనా?

వెంక:— అదొకటేకూడా తెచ్చిపెట్టినవన్న. ఇక్కడికే చస్తూంటే. ఎవడిష్టమునవచ్చినరాగం వాడు విసరకుండా ఇహా కవిపురమాయింపులు మీదవెళ్లేమంటే (ఏదో నమ్మకాని పలుబడ్డక్లైట్టి) యతి, ప్రాస, గణాలలో కొట్టుకుపోవాడికి రాగాలాపనలు, వాటిమాధుర్యం ఎలా తెలుస్తుందిరా. అదంతా మనసొప్పిన్న, ముసుపోకనాటి ఊహావిషయము నై నొకకవితో మూడుగంటలువాదించి, కొంతెప్పుడూ రాగములంటే కూడదని ఒప్పించేను.

వెంకటరత్నం:— 'Fall of Vizianagar' లో పరాణి ఏదోకొంచెముకత్తిఆడిస్తేచాలండీ లేక దానికేమైనాపద్ధతున్నదా?

వెంక:— ఇదేమైనా కత్తిసాముటయ్యా, అలా అడుగుతావు. కోపరసమంతా నీ చూపు, పలుకు, గొంతుల్లో చూపించాలిగాని అడంతా

కత్తితో చూపించేవంతే స్టేజిమీద ఎన్నికూనీలవాళో ఆరాత్రి. ఊరికే కత్తికదిపికదపనట్లుండాలి. మనకో నేటిరావుగారికోపమంతా కత్తితో నేచూపిస్తే హరిశ్చంద్రలో మాతంగులగతేంకావలసిందో!

ప్రకాశం:- లోహితాస్యుడు పాముకరచి క్రిందపడునప్పుడు దెబ్బతగలకుండాఉండేమార్గము చెప్పాలండి. మొన్ననాకు నడుంవిరిగి వారంరోజులు మంచందిగలేను.

వెంక:- నువ్వే మొన్న నుంచున్నవాడివి నుంచున్నట్టు చాపచుట్టగా పడ్డావుమరి. నేనప్పుడే అనుకున్నాను. పాము కరిచీకరవడంలో ప్రాణంపోతుందటర్రా. ఇదేమైనా కత్తివాటుదెబ్బతో చావడమా, తుపాకిదెబ్బతో కూలడమా. విషమెక్కిన కొద్దీ, స్పృహతప్పిపోయి, కాలుచేతులు పట్టువిడి, నోటనున్న బొరాకున్నసబ్బుముక్కంతా కరిగించి, నురగలుకక్కుకుని, చివర రెండు మూడు మెగూపిర్లతో ప్రాణంవొదిలెయ్యాలి. ఇంతపనిచేస్తూ ముందు మోకాళ్లమీదకూర్చుని, క్రమేపీ నడుము వంచుతూ ఒకపక్కకుపడాలి. అప్పుడేమైనా దెబ్బతగలడానికవకాశమున్నదా చూడు. మనసత్య

మర్నము.

వంతుడుగారు కొమ్మనరుకుతూనరుకుతూ గొడ్డలి మెల్లిగా చేతినుండిజారవిడిచి 'బాధ—బాధ— దాహము—దాహము. భరింపజాల—భరింపజాల' అంటూ రెండడుగులు సావిత్రికడకువేసి, ఆమెచేతులు ఆసరాచేసుకుని క్రిమేపీ మనిషంతాక్రిందకు కుంగిపోయి చివరకు నేలబడును. అదీ పడవలసినవిధానం. ఈనడుంనెప్పితో ఈసారిపడడము నీకు బాగా తెలుస్తుందిలే.

సుబ్బయ్య:—అయ్యా! వెంకట్రామయ్య గారూ. నాదండమీదకురుపుకు ఇంకా కట్టుకట్టమన్నారండీ మాడాక్టరుగారు. రేపు నేనువేసేది డ్రస్సు అక్కరలేని నక్షత్రకుని పాత్రకూడాను. ఎలాగండి. నవ్వుతారేమో. మరొకరినెవరినైనా వెయ్యమన కూడదూ పోనీ.

వెంక:—ఇలా చిటికీమాటికీ పాత్రలుమారిస్తే ఇతరకంపెనీలవలెనేపట్టును మనవస్తకూడాను. దొల్లుపుచ్చకాయల్లాగపాత్రలుమారిస్తేసరా. రాణించొద్దూ. నీకట్టుజూసి అందరు జాలిపడుదురుగాని నవ్వేవాడెవడయ్యా, వెర్రిబ్రాహ్మడా! నీనక్షత్రకుడుకోసం ఉవ్విళ్లూరేవాళ్లు నీకట్టు, గిట్టూ ఎవడి

కాక—వాలి. పేరొచ్చేదాకానే ఇలాంటిస్వల్పవిష యాలు. తరువాత అన్నీకమ్ముకుపోతాయి.ఇలాంటి వెర్రిభయాలుపెట్టుకుని మనస్సులుమాత్రం పాడు చేసుకోకండి. ఇంతకీ కట్టు నువ్వుకట్టాలనికట్టలేదు గదా! (ప్రక్కకుతిరిగి) ఏంసూరన్నా! నీగజ్జికురుపు లుమాత్రం పైగొట్టుకోవుగదా! అయినమ్ముప్పైరూ పాయిలపట్టుచీరి కరాబుచేసేస్తావా! గజ్జికురుపుల పెంటచ్చి చెలికత్తెను సావిత్రిదరికిరానిస్తుందోయ్?

సూరన్న:—రానివ్వదో—సత్యవంతుడు లభిం పడో. నాకోసంరానిస్తుందండీ. స్త్రీపురుషసంఘుట నలకు మాపెంటచ్చులే మహోపకారంచేసేవాళ్లు. ఆసంగతిమీకు తెలియదూ.

వెంక:— (నవ్వి) ఇంతమాటకారివిగను కనే సావిత్రిసత్యవంతుల నొకయింటివారిని జేయ గలిగితివి. కానీ, సూరన్నా! చిడుము మాన్పు కోవాలోయ్. మంచిమందుపట్టిద్దూ. కాస్తమండితే మండిందీ.

సూరన్న:— నేనూ శాయశక్తులా తంటా లుపడుతున్నాను. జింహచపలత్వంమూలంగా పప్పు

మఃర్మము.

లుతినకమానను. ఇవితగ్గవు. ఏమైనా మునుపటికం
టెనయమేలెండికొంచెం.

[ఇంతలో సన్ననిపేకబెత్తమునాడిస్తూ
కోనేటిరావువచ్చి]

కోనే:—వెంకట్రామయ్యా. హంగులమ
ర్చితివా? ప్రయాణసిద్ధుడవగుచుంటివా?

వెంక:—అమర్చుటకేమున్నదండీ. 'అరవ
ప్రయాణంలాగ' ఎప్పుడుబయల్దేరదామన్న అప్పు
డేబయలుదేరుటకు సిద్ధముగానుంచెదనెప్పుడూను.
మఃనమనుకున్నప్రకారం స్టేజిసామగ్రి అవసరంలే
దుగదా. King's Court (రాజుకొలువు) సీను,
Forest [అడవి] సీను మాత్రముతెచ్చెదను. విగ్గు
లవిషయంలో సాతాని వీరయ్యతో చెప్పేను. రేపు
మధ్యాహ్నముకు ఇస్తానన్నాడు.

కోనే:— ఏమైన పాత బొమ్మనోటీసులు
న్నవా?

వెంక:— బొమ్మనోటీసులు అనామధేయ కంపెనీలవారికిగాని మనకేమిటండి. 'జగమెరిగిన బ్రాహ్మలము' మనపేరువినేసరికి దొడ్డిసంభావన బ్రాహ్మల్లాగ విరగబడేప్రజకు బొమ్మనోటీసులు కూడానా. 'ముసలిప్లీడరుబల్లకట్లాలా' మీపేరుమో తుబరిమీదిలాగపోనివ్వండి. బొమ్మనోటీసులిప్పుడు Out of fashicn (ఫేషనుగాదు) మందెప్పుడూ Brief & Simple (క్లుప్తమైన, సాధారణమైన) అన్న Policy (మతం) గాదండీ. ఇతరకంపెనీలవలె మనకేమియు నార్భాటమక్కరలేదు. ఇదిగో యీ నోటీసుచూడండి. (అని తనజేబులోని వ్రాతనోటీ

సుచుచేతికిచ్చెను.) ☛———— +

కోనే:—Good. చాలాబాగుగానున్నది. ఇంతకెక్కుడుగావ్రాసిన ఆత్మస్తుతిగాభావించెదరు. రేపుతప్పక గోపన్నని, పేరిగాణ్ణి అనులాప్పురంపు పు.

వెంక:—నిన్న నేచెప్పేసేను. ఈ లెల్లవారు జామున వెళ్ళెదరు. అయితే! ఇలారండి. (కోనేటి

మన్నము.

రావునుు పోలవత{కిపిలిచి} ఈగోజల్లో పల్లెటూ ళ్ళలో కిడుతుంధాండీ?

కోనే:— ఏమైనాకిడితే అక్కడేనోయ్. పోనీ ఓచ్చాను చూద్దాము. ఎప్పుడుకిట్టకపోతే అప్పుడేరావచ్చును. పోయిందేమున్నది. మొదటినా టకంలో ధోరణితెలియునుగదా. భీమరాజుపేటలో రెండునాటకాలు మాట్లాడివుంచేను. అంతేగాని ఇలాకష్టపడ్డమంతూకంలాగ కూర్చోడమేమియుబా గులేదు. మనకళ్ళముందుపుట్టినవాళ్ళు దోచుకు పోతున్నారు. నాదగ్గిరతయారయిన చలమయ్య చెవలాయి మొన్ననిట్టేవచ్చి ఈవూరియందే రు600 లు పట్టుకుపోయేడు.

వెంక:—సరే! కానివ్వండి. ఆమాటనిజమే. మనమునాటకంవేసి చాలారోజులైంది. ఎంతడబ్బు లేనిరోజులైనా మనపేరువింటే ఎక్కడలేనిడబ్బు వస్తుందనేనానమ్మకం.

కోనే:— మనలోమనమాట. నాటకంలో ఏముంది. అంతా ఎడ్వరుటైజుమెంటులోనేగాని. పేపరు చాలాబాగాబ్రాసేవు. సైజకూడా పెద్దదే

పెట్టేవు. ఏవో రెండురంగులుకూడా కాగితములకు పూయించితివా ఇంకనుబాగుండును. ఊరేగింపు కూడా నాలుగురూపాయిలు ఎక్కువ తగలేసి బాగాచేయించేవా, అంతాడబ్బే. నేనుపోయెదను. పనిఉన్నది.

వెంక:—చిత్తము. రేపుఉదయం తమరొక్కసారిరాగలరా?

కోనే:—ఉదయంకాదు. సాయంత్రమిాపాటివేళప్పుడే వచ్చెదను.





ఆ తెల్లవారుజామున గోపీనాధం పేరిగాణ్ణి తీసుకుని అమలాపురం వెళ్ళి తమ పాతపరిచయుడగు కైలాసపతిశాస్త్రి యింట బస జేసెను. మధ్యాహ్నము వొంటిగంటకు భోజనానంతరమున గోపన్న, శాస్త్రి గారు ఆయన అతిథియగు కొండనాలసిద్ధాంతి గారూ కలసి తాంబూలము వేసుకుంటూ లోకాభిరామాయణము మొదలెట్టేరు.

శాస్త్రి:—అయ్యా! సిద్ధాంతిగారూ, తమరు చాలదినములకు మాయూరు వచ్చి మా గృహపావనము చేసేరు. మీరిచ్చటొకవారమైన ఉండి నన్నానందింపజేయగోరుచున్నాను. మీవంటి గొప్పశాస్త్రజ్ఞులు దొరుకుట చాలదుర్లభము.

సిద్ధాంతి:—మీ ఉదారబుద్ధి అట్లాంటిదిగ నుక నాబోటి దేశదిమ్మరికి మీగృహమున నాతిథ్య ముదొరికినది. ఈరోజులలో బ్రాహ్మణభక్తి, గురు భావము, దేవతారాధనలు ఉన్నవారెవరుబాబూ. ఏదో కుండవాల సిద్ధాంతి, శాలువ శాస్త్రులు, దర్భకట్ట సోమయాజి వచ్చేడు—వెళ్ళేడు- అన్నవా డేగాని శాస్త్రసమ్మకము, వాటిపఠనవేత్తయందు గౌరవమున్నవారెవరండి. పోయేయి—పోయేయి ఆనమ్మకాలు, ఆగౌరవాలు ఆనాడేఅంతరించేయి. అయితేఒకటి మనకీబుద్ధిలేదులెండి. మనిషినిబట్టి, స్థలమునుబట్టి, వీలునుబట్టిమనకక్కు-రితులూ అలా గేఏడిశేయి. కేవలంవారినన్నప్రయోజనంలేదు. కాని డబ్బుకు కక్కు-రితిపడుతుంటే ఎంతపెద్దశాలువకప్పి తేయేమి, ఎన్నికుండనాలుపెడితేయేమి, ఎంతబూడి దబుస్సనైన్నతేయేమి. ఎన్నిశాస్త్రాలుచదివినను, ఎం తవేదపఠనమొనర్చినను, జింహా చంపుకోలేనివాడు, పడవడికమార్చుకోలేనివాడు, నాఆచారః సాదన కూడదుూ, కనిపించేదొకలాగు, అనుకునేదొక లాగు, చేసేదొకలాగు. మొన్నీమధ్య నేను పేరూ రునుంచి, ముక్తేశ్వరం ఒకఅక్షరాభ్యాసంచేయించు టకువెడుతూ మధ్యనొకచేనుగట్టుమీదనడుచుచున్న

మర్మము.

డగా నన్ను కొంతదూరములో నొకఅవధానులు చూచి తనుతింటున్న కాసండీఅంతపొట్లము దూరముగావిసిరేసి తనరాగిచెంబులోనీళ్లుపుక్కిలించి నోరుతుడుచుకుంటూ నన్నుసమీపించి రెండుబార్ల దూరమునుంచే నాతోమాట్లాడిపోయేడు. నేనిదంతాకనిపెట్టి ప్రక్కకువెళ్ళి అల్పాచమానమునకుకూర్చున్నట్లు ఆపొట్లము పారవేసినచోటనే కూర్చుని బాగుగాపరిశీలిస్తే-ముక్కులోవెండ్రుకలుమాడునట్లు వాసనవేసే ఉల్లిపాయి పకోడీలు- అందుచేతనే నాతడు దూరమునుండే నాతోమాట్లాడిపోయేడని అనుకుని నాఖర్మాన్ని నేనుపోయేను. చేలగట్లుకదా ఎవరూచూడరని పాపమతడుతింటూంటే పిశాచంమ్ముండాకొడుకుని నేనుతటస్థించి పొట్లమంతా పారవేయించి ఆపాపము నేను వొడిగట్టుకున్నాను. ధైర్యముగాతిని నాఆచారం నాది. నాచదువుకు, నావర్తనకు సంబంధంలేదంటే పోదు. వెర్రిబ్రాహ్మడు, ఆలాచెప్పితే ఆయనవిద్య తరిగిపోతుందా. ఆయనవిలువ తగ్గిపోతుందా. ఇలాంటి దొంగనడతలవాళ్లకు గౌరవ మెక్కడతేమండీ. 'బుర్రక్షీరపాలెంలో ఒకచయినులుగారున్నారు. మీరుబహుశః వినియుండాలి. ఆయనకు తన

చాకలిసత్తిని చూడనిరోజున నాతిస్థిమితముండదు. గంజాయి బిగించకపోతే మనిషేకాడు. పొరుగూరు వెడితే యీరెండూ కుదరవని పౌరోహిత్యాలన్నీ మానుకుని, యజ్ఞచైనములకుమిగిలిన క్రతుభిక్షులో పదియేనువేలరూపాయీలతో వడ్డీవ్యాపారంచేసుకుంటూ, మీసకట్టు దండిగా పెంచి, నల్లరంగుపాముతూ, తనపూర్వపు రుద్రాక్షలన్నీ తనవిధవసోదరియగు వర్ధనమ్మకు తెగించిదానంచేసేడు. మనిషి రెట్టింపుఉరవయ్యేడు. అగ్నిహోత్రాలుడుగంటేయి. ఆస్తులువాళ్ళయించుకోడా లెక్కువయ్యేయి. బాగుందాండీ. శాస్త్రపఠనమంతా గారడివిద్యయిపోయింది. తెరమీద బొమ్మరంగునూ, మనవిభూతి చందనాలకూ ఏమిటి తేడా చెప్పండి.

శాస్త్రి:—ఆ– తెరమీదబొమ్మలంటేజ్ఞాపకంవచ్చింది. రెండురోజుల్లో ఇక్కడకొకగొప్పనాటకంకంపెనీవారొస్తున్నారు. కేవలం జనతలేమ స్త్రీ భవించుట్లుంటుందంటున్నారు. మంచినాటకములు వేయుకుంట. మీరుండకతప్పదు. చూచితీరాలి.

సిద్ధాంతి:–[కనుబొమ్మలుచిట్లించి.] మీకు, మీనాటకాలకు ఒక్కనమస్కారము. నాటకానికి

మర్మము.

వెళ్ళేవాడికి ముక్కూ, చెవులూ తెగ్గోయ్యాలి. మన్నిమించినబటాచోరులు నాటకాలవాళ్ళు. కాని వాక్కతేసా. మందంతా రహస్యపుదారి. ఎవరూ చూడకుండా, వినకుండా వీలునుబట్టిమనముకర్మకాండవొది లేస్తాము. కానివారిదిబట్టబయులు. వెయ్యిమందికళ్ళల్లోదుమ్ముకొట్టి నాటకభాగాలువదిలేస్తారు. వారికి మనవలె భయములేదు. కర్మకాండలు, పాపము చేసేకర్తకు తెలియక అడుగలేదు. నాళ్ళవొది లేసినభాగాలు ప్రేక్షకులకు తెలిసియు, నోరునా కలఅడుగలేరు. అందుచేతనే గొప్పవాళ్ళ చోరుల న్నాను. నిజముగ మాయంతావాళ్ళది. అంకుపల వలుమనవి. నాటకమునకువెళ్ళేవాళ్ళకు సిగ్గులేదు. నాటకంవాళ్ళకుఎగ్గులేదు.

శా(స్త్రి):— మీరు చెప్పినదంతా సత్యమేగాని ఈకంపెనీవారివిషయంలో అట్లుగాదు. ఇందులోమే నేజరు కోనేటిరావుగారన్నాయన గొప్పనటకుడు. ఎన్నాళ్ళకో ఇక్కడకువస్తున్నాడు. ఈతనికృష్ణవగైరాపాత్రలు కేవలందైవమూర్తులే. మనపురాణగాధల్లోచదివిన రాముని, కృష్ణునివర్ణనలేమోగాని అంతకధికరెట్లు ఈయనపాత్రములొప్పును.

సిద్ధాం:— అదేనేనుపేచ్చేదీని. మనిషికి పేరు వచ్చినకొద్దీ గుణగతాలుక్షీణించును. చెట్టు చేవతేరినకొద్దీ కాపుశూన్యమగుట మనమెరుగనిసంగతా. ఆవాల్మీకవిముండాకొడుకు ఒక్కడేగనుక వాడికి తోచినపదములతో ఆరాముని, కృష్ణుని వర్ణించేడు గాని, ఇప్పటిరామకృష్ణులకు అనేక నవనాగరికయు వకులును, వేషపోషాలకు ప్రసిద్ధిగాంచిన అనేకకంపెనీలును ఉండగా నిజముగ వీరు పూర్వకాలపు రాముడు, కృష్ణుడువలెఉండక అధికరెట్లు ఎక్కుడుగనేయుండును. వీరికి, వారికి, రూపమునగాని, నడవడికయందుగాని ఏమీపోలికే లేదు. విశ్వామిత్రుని పాత్రకుమెచ్చి ఒక శెట్టిగారతనికి బంగారుకట్లువేసిన వెండివంకరకర్ర బహుమానంచేసేడట. విశ్వామిత్రుని ఆనపబుర్రకు వెండిపువ్వులు లక్కపట్టు పట్టించేడుట. ఈరోంటితో మొన్న బెజవాడలో ఒక విశ్వామిత్రుణ్ణి నేనుచూచేను. వాడు జమీందారీ విశ్వామిత్రుడు లాగున్నాడుగాని సన్యాసాడిలాగ లేడు. పూర్వపువిశ్వామిత్రుడికిపున్నవా? గోచీపాతబైరాగిముండాకొడుకు వెండికర్ర వెండిపువ్వుల బుర్రతోను పాత్రవేస్తే ఏమిరాణిస్తుందో మీరాలోచించండి కాస్తంత! బహుమానం మరోరూపకంగాయివ్వకూడదూ! రామభక్తుడై, తనసర్వస్వము

మర్మము.

రామునికిధారపోసి, అప్పులపాలై, కారాగారమున రామస్మరణ చేసుకొనుచున్న రామదాసుచేతికి మామిడిపిందితోనున్న మూడుపేటల బంగారపు గొలుసు, రాళ్ళఉంగరాలు ఎందుకండీ.? ఇదంతా అసంభవమగునా కాదా! అడిగేమొగాడున్నాడా? కాలంమారి పోయిందండీ! అంతా తారుమారవుతూంది. శ్రీకృష్ణుడు వగైరాపాత్రలకు భుజకీర్తులు వక్షస్థలమున హారములుమానేసి పల్చనిమల్లుచొక్కాల్లోకి దిగుతున్నాయి, — ఫూటకు గతిలేనివై రాగి, కబీరుగాళ్ళకువెండికర్రలు, గిల్టుదొప్పలుతయారవుతున్నాయి. మొగాళ్లు—ఆడాళ్లవుతున్నారు. ఆడాళ్లు—మొగాళ్ళవుతున్నారు. నాయనా ఇదంతా ఒకగాధ. విమర్శించినకొలదీ పెరుగుతుంది. ఇప్పటి నాటకాల అభిప్రాయమే నాశనమైంది. వాటిసారుస్యమే మంటగలిసింది. కేవలం ఆశాపిశాచులగు సిద్ధాంతులు, శాస్త్రిలవలె నాటకపాళ్లును, డబ్బుకర్మలు, డబ్బుకృతువులువలె డబ్బునాటకాలును అయిపోయేయి. ఆడేవాళ్ళకు—ప్రజలకునీతిబోధ చేద్దామనీలేదు. చూసేవాళ్ళకు—నేర్చుకుందామని లేదు. ఆసత్యభామ, చిత్రాంగి, చింతామణులజూసి మవమెంతవయ్యారముతో పమిటి జారవిడిచి, పొట్టి

జాకెట్టు తొడిగి నడక నేర్చుకుందామని స్త్రీలున్నూ, ఆకృష్ణదుష్యంతులజూసి మనమెంత దుబ్బుగా వంకరజుట్టు పెంచుకుందామని పురుషులునూ ప్రయత్నిస్తున్నారు.

శాస్త్రి—మీకు శ్రమనుకోక కొంచెము యీవిషయమై బాగుగ తెలిసినవారుగనుక విమర్శించిచెప్పాలి. వాళ్ళు పురాణదేవతల గోచరింపజేయుదురని వెర్రిభ్రమచే చూడాలనుకుంటున్నానుగాని మరొకటికాదు.

సిద్ధాం—నాకుశ్రమేమిటి. వినడానికిమీకు మాత్రం ఓపికవుండాలి. ఈరోజుల్లో ప్రతివాడికీ వీలైనది, డబ్బుఖర్చు లేనిది, కాలక్షేపమయ్యేది, ఒకరినిగురించి పదేపదిసార్లు రోజులకొద్ది చెప్పుకోవడమే చేతనైనపని. అందులో దూషణంటే నోరు బాగా దూకుడుగా వెడుతుంది. మీరుచెప్పినట్లు నటకులు మనస్ఫూర్తిగాఆడాలంటే మీఅభిప్రాయముమంచిదే. కానివాళ్ళకు డబ్బుకావాలిగాని మీనీతిశాస్త్రము, మీపురాణగాథ, మీఆనందం ఎందుకండీ. వారు ఎప్పుడైనా బాగాఆడితే ఒక్క—పోటీనాటకాల పతకాలకొరకు తప్ప ఇంకెప్పుడూ

ష:ర్మము.

బాగాఆడరు. రోజూ ఎవడుపతకాలిస్తాడు, రోజూ నాటకంబాగుండమంటే ఎలాబాగుంటుంది. గేటుదగ్గిర వారిచ్చేద్దేడబ్బు తెచ్చేటప్పుడు లోపల వాళ్లఆటఎలాగుంటేనేమి. ఇటీవల ఒకనూతనపద్ధతి అమలులోనికివస్తూంది. మొగవారు ముదరగెడ్డములతో స్త్రీపాత్రలువేస్తే బాగాలేదని వారివారి పుంపుడుకత్తెలకే స్త్రీపాత్రలిస్తున్నారు. అదంతా తమ్ముని నమ్ముకున్నవారిని అరనిముషమైనా విడువలేని భూతదయండీ. "స్త్రీలేస్త్రీపాత్రలువేయుదురని" పేపర్లో వేసేసరికి ఆరాత్రి గేటుదగ్గిర కూనీలుజరిగేటంతప్రజ మూగిపోడమే. క్రమేపీ స్త్రీలే పురుషులుకూడా అవుతారు-నాటకాల్లో. మిమనుపరిశ్రమవచ్చి కూలీలకూట్లోమమ్మోసినట్లు స్త్రీలే స్త్రీపాత్రలేసి పురుషసత్యభామలను, పురుషచింతామణులను ఒకమూలకుజేరుస్తున్నారు. అందులో పురుషపాత్రలుకూడా వారేధరిస్తే ఇహాఅడిగేరు! కాని వాళ్ళకు లంజటక్కులేగాని పాతివ్రత్యలక్షణములెట్లుపట్టునండీ? నాయభిప్రాయము కొంచెము వెల్లడిచేయుదును. సావధానముగ శ్రమపుచ్చుకు వినండి.

ఇప్పటినటకులు ప్రతివానికి కావలసినవి రెండువిషయాలు. మొదటిది — విద్యావిహీనుడై నిరుద్యోగుడగుట. రెండవది—భక్తిగౌరవాలులేక అల్లరిచిల్లరిగనుండుట. ఈరెండునులేనివాడు ప్రస్తుత నాటకాలకు పనికేరాడు. ఇట్టివారు పదిమందిచేరి ఒకకంపెనీ పెద్దపేరుతోలేవదీసి, వారిలో కొంచెము వయస్సుమళ్ళినవానిని మేనేజరుగాచేసి, నాలుగు గాలిరాగాలునేర్చుకుని రంగుపూసుకుని నేనురాముడని, నేనుకృష్ణుడని, నేనుసీతయని, నేనురుక్మిణిని తెయ్యిమనిఆడుట రివాజైపోయింది. తమకి రుచించినపాత్రల నేరుకొనుటేగాని, ప్రాత్రనునసరించిధరించుట వీరికిపనికిరాదు. వారెన్నుకున్న మేనేజరే కాస్తఆలోచించి పాత్రలుసద్దితే వారికాసద్దుబాట్లునచ్చకపోతే మూతులుబిగించుకుని, కలహాలుపెంచుకుని, అభిమానాలువెల్లడిచేస్తూ కంపెనీకి "పుట్లోనే సంధికొట్టించడం" కూడా మామూలై పోయింది.

వీరికితగ్గట్లు ఇప్పుడు బాలకవులు, పిల్లకవులు బయల్దేరి, గాధక్లుప్తంచేసి, జావళీలు ఎక్కువగుచ్చి, కొన్నిఅంకములువదిలేసినను కథకష్టురా

కుండాజూసి, అబ్రాహ్మణులున్నను వారిఉచ్చార ణను భంగంకలుగకుండాఉండునట్లు చిన్నచిన్నపద ములతోటి నాటకాలువ్రాస్తున్నారుగనుక సరిపో యిందిగాని లేకపోతే ఈనిరుద్యోగ, అపస్వర, అబ్రాహ్మణ గడేకాడులగతి యేమానోకదా!

ఎక్కడచూసినా హరికథల్లో చాకలిదాసు, మంగలి దాసులాగ నాటకాల్లో కాపు నలుడు, చాకలి విశ్వామిత్రుడు, సాలగాసీత, కంసాలిదశర థుడు, దొడ్డికృష్ణుడు రంగమెక్కుతూంటే ఇక నా టకమేమిటండి. ఇట్టిసటప్రముఖులతో నాటకం శోభిస్తుందంటారా!

పిల్లకేలోనువశాస్త్రియొటి కట్టుగోయిను చెప్పున అమ్మడం. అవిపేపర్లలో గుచ్ఛం. ఇప్పు డాటికెక్కట్టుకూడా దండగెందుకని, కేవలం గొడ్డు రోజుకాకుండా శాస్త్రమంచిరోజుచూచి ఎవడికిష్టమై నతోక వాడేతగిలించుకుంటున్నాడు. కొంచెమువ యస్సుమీదిరిన వాడైతే— వెండిచెంబు కొకకవి, నగిషీ శాలువకొకకవి, కుండనాలజత కొకకవి, దొరుకుతున్నాడు. బాలకవులైతే—కళ్ళజోడుకొక కవి, రిస్టువాచీకొకకవి, మల్లుతానుకొకకవి, ట్వీడ్డు

కోటుకొకకవి దొరుకుతున్నాడు. కవులెంత చవకో చూసేరా! ఏదోరెండు డొక్కు-హార్మోనీ, బూకుత బలాలు సంపాదించి, కుండవాయిద్యంవాయిస్తూ నలుగురుకుర్రాళ్లను జేరదీసి, చవకబారునాటకాలు చదివికూనిదీర్ఘాలు తీయగానేసరా! ఎంతసంగీతజ్ఞానముండాలి, ఎంతనాటకనైపుణ్యముండాలి, ఎంతదైవభక్తియుండాలి. అన్నిటికిమూలం ఎంతప్రపంచానుభవముండాలి! నేనురాముణ్ణో, నేనుకృష్ణుణ్ణోఅనిఅనుకోగానేసరా! పాత్రలక్షణములు గ్రహింపకుండా ఆయాగుణములభినయించుటంత తేలికపనా! పదార్థమెరుగక, స్వరములు పలుకలేక, పాత్రలు చదువలేక గజ్జెగట్టి రంగుపూయగానేసరా! ఆడేపాత్రకారులకు ఆక్షణమైనను దైవభక్తిలేనప్పుడు ప్రజలకు నీతిబోధచేయుటెట్లు? ఇదియేకదా నాటకాభిప్రాయము. జావళీలు,మట్టులు, దీర్ఘరాగాలే ముఖ్యము _తే పాటకచ్చేరీలుపెట్టక రంగుదండగ, పేపర్లవూ శేగింపు మోదుకండీ? గాలిరాగాలు గాలికివదిలెయ్యడమేగాని మళ్ళీ పాటకచ్చేరీకితగినంత సామర్థ్యమున్నదండీ. అక్కడసలేనున్న. అదంతా అరవల సొమ్మ్న. రంగుపూసుకోడమే పాత్రకారునివంతుగాని, వాడిభాగంలో సగంపైగా తెరచాటువాడే

చదవడము. పాత్రలకనుగుణ్యములగుదుస్తులు, ఆభరణములు మానేసి వికారపు వేషములతోను, వారికిష్టమగునాభరణములతోనుతయారవడము, నారికజ్ఞాపకమున్నభాగాలు తోచినపదములు, వచ్చీరాని రాగాలతోను గంతులువేయడము అలవాటైపోయింది. పాత్రసహజభావమూ లేకప్రస్థుతనాగరికతాముఖ్యము. ఇకనాటకశోభ ప్రజ్వలిస్తుందండీ? ఏలోకువశాస్త్రిదగ్గరో ఏరుకున్న బిరుదుతోకలూ చూసి మురిసిపోవడమా! ఎలాగో తలకిందుగా తపస్సుచేసి రెండుసువర్ణపతకాలు చేయించుకొని చేతిమండకు కట్టుకోగానేసరా! పెండ్లిఊరేగింపు కంటె మూడురెట్లుఅధావిడితో మూలముసలమ్మనుకూడ అరుగుకురప్పిస్తూ పేపర్లుఊరేగితేనే నాటకశోభ హెచ్చుతుందా! నిజముగ బాగుండేనాటకాలకు అంతఆర్భాటము కావాలా? "పడుచుసానికి వేషపోషాలెందుకండీ?" దానిసహజశరీరలక్షణాములే సరసులరప్పిస్తాయి. పైసాలేనప్పుడురంగుపూసుకోడమేగాని నాటకనైపుణ్యంకొరకు పాటుపడేవాడెవడు. అందుకుపాత్రికులూ లేరు.

పోనీ, కొంచెమైనను ఆచారవ్యవహారము లున్నవేమోఅంటే అవసలేసున్న. మహాపతివ్రతా

శిరోమణులగుసీత, దమయంతి, సావిత్రిలకూ కత్తి రిసిగరెట్లేకావాలి, సత్యధర్మములకుప్రసిద్ధిగాంచి యుగయుగంబులకు మానవకోటికి మార్గదర్శకు లగు హారిశ్చంద్రాదులకూ కరీంసాహేబు బీడీలే కావాలి, అస్పృశ్యజ్ఞానవిహీనుడైన వీరబాహునికీ జానెడు లంకాకుచుట్టే కావాలి. ఏటినిపాలు చాల వేమోయని మధ్యమధ్యపానీయములకై కోటాగ దిలో అదేదో దొరగారి టీ గిన్ని పిలుస్తూంటుంది, ఇవి లేకపోతే వాళ్ళుమనుష్యులేకారు, నిలబడేలేరు, మాటరాదు. సీనుసీనుకూ మారినప్పుడల్లా రెండు పీల్పులుపీల్చకతప్పదు. త్రిలోకసృష్టిరక్షకుండగు శ్రీమహావిష్ణువు కాలుస్తున్నబీడీ ప్రకటనపాఠశే తనభక్తులకు ప్రత్యక్షమగుట. మునిశ్రేష్ఠుడనిపేరుగు దువసిష్ఠుని తపోమహిమచే ముల్లోకములకూ వేడిగల్పించిన విశ్వామిత్రిమహర్షి రెండుగంటలు దమ్ములుగొట్టి రాముని తనతోపంపుమని దశరథు నడుగుట. రామభక్తుడగుటచే రామదాసని నామ కరణమొందిన రామదాసు రెండుసారాగుటకలు మింగే కారాగృహమున రాముని ప్రార్థించుట. శాస్త్రిగారూ వింటున్నారా, నటకులప్రతిభ. ఆమ ధ్యలోకనాటకంలో శకుంతలచుట్టకంపుబాధ భరింప

లేకదుష్యంతుడు భళ్ళుమని డోకి రంగమంతాపాడు చేసేడు. గమ్మున తెరపడింది. అదంతాబాగుచేసి తెరయెత్తేసరికి పావుగంటఅయింది. రంగముమీద కూడా చుట్టలేనిదేనిలబడలేనివాళ్లు అంతమందిపా త్రలలో కమ్మకుపోతుందని దొంగలగుంపు, చెంచులగుంపు, పౌరులగుంపుల్లోను రంగంమీదనే కాలుస్తూన్నారు. ఎంతనిర్భయమో చూసేరా! కా స్తపాడేవాడుంటే వాడికప్పుడేగర్వమావహించిగ్రా మఫోనులోపడి తనంతవాడులేడని ఉబ్బిపోవడమే. ఏకిళ్ళీదుకాణంలోనో, ఏమంగలికొట్టులోనో, ఏబట్ట లలాండ్రీలోనో, ఆఖరికి ఏపుంతుకులరుగుమీదో వాడిపళ్ళెము పాడుతూందంటే వాడానందమింతనిచె ప్పలేము. కట్టుపగ్గాలుండవు. ఆపేరుమోతుబడిమీ దగుడ్డపుంటలాగ పెళపెళమండిపోవడం, ఏడాదిరెం డేళ్లలో నామరూపాలులేకుండా నశియ్యిపోవడం. పుచ్చుకున్నఅప్పులు తీర్చుకపోవడం, చేతిఉంగరాల దగ్గరనుంచి వేలాలవడం. వారప్పుడుచేసేగొప్ప త్యాగంఒకటే.మానాభిమానాలువాదిలెపెయ్యడమే.

అసలు పాడినవాడిపాటయేమోగాని గ్రామఫో నుపళ్లెము పిల్లులుకయ్యంలాగేఉంటుంది. ఈసంగతి తెలిసుండే వీణాచార్యులు,లీలావతీబాయి మున్నగు

పెద్దపాటకులు ఈకంపెనీలవారిని దరిమేనారానివ్వ కపోతే, వారుచివరకు ప్రస్తుత నూతననటకుల పట్టుకుంటున్నారు. అసలురహస్యమిది. ఆనాడు ధృవుడు అన్నిసంవత్సరాలు శ్రీమహావిష్ణువు సందర్శనమునకు తపస్సుచేస్తే, ఈరోజున ఎవడైనా నాటకకంపెనీలోజేరేడంటే ముందుగాప్రిమఘోనుపళ్ళెములోమోక్షముకొరకే ప్రయత్నంమొదలెడతాడు. ఈపళ్ళెమురహస్యంతెలియక ప్రిజంతా ఏనటకుడు ఎన్నిపళ్ళాల్లోఎక్కితే అంతగొప్పనటకుడని భ్రమించి పేపర్లో వాడిపేరుచూసేసరికి కాట్లకుక్కల్లాగ గేటుదగ్గిర గుంజుకుని, క్రమేపీముఖము వాలేసి, నాటకానంతరముకు పెదవివిరుస్తున్నారు. రావణలంకలో సీతమ్మశోకం, కృష్ణవియోగముచే రాధమదనతాపము, ద్రౌపదిపరాభవించినప్పుడు దుర్యోధనుని రౌద్రప్రతిజ్ఞ, త్రాగుబోతుముచ్చట్లు, రంకు సంభాషణలు, అత్తాకోడళ్ళ దెబ్బలాటలు, భార్యాభర్తల కలహాలు మొదలగు అడ్డమైనకారుకూతంబూ పళ్ళేల్లోపడ్డమే. ఎవరినిఉద్ధరించడానికో తెలియదు.

గ్రిహస్థితిబాగుండి కాస్తనాటకంబాగుంటే వాళ్లదేపస్రిజ్ఞని పెద్దఅల్లరి. బాగుండక తగలేస్తే

మర్మము.

ఏగొల్లమజ్జిగ మీాదకో, ఏకాలవ నీళ్ళమీాదకో, ఏపూరిగాలిమీాదకో తోసెయ్యడం వాళ్ళకిరివాజు. మొన్ననొకకీచుగొంతుకకృష్ణుడు పాటగాని, పద్య ముగాని పాడితే బాగుండదని పోతవిగ్రహంలాగ నిలబడి అంతూపొంతూలేని రాగమొకటి అరగంట ఆలాపనజేసి ఆహాలు, ఊహూలు, సంపాదించి, మెప్పువడసి చివరకు తనభక్తునికి మోక్షమిచ్చి తటాలున అంతర్ధానుడయ్యేడు. కానిమనవాళ్ళువెళ్ల నిస్తారా! చప్పట్లుకొట్టికొట్టి తనివితీరకమళ్ళీరాగంతీ య్యమన్నారు. అంతర్ధానుడైన గోపాలకృష్ణమూర్తి చేతులు వినయముతో జోడిస్తూ తిరిగిప్రత్యక్షమై అంతరాగంమళ్లీతీసి చక్కాపోయేడు. భక్తునిదగ్గిర పాటకచ్చేరీఎందుకండీ? ఆకాస్త పనికీఆసమాజంవా రిదగ్గర రు50 లుపుచ్చుకున్నాడట. ఎందుచేత? వాడి తోటకూర, గోంగూరపాటలు ఒకడజనుపళ్ళాల్లో పడ్డాయిగనుక. సభికులు మెడలువిరిగేటట్టు బుర్రలూపినా ఆపల్లెములమూలంగానే, కంట్రాక్టర్లు పోటీలగా ఎక్కువరేట్లుయిచ్చి రప్పించుకున్నా ఆప ల్లెములమూలంగానే, నటకుడు నాటకమోక్షంసం పాధించినా ఆపల్లెములమూలముగానే.

హరిశ్చంద్రుడు ఐశ్వర్యవంతుడై రాజ్యపరి పాలనచేయుచు తనప్రేయసితో సంతోషమునను

— ౫౫

చ్చుటించుపద్యములూ పెంకులెగరగొట్టడమే, స్మశానవాటికయందు తనయొక్కయు, తనసతీసుతులయొక్కయు దుస్థితికివిలపించుపద్యములూ పెంకులెగరగొట్టడమే. సంతోషవిచారములతారతమ్యము ఆడేవాడికీ తెలియదు. చూసేవాడికంతకన్న తెలియదు. అవెక్కడి రాగాలో తెలియవు. పుత్రమరణముచే దుఃఖించుచున్న చంద్రమతిపద్యములకు నాలుగువన్సుమోరులా! (అంటే మళ్లీ పాడమని అర్థముంటుంది) భర్తమరణమునకు విలపించుచు యమునిప్రార్థించుచున్న సావిత్రిపద్యములకు రెండుపుంజీల వన్సుమోరులా! ఏమన్యాయమండీ!

ఇట్టినటకుల ప్రపునకెదురు జూచుచున్న చిత్రలేఖనము వారిమాటమరిచిపోయి బొంతకుట్లపాత తెరగుడ్డలతోనే కాలక్షేపము. దశరథునికొలువుకూ అదే తెర, రాముడరణ్యవాసముకూ అదే తెర, కృష్ణునిబృందావనముకూ అదే తెర, సత్యభామశయనాగృహముకు అదే తెర. తెర యెత్తుతూ, దింపుతూ కాలంవృథాపుచ్చకపోతే తబలావాడో, హార్మోనీవాడో "యిదిభవనమనుకోండి, యిదిఅడివనుకోండి, యిదికొండనుకోండి, ఇదికాలవనుకోండి, యిదినుయ్యనుకోండి, యిదిగొయ్యనుకోండి" అని లేచిచెబుతూండకూడదూ!

షః ర్మము.

అడిగేవాడుంటేగాదూ! [illegible]మధ్య హారిశ్చంద్రుడు స్మశానవాటికయందు[illegible]ప్పుడు పొరపాటున కొలువుతెరవాల్చి, తిరిగి అ[illegible]మార్చినయెడల అల్లరవుతుందని అలాగేవుంచేసేరు. అదిచూసి కొందరు యువకులు చప్పట్లుకొడితే తదితరపెద్దలంతా ఇప్పటిరోజుల్లో అలాగేఉండాలేమోయనుకొని వీళ్లమీదకేకలేసి పాపము మూతులుకట్టేశేరు. నటకులవెనుక ఏదో 'వైష్ణవగుడ్డ' ఉండాలనేగాని దానిఅభిప్రాయము తెలిసినవాడున్నాడా! ఎంతవేళాకోళపు నాటకాలయ్యేయో చూడండి.

మాచిన్నతనంలో మంచిసంగీతజ్ఞానముండి పు[illegible]గాధ తెలుసున్న పండితులు ఒకసంఘంక్రిందపర్పడి నాటకాలేశేవారు. ఇప్పుడు అతిచమత్కారనామములతో సంఘంపేరుతప్ప అందులో మనుష్యులుండరు. ఏనాటకమైన ప్రదర్శింతమన్నప్పుడు ఆసంఘంమేనేజరుగాని లేక కంట్రాక్టునాటకమైతే ఆకంట్రాక్టరుగాని నలుదిక్కులకూ నాలుగుకార్డులూవ్రాసి నటకులరప్పించడమే. నలుడు విశాఖపట్నంనుంచి, దమయంతి బెజవాడనుంచి, బాహుకుడు రాజమండ్రినుంచివచ్చి ఏటొస్సిపూడిలోనో గంతులెయ్యడం. పూర్వము[illegible]అశ్వపతిజన

మహారాజులు తమకుమార్తెల వివాహస్వయంవరములకు దేశదేశములుచాటించి బహుశ్రమనొందిరి. గాని వారిస్థానే యిప్పుడు కాంట్రాక్టర్లే వరాన్వేషణకునూ, కన్యాన్వేషణకునూ, పుత్రాన్వేషణకునూ, బాధ్యతవహిస్తున్నారు. తెనాలినుంచవచ్చిన లోహితాస్యుడు తనతలిదండ్రులెవరోయని ఎప్పటికప్పుడు వెతుకోండడమే. ఏలూరునుండివచ్చిన సీత తనభర్త యేదిక్కునుండి, ఏమూరునుండి దిగునో లేక అసలునాటకమైనమ్ముకైనను రాక నిరాశగ్రస్తురాలౌచు ఆందోళనపడ్డమే. బాదగుకో దశరథుడు తనకుమారుని నరణ్యావాసముకు పరితపిస్తూవుంటే దగ్గరలో గుంటూరునుంచి తటాలున రాముడొచ్చి తండ్రిని కౌగలించుకుని దుఃఖవిముక్తునిచేస్తున్నాడు. ఈనటకులు నాటకదినముదు ఉదయం కొందరు, మధ్యాహ్నం కొందరుదిగుతారు. కాస్త పేరుపడ్డవాడైతే రాత్రి 9 గంటల రైలులో ఊడిపడతాడు. ప్రతివాడూ అత్తరుసాహేబులాగ చిన్న తోలుపెట్టితో [Suit case) దిగడం, దానితో శీరైలెక్కడం. పూర్వపుసంఘములవలె వ్యయప్రయాసలులేక ఈపద్ధతి చాలాసుళువుగాఉంది ప్పుడు. సామానా, దుస్తులా, తెరలా, అడుపా

మర్మము.

జ్జిలా, ఆసంధ్య ఒకనాటకములో పెండాలువారు సన్మయిచేసిన పాటిసోఫా గుర్తుదిరిగి అంటూకలిగి పిర్రనుగుర్చుచ్చున, శేలశ. మూడుమాసములు మంచమూట్లో ఒకకృష్ణుడు వచ్చేడు. "ఎవరికిపుట్టే వురా, ఎక్కడికిపడిచేవని" వీరిలో నాటకం ఎవడి స్వంతం? ఎవడితిన్నవాడువచ్చి గంతులేసి చేతులు కడుక్కుపోవడమే. పిలిపించిన మేనేజరుకుగాని, కంట్రాక్టరుకుగాని, వీళ్ళుభయపడవలసినఅగత్యమే మిటి! వీళ్ళను వాడుపెట్టిపోషిస్తున్నాడా? వాడవ సరంకొద్దీరప్పించేడు, అయిపోయినతరువాతపొమ్మం టాడు! అయితేం వాళ్ళకూభయములేదు. కూలీల నుకుదిర్చినట్లు నాటకమునకింతని నిర్ణయించుకు న్నాడు! అంతసొమ్ము కడిగివాళ్ళకిస్తాడు. తరువాత మొఖమొఖాలు చూసుకోవలసినపనిలేదు. నటకు లలోటుపాటులగూర్చి సభికులేమైననడగదల్చుకు న్నప్పుడు 'కంట్రాక్టరునడుగమని నటకులునూ' 'నటకులనడుగమని కంట్రాక్టరు' దూలేస్తారు. అక్కడ ఎవరికివారు "సన్నుమట్టుంకు—నామూ లికాకే"

అంతఃపురకాంతయగుసీత రావణలంకలో బోడిచేతులు, బోడిమెడతో ఉన్నదని కొంగ్రెగిట్టున

గలు తగిలిస్తున్నారు, తల జడలుకట్టినదని కంపునూ నెలతో రకరకాలముళ్ళు వేస్తున్నారు, మలినవస్త్రములుతీసివేసి సిల్కులంగాలిస్తున్నారు. ఈసౌకర్యములతో సీతసంతృప్తిచెంది రాముడు మరినాల్గురో జలకొచ్చినానూసరే అన్నట్టుందిగానివిచారమణుమాత్రము సూచించుటలేదు. ఆనాడుదేవతలు సురాపానముచేసిరన్న సంగతిమాత్రము బాగుగజ్ఞప్తియందుంచుకొని వీరుకూడ అట్లుచేయనిచో ఆవాగ్ధాటి, ఆనటనాచమత్కృతి, ఆనవరసప్రదర్శనము కలుగవనిప్రతిగంటకు తెరవెనుక ద్రవపానముచేస్తూనేవున్నారు. ఈరసముపడితేనేగాని రాదని శృంగారభక్తిరసాలు పైకిరాలేకుండావున్నాయి. అయ్యాశాస్త్రిగారూ, నేనుమొదటచెప్పినట్లు ఇదితర్కించినకొద్దీపెరుగును. అంతులేదు. ఇంకనెన్నోబటాచోరుతనాలున్నాయి,మనకు కూడూగుడ్డాపెట్టని విషయంకోసం ఇంతఆయాసమెందుకండీ. ఇకచాలిద్దాము. నాబోటిగాడు ఏదోకాస్త తెలిసినహాంశములు వాళ్లకుచెప్పితే, పూర్వకాలపు ముసిలిముండాకొడుకని నిరాకరించి, హీధినిపోతూంటే వాళ్లసజ్జంతాకలిసి చప్పట్లుకొట్టి, తలమీదున్న పుంజిడువెంట్రుకలూ ఉండనివ్వరు. మనకెందుకీ గొడవ. వారెవరండి? ఏవూరు? మీబంధువులా?

మత్నము.

శాస్త్రి:— వారిది కృష్ణానగరం. ఆయనపేరు గోపీనాథంగారు. ఇంటిపేరు డొంకలవారు. ఇప్పుడు నేనుచెప్పిన నాటకకంపెనీవారి రాకప్రిచురణ మున్నాకె ఆయనికక్కడకు——

సిద్ధాం:— (హాశ్చర్యముతో కళ్ళుపెద్దవిచేసి) ఆ! ఆ! చెప్పేరుకాదూ. ఆయన్నిదగ్గిరపెట్టుకునే నాచేఇలాపేలించేరు. అట్లైనగోపీనాథంగారూ! ఇప్పటినామాటలు మీకుచాలకష్టతరమైనవి. కోపముంగాకె క్షమించాలి. లోకంలో జరిగేవిషయాలు గనుకనూ, మామితుర్లిడిగేరుగనుకనూ చెప్పేను గాని లేకపోతే నాకేంపని. మీమీదకక్షా, కార్పణ్యమా! ఇదేమైనా మడిమాన్యాలుపంచుకోడమా అన్నదమ్ముల్లాగ, లేక సంభావనకోసం ముల్లెట్టుకోడమా మాశాస్త్రుల్లు, సిద్ధాంతుల్లాగ. ఏమనుకోకండిబాబూ.

గోపీ:— ఎంతమాటశెలవిచ్చేరు. కోపమెందుకండీ. ఉన్నమాటన్నారు. మాలోపుకులు మాకు మట్టుకు తెలియవండీ. కాని మావిషయంకూడా తమరాలోచించాలి. నిజముగ మాలో కాస్తచదువుసంధ్యలొచ్చినవాడులేడు. అందుచే నిరుద్యోగుల మన్నమాట విశదమే. కానిమాకూపొట్టగడవాలి.

మాకుపెట్టేవాడెవడు? కోటివిద్యలూ కూటికొరకే
కదండి. ప్రపంచకనాటకంలో మాదొకనాటకము.
ఆబూటకాల్లో మాదోబూటకము. ఏదో నాలుగు
రాళ్లు తెచ్చుకుందుకు ఇదొకమార్గము. మీరువిమ
ర్శించినలక్షణములుంటేనే ఇప్పటినాటకాలు చలా
మణీఅవుతున్నాయి. శాస్త్రవేత్తలుగనుక తమకుతె
లిసినలోటుపాటులు వెల్లడిచేసితీరిగాని తక్కినవారె
ట్లుచెప్పగలరు. వారికవసరమూలేదు. సిగరెట్లుకా
లుస్తూ, జరీకండువావాడతలువేసుకుని, నాటకానికి
రావడం, వచ్చినతరువాత కిక్కిరుసులుతూ హాలు
నాలుగుమూలలాపరిశోధిస్తూ గుసగుసలు, దొంగ
చూపులతో కాలక్షేపముచేయుడము వారికికా
వాలి. అవెక్కడదాహాలో, ఆకల్లోగాని, నాటకం
పొడుగునా బిస్కట్లు—దేగోనీలు కొనుక్కుతిన
డమే రంగుసోడాలు తాగడమే. నాటకం వారిక
క్కర లేదు.అందుచేతనే మాకూనిర్లక్ష్యము. మానా
టకానికికాదు వాళ్లుడబ్బిచ్చేది. మేములాతిప్పుతే
ఆలాతిరుగుతుందినాటకం. డబ్బుఖర్చు లేనిపని. ఆనం
దించేవాడుంటేనే, ఆడేవాడికీ ఉత్సాహం, తూర్పు
మూక, పెళ్లివాళ్ళదగ్గిరా, అల్లరిసజ్జు దగ్గిరా ఏమా
డమండి. ఒకనాటకంలో మాకోనేటిరావుగారు

హర్షము.

'హంసధ్వని,' 'మలయమారుతము' మొదలగు మంచి పెద్దరాగాలతో ఆడితే ఆరాగాలసారస్యం తెలియక నాటకంపాడుచేసేడని అందరూతిట్టేరు. 'తులాభారంలో' భైరవిరాగంతో కప్పులెగరగొట్టేటట్టుఆరిస్తే "కృష్ణపాత్ర కోసేటాగ్రివే వెయ్యాలి' అని ఎంతోమెచ్చుకున్నారు. ఆనాటకం అంతకు ఆయనకు పాతికవన్సుమోరులు పడ్డాయి. ఇప్పుడు మాశక్తిసామర్థ్యాలపరిమాణము వన్సుమోరులతోనేకొలవడం. ఎవడికెన్నివన్సుమోరులుపడితే వాడంతగొప్పవాడు. పడుకుంటే వన్సుమోరు, కూర్చుంటే వన్సుమోరు, నుంచుంటే వన్సుమోరు, దగ్గితే వన్సుమోరు, తుమ్మితే వన్సుమోరు, ప్రవేశిస్తే వన్సుమోరు, నిష్క్రమిస్తే వన్సుమోరు, అర్థంబర్థంలేనివన్సుమోరులని మేముమప్పుచేయడం మానేస్తే ఈముక్కలన్న ఎవరోపదిమందిఅల్లరిసజు కలసి ఉన్నవాళ్ళనుపరిదర్శనంచూడనివ్వకుండా అల్లరి. ఇదండి సభికులతత్వం.

ఇంతోటిమహాద్భాగ్యానికీ పెద్దనటకులందరూ కవిగారిసమాసాలుచాలక తమతమపాత్రిలకు పెద్దపెద్ద గుక్కపట్టలేనిసమాసాలుపెట్టి పాత్ర

ఘువ్రాయించుకుని, వారికిష్టమైనజావళీలు,. పాటలు చేసుకుని, ఒకప్పుడు స్వాత్మికంగాను, ఒకప్పుడు అతివాడుదుడుకుగాను పాడతారు. సభకేసిచూస్తూంటారు. ఈగత్తరంతాచూసి హార్మోనీవాడికే దారితోచక చస్తాడు. పిల్లిద్దరి తికమకలూచూసి తబలావాడు పిళ్ళతోకలియక వాడిదారి వాడుచూసుకుంటాడు. పాత్రవాడి తప్పులుతోసుకుపోడానికి గాని—తబలాహార్మోనియములగోల, పాటతో కలియడానికికాదు. పోనీ ఉన్నలోటుపాటులు మీాబోటిపెద్దలనడిగి తెలుసుకుందామంటే మాంకుతీరికున్నదండీ. కంగారెక్కినట్లు ఒకరిమీాందొకరు పోటీగావచ్చి మమ్మన్ని ఎగరేసుకుపోతారనే. ఇప్పుడు చేరదాంగా ట్టుకోనున్నాను పాత్రామాప్పుతుందా చెప్పండి—దాని మీాదే ఆధారపడేవాళ్ళము.

ఇకచుట్టబీడీలంటారా! అవి కేవలందుర్వ్యసనము. అవిసంవత్సరాలకొలదీ అలవాటుపడ్డాక సీతపాత్రవేస్తేయేమి, హరిశ్చంద్రపాత్రవేస్తేయేమి. మానదల్చుకుంటే ఈపాత్రలువేయకపోతేమాత్రము మానకూడదూ! సహవాసదోషాలండివన్నీ. ఇంతకంటే నేను వేరేచెప్పనక్కరలేదు. ఇదిచాలా పెద్దగాధ. నమస్కారము.

సిద్ధాం.—ఉన్నమాటన్నందుకు కోపముతో నివాడవునాయనా. సంతోషం. ఆయుష్యాభివృద్ధిరస్తు. మరొకడైతే మమ్మల్నిలాగంటావా అని నాకు "బుర్రికు—బుర్రెదు" చివాట్లుపెట్టి మీదబడి కరవకపోయేడా నన్ను.

శాస్త్రి:—పోనీ,గోపీనాథంగారూ! మీకో నేటిరావుగారిలాంటి పెద్దనటకులు ఒక పాతికమందిఏకమై ఒకతగు పై పెద్దమనిషిని మేనేజరుగాపెట్టుకొని ఊరూర పెద్దనాటకములు హెచ్చురేట్లతోవేస్తే ఎంతబాగుంటుందోచూడండీ. ఊళ్ళుదోచెయ్యవచ్చును. చూసేప్రజకా ఎంతోఆనందం. ఏనెల్లోవచ్చినడబ్బు ఆనెలాంతరమున ఖర్చులుపోను మిగతాసొమ్ము అందరూపంచుకోవచ్చునే. ఒకడే పెట్టుబడిపెట్టనక్కర లేనిది. మనోవ్యాధులుతనక్కరలేనివి. మాశాస్త్రివిణమూమూళ్ళుచూడండి. పాతికమున్నైమంది కట్టకట్టుకుపోయిఊళ్ళదండుతాము. ఒకరికొకరు సాయంగావుంటాము.తిరగవలసినఊళ్ళు తిరిగి, ఇంటికొచ్చి, ఎవరిపాండిత్యమునుబట్టి వారము మాలో పెద్దలునియమించినవాటాలచొప్పునసొమ్ము పంచుకుంటాము. ఎవడికీకష్టం లేనిపని. నాకేమీరా

దేమోయని యెవడూవిచారింపవలసినపనిలేదు. వాడివాటా వాడికి వెంకటేశ్వర్లుముడుపులాగ వస్తుంది.ఆలాచేస్తే మీశక్తి అభివృద్ధవుతుంది, మంచి పేరూ వస్తుంది, ప్రజలకూ ఆనందం, మనశ్చింతలుండవు, నెలజీతంలాగ ఎవడివాటాడబ్బువాడికొస్తుంది. పరాయివాడువచ్చి మీవూళ్ళోగాని, మీచుట్టుప్రక్కలగాని రంగుపూసుకోగలడా? సాహసించి కూనిదీర్ఘాలుతీయగలడా? కంట్రాక్టర్లని పట్టుకోగలడా? అంతేగాని నాటకహంగులేమీలేకుండా, ఒక్కొక్కడొక్కొక్క పేరుతో ఊరికియాభైకంపెనీలులేవదీస్తే ఎవడికిడబ్బొస్తుంది? ఎవడుబాగుపడతాడు? ఇదేమయినా మళయాళమంత్రమా, లేక కనికట్టా? "ఇంటికోయీకైతే, యిల్లాలికోకంబళీ అని" ఊరికోనటకుడుచొప్పున పదిఊళ్ళనుంచి పదిమందినినాటకానికిరప్పిస్తే, ఒకడికొకడు అతక్కపోతే, నాటకం ఏంరక్తికడుతుంది? డబ్బొచ్చేందికాదంటే ఎలావొస్తుంది?

గోపీ:—ఆవిషయమై కొంచెముచెప్పాలి. పడవలరేవులో కూలీలపాటకి కట్టేగనకమాకుంటే యీపాటికిమేమంతా కుబేరులమైపోమండి. "ఆయ

నుంటే—మంగలెందుకూ" అది లేకనే. అందరమూ ఐకమత్యంతో ఉంటే కంట్రాక్టర్లని దరిమేనారాని స్తామా. పూర్వము ఇళ్లకు, కాలవలువగైరాలకే గాని, నాటకాలకి కంట్రాక్టరన్నముక్క విన్నారా మీరు? ఇప్పుడూరుకదలడానికే పైసాలేని నిర్భాగ్యులనుయ్యేంగనుక అందుకూ కంటాక్టరేదిక్కయ్యేడు. ఎప్పటికప్పుడు 'స్వాతివానకు ముచ్చెపుచిప్పలాగ' ఏకంట్రాక్టరొస్తాడా అని కాచుకుకూర్చో నేను ఇప్పుడేకంపెనీ దానంతటది నాటకాలు ప్రదర్శించినా డబ్బురాదన్న సంగతి రూఢపడంచేత యీ కాంట్రాక్టరు దేవుణ్ణే నమ్ముకుంటున్నాము. ఒక్కొక్కప్పుడు నొప్పుకున్నడబ్బుకంటె తక్కువరాబడు[illegible] వాణ్ణిచూసి మేమేడవ—మమ్మల్నిచూసి వాడేడవ. వాడిదగ్గిర రాబట్టడానికైనా ఏముంటుంది? లక్షన్నరమరకల పంచి, కోటిన్నర చిరుగుల చొక్కా! మొదటి మడతకందువాలు, మల్లుపంచిలు, నాటకమయ్యేక కనిపించవు. మాతులు బిగించుకొని, నాలుకలు కరుచుకొని, కాళ్ళు విరగదన్నుకుని, నిరాశచేసుకుని, ఎలాగో ఊరుచేరుకోడం.

ఒక్కకంపెనీలో ఉన్న మెంబర్లకే ఒకడంటే ఒకడికిష్టంలేదు. అనవసరపు మాటపట్టింపులుపెట్టు

కుని, కలహాలు పెంచుకుని, లోలోపల కుళ్ళుతూ, ముందు పళ్ళు పటపట చప్పుళ్లవుతూ, చివరకెప్పుడో బుడ్డిబద్దలవుతుంది. కొట్టుకున్నంత పనవుతుంది. అప్పుడే మిరాబోటిగాళ్ళొచ్చి గదలు, కత్తులు లాక్కుని విడిపించాలి. ఆమర్నాడు వాడు మళ్ళీ కంపెనీకి రాడు. ఒకప్పుడు వుదయం కనిపించిన సమాజం సాయంత్రానికి నామరూపాలుండకుండా అంతరించిపోతుంది. సాయంత్రం ఉన్న కంపెనీ పొద్దుటికుండదు. ఒకడి మాట ఒకడికి నచ్చదు. నాటకానికివచ్చిన డబ్బులో ఎవడికివాడికే అనుమానం. చివర పంచుకునేసరికి ఏ పావలార్థణో రావడం, అది ఏ రెండురోజులనీ బీడీఖర్చుకో సరిపోవడం. రిహార్సలుహాలని పేరేగాని బీటుకినిష్టబుల్లాగ ఒకడొచ్చినరోజున మరొకడు రాడు. ఏరోజునచూసినా అయిన పాతికముప్పై మంది మెంబర్ల లిస్టుకూ ఏ అరడజనో కనిపిస్తారు. అప్పుడు "అవసరనైవేద్యం ధూపం సమర్పయామి" అన్నట్టు— లాంతరు, తబలా, హార్మోనీ, డ్రెస్సుల పెట్టె, మంచినీళ్ళకుండ, ఎప్పుడూ హాలులో ఉండేవే గనుక, వాటికి చలనాశక్తి భగవంతుడు పెట్టలేదు గనుక, రాని పాత్రలవారిస్థానే అవి నిలబడి ఎలాగో రిహార్సలు పూర్తవుతుంది. ఆ రిహార్సలుతోటే నాటకం ఆడ్డం. వాటాలు పంచుకునేరోజున మాత్రం అన్ని

ముఖాలూ కనిపిస్తాయి. బాగా ఆలోచించి ఆలోచించి, సమయం కనిపెట్టి, అతిభయంతో మేనేజరు "[illegible]మాండీ భీమారావుగారూ, నిన్న మీరు రాలే—" అనేసరికి వాడది గ్రహించి, అతితీవ్రదృష్టితో "[illegible]తభత్యాలి స్తున్నవాడేనా ఇంత నిలదీసి అడగలేదూ- వా[illegible]పను లన్నీ [illegible] సుకోవాలా' అని పెద్ద కేక వేస్తూ మీ[illegible]గుకు ఉద్ధరింపు[illegible]గా మాట్లాడతాడు. దానితో మేనే జరు [illegible]క్క పోయి [illegible] నోట[illegible]ప్ప కుప ఊ[illegible] టాడు చే[illegible]. ఎం[illegible]నా స[illegible] రేండోవాడు [illegible] లేనే వా[illegible] దాన్ని [illegible]ను. న[illegible]సి వా[illegible]లో[illegible]ట మాం[illegible] యితే లేరు. [illegible] అందరి దగ్గిరా ఒకడి నొకడు నోట ఉచ్చరించరాని తిట్లు తిట్టుకోడమే. ఎప్పుడేనా కాలవైపరీత్యము చేపాతకలహాలు మరిచి పోయినప్పుడున్నూ, ఒకరికొకరికి ఏ ఉపకారమైననూ కావసివచ్చినప్పుడున్నూ "బావా, మామా, అన్నా, తమ్ముడూ" అని ఎక్కడలేని బంధుత్వాలూ వస్తాయి. ఓర్పురుకులేదు. ఓనీమం లేదు. ఒక్క కంపెనీలోనే ఇన్ని ముచ్చట్లు జరుగుతూంటే ఇక యితర కంపెనీలవారు కలియడము, ఏకీభవించినాటకాలు

వెయ్యాకము ఎలాగండి? మాకిృష్ణానగరంలో ప్రస్తుతం తొమ్మిదినాటకకంపెనీలున్నాయి. అందులోఏ కంపెనీ ఏనాటకంవేసినా, మరిరెండుకంపెనీలు పోటీలగా ఆనాటకమే, ఆరాత్రివెయ్యడం. వాళ్లు బాగుపడ్డానికీగాదు—ఎదటివాణ్ణి బాగుపడకుండా చెయ్యడానికి. మర్నాడువీళ్లరాబళ్ళుచూసి ఊళ్లో అందరూ నవ్వడానికి. అన్నదమ్ముల దెబ్బలాటలైనా, మొగుడూపెళ్ళాల యెడబాపులైనా తిర్గి మీవంటి పెద్దలద్వారా సవరణవుతాయిగాని మాఐకమత్యాలుమాత్రం జన్మజన్మేపికుదరవు. ఏమధ్యసర్తిక నికి రాదు. నూకోనేటిరావని నేనుదాచను. మాటొచ్చిందిగనక చెప్పుతున్నాను. ఆమధ్యఒకసంఘము వారు మావూరొచ్చి నాటకంవేస్తే కోనేటిరావు తనస్నేహితులకొందర్ని తనడబ్బుపెట్టి నాటకానికి తీసుకువెళ్లి, అడుగడుక్కీ—వాళ్లతప్పులు పడుతూ, చప్పట్లుకొట్టింపు, నానాఅభాసుచేయించేడు. అది విని మేముకొందరముకలసి అదిలినరుమంచిపనికాదని చెప్పితే ఆరోజుమొదలు మామీదకొంచెము కోపదృష్టితోఉన్నాడు. తనకంపెనీలోవాళ్ళముంగనుకసరిపోయిందిగాని లేకపోతే నడిరోడ్డుమీద మమల్ని ఎన్నిబూతులుతిట్టునో, తిట్టించునో. ఒక

మర్నాను

సారి కోనేటిరావున్నూ, మావూళ్లో నంగోరావుపేనీ లో రామారావన్నాయినాను, ఒకే కాంట్రాక్టుసతో వెళ్ళేరు. మొదట రామారావుతోవె[illegible]డంయి ష్టంలేకపోయినా కోనేటిరావు కేవలండబ్బుకక్కుర్తి మనిషికనుక చివరికెళ్ళేడు. కోనేటిరావు కృష్ణపాత్ర, రామారావు భీమపాత్ర వేసేరట. ఎందుకోగాని వచ్చిందోకాని ముందు కేకలతో మొదలెట్టి ఉపరసంయిద్దరు కలియబడి రామారావు తనగదతో కోనేటిరావు నెత్తిమీద ఒకపెట్టుపెట్టేవరకూ పాకంముదిరితే కంట్రాక్టరువగైరాలు తక్షణం తెరవాల్చి, వాళ్ళనివి డిపించి, తిరిగి తెరఎత్తేసరికి అరగంటపట్టింది.

పిట్టులోవాళ్లందరూ స్టేజెక్కేరట. ఎంత ల్లరో చూడండి! ఒకడినిచూసి ఒకడుఓర్వలేడు. ఇద్దరికీకంట్రాక్టరేడబ్బిచ్చేటప్పుడు ఒకరిమీదొకరికి కక్షలెందుకండీ. ఎవడిపాత్రవాడువాగేసి [illegible]కూడమా. ఇలాంటిఅవాంతరాలుదాటి ఏపల్లెటూరినాటకానికోమిగిల్చిన నాలుగురూపాయిలు దాచితే మెంబర్లలో ఎవడోఒకడువచ్చి మేనేజరుకు తనయిబ్బందులన్నీ చెప్పుకుని ఆనాలుగూ మింగేస్తాడు. ఇవ్వకపోతే వాడు మళ్ళీకంపెనీకిరాడేమోనని భయం.

హాలుకురాకపోతే ఉండకూడదు. రొక్కంయివ్వక పోతే కోపం, సమ్మైనా సలహాలిస్తే సహిస్తా. ఇలా యెప్పటికప్పుడు వాయిదాపడుతూంటే, భయంతోగాని అందరుకలిసి కంపెనీఅభివృద్ధికిపాటుబడి, మేముసంపాదించి, తద్వారావచ్చు బాగుపడదామని ఒకరికీలేదాడి. ఎప్పుడూ తెగించని తెయ్యించుకోడమే. పాటిద్రవ్యముకంటెంటే ఒకరిమన్ననపొందడానికివీలు లేదు. అంటే బూతాలతుండిగాని తెమ్ముమూకోనే టిరాపు మూడుచెంకీకోట్లుతాకట్టుపెట్టి తమయింటివిల్లరఅప్పులన్నీతీర్చుకున్నాడు. రేపునాటకానికిచూడండి సంతోషపడుక్కుంటారో. కంపెనీమేనేజరుగనుక ఎవడూఅడగలేదు. మాకంటె వీధినాటకాలవాళ్ళు వెయ్యిరెట్లుమేలు. పాపమువాళ్ళు అదిజాగ్రత్తగా దుస్తులువగైరాసామగ్రిదాచుకుని నాటకం ఏపాటికరూపాయిలకో గుత్తకి ఆడేసిపోతారు. వాళ్ళకి నోటీసువగైరాఖర్చు లేనూలేదు. వీధిలోనో రెండు కొబ్బరాకుచాపలు అడ్డంవేసి ఆడేస్తారు. పెండాలు అద్దెఅక్కరలేదు. వీధినాటకమవుటచే అప్పనంటికెట్లఖర్చుగాని, తరువాత అనవసరంగాటికెట్లు యిచ్చేమని లోపలయేర్పడడముగాని వాళ్ళకిఅవసరంలేదు. ఇవన్నీమాకేపట్టేయి. పైగా వేషాలతో సే

షుర్మము.

గనక నాలుగిళ్ళుతిరిగేడంటే పావలా, అర్ధచొప్పున అయిదారురూపాయీలుకూడా ముడతాయి. అన్ని విధాలపాడైన పాపిష్టి ముండాకొడుకులం మేమే. టికెట్లకుడబ్బురాదు. ఇళ్ళకుతిరగలేము. మాబతుకు గోచీకిపెద్ద,అంగోస్త్రానికిచిన్న అయిపోయింది.

సిద్ధాంతిగారుచెప్పినట్లు నిజముగా వర్ణభేధము లేకపోవుటచూడాలంటే మానాటకకంపెనీలోనే పరిణమిస్తూంది. అష్టాదశవర్ణాలవాళ్ళనితీసుకువచ్చి వాడికిపాత్రలునేర్పడంప్రారంభిస్తాము.ముందు వాడికి క్రాపింగుచేయించడం. మొగవేషానికైతే-మీసాలు గొంచెముకత్తిరించడము; ఆడవేషానికైతే-నున్నగ గొరిగించడం. పిమ్మట చిన్నచిన్నమాటలు యెస లేకుండునట్లుపలుకుట నేర్పి , చిన్నచిన్న పాత్రముల ఇవ్వడం. ఆపాత్రలను రోజూ వాడిభాగాలువాడికి నోటిని యెవడో చెప్పుతూండడము-వాడికక్షరజ్ఞానంలేనుకనక-ఇలాఅయిదారుమాసాలు నోరుబ్రద్దలగొట్టుకుంటే కాస్తగుడ్డిలోమెల్లాతాడు. కాళ్ళు చేతులు కదపడందగ్గిరనుంచీ వాడికి సర్కసులో కొత్తఅడవిమృగాలకినేర్పినట్లు నేర్పేసరికి మాతాతలుదిగుతారు. అప్పటికి వాడికి కొంచెంపిలకము

దుత్తూరాంటుంది; అందుచేత క్రిమీపీ పెద్దపాత్రల మీాదకు పోతూంటుందిదృష్టి. కాని వాడిఅపస్వరములమాట జ్ఞాపకంవుంచుకోడు. పెద్దనటకులకు ఎప్పుడూ జబ్బుకోరుతూఉంటాడు–వాడికాఛాన్సు దొరుకుతుందేమోఅని. అలాంటప్పుడు ముందు పేరు ఊరు లేని పల్లెటూళ్లువెళ్ళి అక్కడ వీడిపత్రిభచూపిస్తూంటాం. క్రిమేపీ అలాగ అయిదారుఆక్టింగు పాత్రలు తగిలేయంటే ఇకవాడేఆపాత్రకు మొనగాడనుతాడు. అందుచేత వాడు సట్నవాసాల్లోగూడా ఎందుకెయ్యకూడదని బయల్దేరతాడు. కొద్దిరోజులు వాడిఅపస్వరాలకి చెప్పుదెబ్బలుతింటూన్నా క్రిమేపీ రగడ తేరతాడు. అప్పుడు వాడికులంవాళ్ళంతా ఎంతోఆనందిస్తూ వాడిపాత్రచూడ్డానికొచ్చి వాళ్ళుపరవశమై వాణ్ణిబ్రిహ్మరథంపడతారు. అప్పుడు వాడి 'కూకోడాలకి', 'కుశింతలకి', 'సెప్పమండాలకి, సంతోసాలకి' పటుత్వముతగ్గి కమ్మకు పోతాయి. కాని మాకక్కూరితిలుకొద్దీ మాయేదు పులుమావి. చాకలాడు పాత్రవేస్తే చాకలాళ్లూ, కుమ్మరాడు పాత్రవేస్తే కుమ్మరాళ్లూ, ఎరకలాడు పాత్రవేస్తే ఎరకలాళ్ళూ వస్తారనిభ్రమకొద్దీ మేము లాగేవేయిస్తాము. ఆమధ్య ఒకకంపెనీవాళ్ళు హరి

శ్చంద్రిలో వీరబాహుని వేషము ఒకసాటిలపుమాలాడిచేత వేయిస్తే మాలాళ్ళందరూ బేడటిక్కెట్లుగదాలనిన్నీ, వాళ్ళకూంపువాడు రంగమెక్కుతున్నాడనిన్నీ, ఓరోజుకల్లునీళ్ళు మానేసేమనుకుందామునిన్నీ ఒకతండాతండావచ్చేరు. వాళ్లధర్మమాలని వాళ్ళమూలంగా రు20 లువచ్చేయిుట. తక్కిన బల్లలు, కుర్చీలు, అన్నీ కాళీగానేఉన్నాయిట. అప్పుడు హాలులో తక్కినఎక్కువవర్ణస్థులు అక్కడకూర్చోమనిన్నీ, డబ్బువాపసుచేయమనిన్నీ గోల పెడితే, ఒకసత్యాగ్రహుడు పావుగంటగొంతుక చించుకుని గాంధిగారి 'అస్పృశ్యతోపన్యాసము' యిచ్చి వాళ్ళనుసమాధానపరిచేడుట. ఆవీరబాహుడేవెయ్యకపోతే ఆయిరవైరూపాయిలూరాకపోను. చూసేరాండిమాఅవస్థ.

ఇకకథంటారా! ఏపెద్దసంస్కృతపండితుడో నాటకంవ్రాసేడంటే ఆయనదరిద్రమంతా ఆపుస్తకంతోతీరిపోవాలని దానికివందలాది డబ్బడుగుతాడు, వ్రాసిందినాటకమైనా, నటకులాడవలసిందైనా, నాటకమువాళ్లు అడిగేరంటే మాకంటె మూడురెట్లుఆశపెట్టుకుని డబ్బడుగుతాడు. అందుచే

సిద్ధాంతిగారు శెలవిచ్చినట్లు మాకులోకువ బాల కవులూ, పిల్లకవులూను, ఇప్పుడుభారత, భాగవత రామాయణాలకు ఘనతతగ్గి సాంఘిక నాటకాలకే డబ్బురాబడుంది. ప్రతిబండివాడికీఅర్థమయ్యేవిఆనాటకాలే. ఈబాలకవులు ఏప్లీడరు—పార్టీనో, ఏడాక్టరు—రోగినో, ఏమొగుడూ—పెళ్ళాన్నో, ఏఅత్తా—కోడల్నో, ఏమాస్టరు—విద్యార్థినో, ఏరుకుని వారిని ముఖ్యపాత్రలుగ జేసుకుని ఏదోకథరూపకముఅల్లి అందులో తాగుబోతుల్నీ, ముండలగుండాకోరుల్నీ తార్పుకత్తెల్నీ, సానివృత్తుల్నీ, దొంగసాక్షుల్నీ,, గుచ్చి సాంఘికనాటకమని 'కోరమీసం' 'పొట్టిగెడ్డం,' 'రెండోపెండ్లాము' 'మూడోమొగుడు' 'మితాయిబుట్ట,' 'బూర్లెగంప,' 'విమలవివాహం,' 'కమలవైధవ్యం" మొదలగు విచిత్రనామకరణములుపెట్టి అడగనివాడిదిపాపమన్నట్లు ఆనాటకంఅందర్నీఆడుకోనివ్వడమే. అందులకాతడు చాలస్వల్పప్రతిఫలములతోసంతోషిస్తాడు. మేమొకనాటకము ఆకవి భార్య పురిటిఖర్చుకు, మరొకటి ఇంకోకవి కొడుకు పుట్టివెంట్రుకలఖర్చుకు, యింకొకటి ఆకవి కూతురుబాలసారెఖర్చుకు కొన్నాము. ఆమూడుకలిసి రు 125–0–0 లయ్యాయి. దానికే మాకుగుడ్లుతిరి

గేటు. [illegible]గొందుమగాడుకా[illegible]సెసిలవా[illegible]సి ఆడనిచ్చే
డంటే అది [illegible] స్త్రీ [illegible] నో
ప్పు[illegible]గాడు. అప్పుడు [illegible] పు
స్తకడు[illegible]లోసు యి[illegible]పుస్త[illegible], [illegible]వ
లోనూ యీ పుస్తకాల్లో, ప[illegible] పు
స్తకాలే, [illegible]
సంగ్ర[illegible]నూ యి[illegible]
దరూ "కుచ్చెలకథ, సీతాసహ[illegible], [illegible]
రుక్మిణీదేవిపెండ్లి, రామదాసు[illegible]
మా నేసి పీటిసేకొ[illegible]న్నారు. గోపాల[illegible]వి,
చూస్తున్న విషయాలు వారియాడానికి [illegible]ముకా
వాలి. పొద్దున్న కూర్చుంటే సాయింత్రానికి నాట
కంతయూరపుతుంది. అందులో ఎవరైనా [illegible]
చెయ్యాలా, తప్పులుదిద్దాలా, నాటకసెట్టు[illegible]గు
చ్చాలా. ఏమీఅక్కరలేదు. అన్నీవ్యక్తులే నాట
కాలే. మాకిపేదక్క [illegible]యాడి పీటికేరాబ[illegible]వ.
రామ, కృష్ణ, సీత, రుక్మిణీనామములు కర్ణకఠోరమై
పోయి, రామమోహన్, కృష్ణారామ్, సీతాలక్ష్మి,
కమలాసుందరి నామములే చెవులకింపుగానున్నాయ్
దానధర్మములన్ననూ, సత్యమార్గాలన్ననూ అస
హ్యముపుట్టి, కృత్రిమబుద్ధులతోనూ, దొంగసడతల

తోను నాటకం చూడముచ్చటగాఉంది. మా 'మూడో మొగుడులో' కృత్రిమస్వభావుడగు గోపాలరావుకున్న ఆధిక్యత, సత్యమార్గదర్శకుడగు యాసత్యహరిశ్చంద్రునకులేదు. పాతివ్రత్యాలడుగంటి, లంజటక్కులతో నాటకంరాణిస్తూంది. మా 'రెండోపెళ్ళాములో' వ్యభిచారిశిరోమణియగు సుశీలాబాయికున్నవిలువ పతివ్రతాశిరోమణియగు సావిత్రికిలేదు. మేమొకప్పుడు హరిశ్చంద్రపాదుకలాడితే, చాలమంది 'సీతమ్మశోకంనాటకాలకి వెళ్ళదేమిటని' ఎవ్వడూరాలేదు. ఆనాటకాలురెంటికీ కలిసి రు 53-0-0 లు వచ్చేయి. ఆవూళ్లోనే 'రెండోపెళ్ళాము, మిఠాయిబుట్ట, కమలవైధవ్యం' నాటకములకు ఒక్కొక్కదానికి ఖర్చులుపోను సుమారు మూడేసివందలరూపాయిలు మిగిలేయి. చూసేరాండీ, పురాణగాధలకు ఎంతపటుత్వముతగ్గిపోయిందో. వినికిడిమూలంగా చెప్పే సిద్ధాంతిగారికన్న, నాటకాల్లోతిరుగుతూ స్వానుభవముతో నేనే విమర్శిస్తే రోజులకొద్దీగాధపెరుగుతుంది. సిద్ధాంతిగారన్నట్లు కేవలం డబ్బునాటకాలయ్యేయి. దానికనుసరించే మాబుద్ధులూ, నడవడికలూ, సక్కరితులూ మారిపోయేయి. ఏదో-పొట్టపోషించుకుంటు కండి

లాంటిపనులన్నీ. ఇంతటితో క్షమించండి.

సిద్ధాం:— శాస్త్రిగారూ! నేనోకసారి ఊళ్లో కెళ్లి ఒకవివాహముహూర్తముపెట్టివస్తాను. నాలుగయింది. నాయనా గోపీనాథంగారూ శెలవా!

శాస్త్రి:— చిత్తము నేను ఒకసారి బజారు కెళ్ళాలి.

(ముగ్గురు లేచిరి.)





నాలుగవ భాగము.

(రాత్రి పదిగంటలకు గోపీనాథం, వేఁగాడు, భోజనమైనతరువాత.)

గోపీ:- వేఁ—పదిగంటలైంది — బాసుద్దేర నాలుగు జిగురుకుండ, నిచ్చెన, నోటీసులు తీసుకో. ఈగోడ మీదరకుపద. ముందిది ప్రార్థి చేద్దాం వెళ్లిరి)

[పదినోటీసులంటించి, పదకొండోనోటీసంటిస్తూంటే గోపీనాథం తనటార్చిలైటుతో గోడ మీదచూసి]

గోపీ:— ఒరేయ్—వెధవముండాకొడకా! తల్లక్రిందగాఅంటిస్తూన్నావేమిటిరోయ్. అన్నీ ఇలాగే యేడిసేవేమిటి. ఒకసారి మొదటినుంచి చూసొస్తాను. ఈజిగురుకుండ పైమెట్టుకుకట్టుకో. నెత్తినిండాపోస్తునావు.

పేరి:—నాకు కళ్ళుమసకలండి బాబూ. ఓదీపమూ, దూపమూ. ఓటటూ ఇటూ పడతాది. ఇయ్యండికుండ. (కుండకట్టుకుని తనలో) నాటకం కాయితాలు ఎలాగంటిత్తేయేంటి, వొట్టి సేదత్తం బొమ్మడు నన్ను సంపుతున్నాడుగాని.

(గోపీనాథం వచ్చి)

గోపీ—ఒరే నీముండా మొయ్య. అంటించి నపదింట్లో ఆరు తలకిందగాపడిసేవు. పదమళ్ళీ వెనక్కి తురక్షపద్ధతివలంభించి అయ్యవార్లంగారవస్త తెచ్చేవు. రెండుపుంజీల వీధుల్లైనా అంటిస్తామా యివ్వాళ.

(వెనకటివన్నీసవరణచేసి మరొకబ్రాహ్మణయింటి పెరటిగోడకంటిస్తూ మాట్లాడుకుంటున్నారు. అప్పటికిరమారమీ 12గంటలు కావచ్చింది.) పెరట్లోపడుకున్న ఆ యింటిముసలమ్మకు వీళ్ళమాటలకు మెళుకువచ్చి [గట్టిగా]

ముస—ఎవరాగోడదగ్గిర? (జబాబులేదు.) ఎవరర్రా, మాట్లాడరు. ముసలిముండననా లోకువ. (జబాబులేదు.)

నోళ్లుపెగలవూ? ఎంతమందొచ్చేరేమిటి? (తనలో) దొంగవెధవల్ని ఎవరనిఅడగడమేమిటి. (గట్టిగా) అబ్బాయీ! కామేశ్వరీ! (అనియింట్లోకి కేకవేసెను. కానిజవాబులేదు.) (తనలో) ఏమినొద్దునిద్దర్లేఅమ్మా—ఎక్కడోరోడ్డుమీద మాటలువినిపించగానే దబ్బయేళ్ళవాడని యిక్కలేస్తే, ఊరంతనోరెట్టుకుఅర్చినా వీళ్ళకిమెళుకువర్లేవు. పడుచుతనం అలాచేస్తుంది. పోనీ వాడు కచ్చేరీలోపనిచేత అలిసనిసిఉన్నాడు. అదీనేనూ పడేపాటేమిటి? లేవకూడదూ! ఇంకాఆలస్యమెందుకు. (గట్టిగా) ఏమర్రోయ్, దొంగలు, దొంగలు. రండర్రోయ్,రండర్రోయ్ (అని శక్తికొలది కేకలపెట్టింది.)

ఆఫీసులో క్షేమకాణపువాళ్లు కరల్రలతోను, జంతికలుచేస్తున్నకోమటి చట్రంతోను పెరటిగువ్వాందగ్గిరకొచ్చేరు.

ముస —తనపక్కలోఉన్న వంకరకర్రి, అస రాచేసుకుని వచ్చి తలుపుతీసి.) నాయల్నారా,

మిర్ణ్ణము.

చూడండిబాబు వెధవకొడుకుల్ని. ఇక్కడే మాట లువినబడ్డాయి.

దుకా—నీకంగారు, బంగారమైపోయ్ని ముసలమ్మ. నాటకపాళ్ళు కాగితాలంటిస్తున్నా రమ్మా గోడకి. దొంగలన్నావుగాని.

గోపీ—ఇంతటితో తెవిల్చిందీవిడ. నయము. ఆలోచించకుండా నిద్రకళ్ళని నిచ్చెన, మనుష్యులు కనిపించడంతో కేకనక మీరుమమ్మల్ని బడితెబా జాపట్టేరంటే మాగతేంకావలసిందో! దైవానుగ్ర హంవల్ల ఇప్పటివరకూ మారోజు బాగుంది.

ముస—నాయనా, ఈనోరు నేనుకేకవేసి నప్పుడు కాగితంతోపాటు అంటించుకున్నావా— కుట్టేసుకున్నావా? జవాబిస్తేనో. నువ్వూకనిపె ట్టేవు, ముసిల్దిగదా పలకరిస్తూందనీ.

దుకా—అంటించుకోండయ్యా మీదారిని మీరు. చేసింది ముసలమ్మ నిర్వాకం. నిద్దరంతా చె డగొట్టింది. ఈవిడకంగారెరుగుండేకాబోలు కొడు కు, కోడలు తలుపులీసేరుకారు. పోనీ పలకనేనాపలి

కేగుకారయ్యా, చిత్రం. పలికితే రాబడుతుందట నేమో! నిజంగా దొంగలొచ్చినా ఈవిణ్ణి ఇలావదిలేసేవాళ్ళైనా! శనొదిలిపోతుందని.

ముస— (గోపీనాథంతో) అయితే, అబ్బాయీ! కాగితాలేమిటి, అంటించడమేమిటి? గోడకేమీ ప్రమాదం లేదుగదా!

గోపీ—ఎల్లుండి మేము సావిత్రీదేవినాటకం ప్రదర్శిస్తామని అందరికీ తెలియడానికి గోడలకుకాగితాలంటిస్తున్నామండీ! మీగోడకేవిధమైనప్రమాదమూ లేదు.

ముస—ఊహూ, అదా! తొరగాఅంటించుకుపోండి, ఆలస్యముచేయక. [తలుపేసుకుని వెళ్ళింది]

(గోపీనాథం పేరిగాడు మరినాలుగువీధులంటించి ఇంటికిపోయేరు. మర్నాడు ప్రతికిళ్లీకొట్టులోను, కాఫీహొటలులోను ఒక్కొక్కదొంతర నోటీసులు పంచిపెట్టడానికిపెట్టేరు. ఇవి కోనేటిరావురాకను తెలియచేయు అడ్వాంసు చేతినోటీసులు.

పురజనులారా!

వేచియుండుడు!! వేచియుండుడు!!

పరిదర్శింతురు. పరిదర్శింతురు.

నేత్రానందము — ముక్తిదాయకము.

మనువకులకు — మనోహరుడు.

సరసమైన రేట్లతో

ఫిబ్రవరి 3వ తేదీని

కృష్ణానగరము

శ్రీ ప్ర[illegible] ని [illegible] సంఘమువారి

— [illegible] సావిత్రీదేవి [illegible] —

సరస్వతీ భవనములో మహాశివరాత్రి పర్వదినమున

సందర్శించి

మోక్షప్రాప్తినొందుడు.

ప్రార్ధనమొదలు మంగళంవరకు సానుకూలముగ పరిదర్శింతురు

సత్యవంతుని బీదతనమును చూచి విచారింపకుడు.

కాలయముని భీకరాకృతిని చూచి భీతినొందకుడు

పాతివ్రత్యమహిమ భీతిలిచారకుల బారదోలును.

మృతినొందిన భర్త!

ఘోషించు భార్య! చూడనశక్యమగు యముడు!

అమలాపురమునకు చేకూరిన యదృష్టము.

పురవాసులయభీష్టము సిద్ధించు సమయము.

తరుణము మంచిది! మించిన దొరకదు!!

పి. వి. పి. ప్రెస్, రామన్నపేట.

[illegible]

(మరునాడుదయం.)

దారినివచ్చేపోయేవాళ్ళందరూ గోడలమీద రంగుకాగితములుచదివి కోనేటిరావు నేటికావూరువస్తున్నాడని ఆనందిస్తున్నారు. గోపాలరావు వెంకటాద్రివులు కాఫీహోటలుకెడుతూ ఒకగోడమీద నోటీసుచదివి.—

వెంక:— ఊహూహూ! దిగుతున్నాయిమళ్ళీ యీగబ్బిలాలు, సంఘం కాస్త వెనక్కేయిఅనుకుంటే. పట్నవాసాలు కొంచెమువట్టిపోతున్నాయిఅనేసరికికనిపిస్తాయి అమలాపురాలన్నీ. పచ్చపతాకనిపించేసరికి పోతుందక్కడికిపశువు.

గోపా:— ఏమిటీధోరణంతా? పలవరిస్తున్నావేమిటోయి! గబ్బిలాలు, పశువులు అంటున్నావు.

వెంక:— [గోడచూపించి] ఆగోడమీదచూడవోయ్ పుల్లయ్యా—ఆపంచరంగుల రామచిలకని. ఎంతచూడసొంపుగాఉందో.

గోపా:— ఏదోనాటకపేపరోయ్! క్రొత్తదే! ఎవళ్ళోవస్తున్నారన్నమాట.

వెంక:— నాటకంపేరేమిటి? నాకానగిపీఅక్షరాలు తెలియడంలేదు. దగ్గరకెళ్లిచూడు.

పూర్ణము.

గోపా:— (చదివివచ్చి) (సంతోషముతో) సావిత్రట-ఎల్లుండిశుక్ర-వారం-కోనేటిరావుదేరా.

వెంక:— సావిత్రికి వచ్చినపాట్లా అవన్నీ. ఆఅల్లిబిల్లినగిషీలు, ఊసరకొమ్ములు, బోరపాట్టలం చూడు అక్షరాలకి. ఏదో లతకూడా అక్షరాలుకని పించకూడా ఒక్కేగ్రోయ్. నాబోటిగాళ్ళను ఇంత కూసీను పన్నింపోతే కాస్త తేటుగా వ్రాకూడదను. అందరికి తెలియడానికేనా దాంభిప్రయాసము? నాట కంకణా ఇంతకంగారుగాను ఉంటుందన్నమాట.

గోపా:— అందులోనేఉంది మజాఅంతాను. అలాంటిచమత్కారాలుంటేనే నాటకంఎంతబాగుంటుం దోచూని ప్రజభ్రాంతిచెందడం. మామూలుగావ్రాస్తే 'పాతవుసిరీవచ్చుడే". ఆదేశవాళ్ళీ వ్రాతలన్నీ పూర్వపుపద్ధతి. ఏడెవడో ఇంకాబాగావ్రాయలేదు కొన్నికొన్నిఅక్షరాలు చదివేసరికి పూరాగా అర గంటపడుతుంది.

వెంక:— ఏడిసినట్టేఉంది. నాటకంలో ఎలా గాతగిలించుకుంటారు. అక్షరాలకు కూడాఎందు కయ్యా గెడ్డాలు, మీసాలును. ఆమధ్య ఏలూరు లో వీళ్ళదేకాబోలు సావిత్రి నాటకంవేసరుచూసే

ను. అందులో కోడిగుడ్డు ఆకారంగానున్న చుట్టి, అందులో అయిదు గదులు కట్టి, ఒకదానికొక అక్షరం చొప్పున అడ్డము చూపులవాడికి వీలుగా ఉండేటట్లు అడ్డంగాను, నిలువుచూపులవాడికి వీలుగా ఉండేటట్లు నిలు

సా
వుగాను [+] మార్కులాగ సా వి త్రి అక్షరాలు
త్రి

వ్రాసేరు. కొంచెము దూరమునుంచి చూస్తే మామూలి తలకాయలాగా కనిపిస్తుందిగాని నాటకశోభలాగ లేదు. నిండువన్నెలు చిన్నెలు వచ్చేయోం కూడదు — పాత్రలతో పాటు అక్షరాలకు కూడాను. మొన్న నేను కాకినాడ్లో మా చిన్నమేనల్లుడిని స్టేషనుకు బండి తీసుకురమ్మంటే బళ్లమార్కెట్లో నాటకప్రకటనలంటించిన నాలుగు బళ్ళు చూసి ఎవరో నాటకకంపెనీవాళ్ళు నాలుగు బళ్లు కంట్రాక్టు చేసేరనుకుని బండి లేదని ఇంటికొచ్చేడు. దీని రహస్యం నాకు తెలుసును గనుక నేను వెళ్లి బండి తీసుకొచ్చి స్టేషనుకెళ్ళేసరికి రైలు దాటిపోయింది. మొదటే ఆ కుర్రాడు తీసుకొస్తే అందును. వర్షము కురిసినప్పుడు కొంచెము అడ్డుగానైనా ఉంటుందంటాడుగాని బండాడు, వాడిగుడ్డైనా ఆకాగి

మర్మము.

తెలుచింపడు. ఎంతఅభ్యాసైందో చూడు. చెప్పనుం చేసిన్గు. ఒకణ్ణిచూసిఒకడు క్రమేపీ అక్షరాలు పెద్ద విచేసి ప్రస్తుతం పులుసుకళాయంతటికో ఆపేరు. ఆరోజున ఏలూరులో సావిత్రికి 'సా వి-త్రి' అన్న మూడుఅక్షరాలు బండికో అక్షరం చొ॥న మూడు బళ్ళకంటించేరు. దాన్నిబట్టి రాబడి యెక్కువౌతుందనో యేమిటో తెలియదుమరి. నాటకాలవాళ్లలో నటనాశక్తి అటుండగా, అంచనాలవాళ్ళుకూడాఉన్నారు. ముందునాటకమునకు రాబడిఅంచనావేయుటకు నోటీసుసైజు, రంగు, దళసరి, అచ్చుసైజు, రేట్లపరిమితము, హాలుపేరు, నోటీసు, ఊరేగింపుడాబు ముఖ్యమైపోయి సీనులు, దుస్తులు, నటనలు, అడుగంటేయి. ఇప్పుడీగోడమీద ఇంత సైజు రంగులకాగితము సలహాయిచ్చినవాడు ఎంతరాబడిఅంచనావేసుండాలో!

గోపా — [నవ్వి] కానివేంకట్రావు! నేటికీ కోనేటిరావుకు కృష్ణానగరంనుండి కదిలేకపుట్టిందిరా రెండేళ్ళుబట్టి వస్తాడు, వస్తాడని ఊరిస్తూ నేటికి సాఫల్యమైంది. మనము లేచినవేళావిశేషమో మంచిది. ఎల్లుండొస్తున్నాడు. మంచిశుభవార్తవిన్నాము.

వెంక:— ఓహో! నీకూ నాటకపిచ్చి చాల నేవుంది. నాకు నాటకాలంటేయిష్టమేగాని, ఇప్పటి నటకులంటే వొళ్ళుమంట. వాళ్లోట్టిదగాకోరులూ బటాచోరులూరా. "ఓడెక్కేదాకా ఓడమల్లయ్యా, ఓడదిగేక,-బోడిమల్లయ్యా" వాళ్ళపోపని. పటాటోపంయెక్కువ—పర్యవసానంతక్కువ. శక్తితగ్గిన కొద్దీ-ఎడ్వరుటైజుమెంటుడాబు ఎక్కువ. పసున్నిల్లైనప్పుడు రంగుపూసుకోడమేగాని నాటకబాగుచూస్తున్నారా?.

గోపా—ఎవడివిషయంలోనైనా చెప్పుగాని కోనేటిరావుమట్టుకు అలాకాదు. అతనికి 'నాటకసంజీవని' ఊరికేబిరుదిచ్చేరా. Modern sta-geకి తగ్గవాడు వాడొక్కడేయిప్పుడు. వాడివన్నీకొత్తపద్ధతులే. వాడు ఏకేరక్టరువేసినా డ్రస్సు ఏమీ డాబయినదక్కరలేదు. వాడిలాల్చీలు, గళ్ళరుమాళ్లు, శాలంకడువాలువేరు. సీనులక్కరలేకుండానేకాలక్షేపము చేస్తాడు. ఏదో ఒకటిరెంటితో నాటకం రక్తికట్టిస్తాడు. రాగాలిప్పుడు Fassion ఫేషనే గాదుగిదా. ఇకనేషనో, అతనికిపెట్టిందిపేరు. పూర్వపునాటకాలవలె ఏమీమందక్కరలేకుండా

మర్మము.

అయిదారుగురుకురాత్రిళ్ళతో ఆడేస్తాడు. ప్రతిపా త్రకూ పూర్వముకంటె యిప్పుడుచాలామార్పులు తెచ్చేడుట.

వెం—— (నిర్ఘాంతబోయి) గోపాలం! మనలోమనమాట. నాదగ్గిరపొగిడితేపొ గిడావన్గాని వాణ్ణి ఇంకెక్కడాపొగడకు. నీధోరణి చాలావిచిత్రంగావుంది. నాటకానికి (1) సీనులక్కర లేదు. (2) పాటలు Fassion గాదు. [3] నీకడుపుచ ల్లగా స్త్రీపాత్రధారులు కేరక్టర్లుమాత్రం ఉండాలన్నావు. అదీనయము వాళ్ళకీడద్వాసనచెప్పకుండా. [4] ఇక కస్టుంవిషయంలో వాడిరుమాళ్ళువగైరాలేవేరం టావు. అంతేనేకాని నాటకవస్తులనే బట్టలుగాని ఆభరణాలుగానిఉండవన్నమాట. కొందరుపెద్దనట కులు హరిశ్చంద్రలో వీరబాహునికాళ్ళకుగజ్జె లునూ, చిత్రనళీయంలో బాహుకుని చెవులకు తమ్మెట్లు పెడుతున్నారు. కొన్నిపోర్షనులువదిలేసి అనుకున్నటైముకు నాటకముముగించుటకు కాల ప్రమాణంకొలుచ్చుకోడానికి దుష్యంత, దమయంతా దులు Wrist Watches (చేతివాచీలు) వాడుతు న్నారు. ఒకనాటకంలో రుక్మాంగదుడు కళ్ళజబ్బుచే

నైట్లుచూడలేక Crooks company (కూ)క్సు కంపెనీ) వారిచలవజోడు పెట్టుకున్నాడు. అందులో నేసోమయాజిపాత్రివాడు తల్లిదండ్రులుబాగుండు టచే మీసముగొరిగించకపోతే సభికులందరు మీసాలసోమయాజులని తెగఅల్లరిచేసిపారేశారు. దుస్తులు, అభరణములు వాళ్లిష్టమైనవిధరించినను పాత్రి సహజస్వరూపమేమారిస్తే ఎలాగచెప్పు. అంతన్యాయమా. ఇకసీతవగైరా స్త్రీపాత్రలకుమాత్రము నూతనపద్ధతులని గెడ్డాలు, మీసాలు, తగిలించడంలేదు. అందుకుసంతోషించాలి మనము.

గోపా — ఏమిటీలెక్చరంటాను. నీకింకా వాడిసంగతితెలియక అలాఅంటున్నావు. ప్రిజాసంతోషమే నతనికిముఖ్యమగుటచే ఒక్కొక్కపద్యం చదివినప్పుడల్లా సభవారిమొఖాలే చూస్తూంటాడు పాపము. పిల్లలఏడుపులువిని స్త్రీలవైపుతిరిగి చూసి "డబ్బుఖర్చుపెట్టుకురావడమేగాని, చూడనిస్తారా, , విననిస్తారా, యని యెంతోజాలిపడుతుంటాడు.

వెంక — అవునవును. జాలిమాలేమోగాని చూడ్డంనిజం. ఇప్పుడందరికీఅదే అంటువ్యాధి.

మర్మము.

[అయిష్టతతో] అలాఅంటున్నావు. వాడికృష్ణుడు, రాముడు, సత్యవంతుడు, Unrivelled(సాటిలేనివి.) అంటారు."Admire merit whoever may posse-ss it" (విలువున్నతరువాత ఎవరైనా ఒప్పుకోకతప్పదన్నాడు..) ఏమి Personality రావాడిది. విగ్గక్కర లేకుండా (curling bushy kropp) (వంకర దుబ్బు క్రాపింగు.) మంచి Stature (విగ్రహం.) Fair complexion (చక్కని చాయ). వాడినోము ఫలములాంటిది. అందరికీ రమ్మంటేవస్తాదా?

వెంక:— నన్నిలాబ్రతకనీబాబు, చంపక. ఏంబాధపెడతావు. నీవునిజంగా ఆ Canute court (కెన్యూటు కొలువులో) ఉండవలసినవాడవు. వాడి courtiers (అనుచరులు) అంతాకలిసి నీవెంటుక్కి చాలరు.

గోపా:— నీవింత Tasteless synical fellow (అరుచి స్వభావుడ) వయ్యేవేమిరా?

(కాఫీహోటలుప్రవేశించిరి)

ఆహోటలయ్యరుకూడా కొందరితో కలిసి కోనేటిరావుసందడిలో మునిగిపోయేడు. పిల్లనిచ్చూ సేవాడెవడు? కొంత సేపటికి వెంకట్రావుకు ఆవేశ మెత్తి:— [గట్టిగా]

వెంక:— అయ్యర్! మేమువచ్చి 10 నిముషా లైంది. కోనేటిరావు ధర్మమాఅని వాడిప్రాణానికు సూరుమంటూ మేమిలాగ పడికాపులుపడి ఉండ వలసిందేనా?

అయ్యర్:- వస్తాన్—వస్తాన్, సాక్! ఏంతే చ్చేది. Hot—Hot (హాట్—హాట్) దోసె, ఉప్మా-శెలవా?

వెంక:- రెండుప్లేటులుఉప్మా—ఇడ్లీ పట్రా. చెట్నీ తక్కు—వేసి—నెయ్యిమొక్కు—వెయ్యి.

ఒరేగోపాలం, మీ Brother (అన్న)ఇక్క డొకడున్నాడురా! చూడు ఆమొలకోటుమనిషిని.

మర్మము.

మీకోనేటిరావును గురించి ఎంత గట్టిగా పొగుడు తున్నాడో.

[టిఫిన్ తీసుకుని హోటలుయుగుమీదున్న కిళ్ళీదుకాణవాణ్ణి రెండుకిళ్ళీలుకట్టమని గోపాలంఅ డిగేడు. వాడు ముందు కోనేటిరావునాటకనోటీసు చేతికిచ్చి, కిళ్ళీలుకడుతూ.]

"అబ్బాయిగారూ; ఎన్నాళ్లకొత్తొంన్నా డండీ కోనేటిరావు. యెల్లుండి సుక్కురారం సావి త్రేటు." ఇదివినగానే వెంకటాద్రిపుకు అగ్నిజ్వాలలు రవిలినను మాట్లాడక కిళ్ళీకట్టినంతసేపూ దుకాణపు వాణ్ణే చూస్తూనిలబడ్డాడు.

ఇదిచూసి వస్తున్ననవ్వుఆపుకుంటూ గోపా లరావు పక్కనునుంచున్నాడు. చివరకు కిళ్ళీలు పుచ్చుకుని ఇంటికెడుతూ.

వెంక:—ఆహా! ఏమి పత్రిజలవుత్సాహం. రాత్రికాగితాలంటిస్తే తెల్లవారేసరికి ఏమితహతహ పుట్టిందూళ్లో! (గోపాలంతో) నీకు వాడిపేపరుచూ సేసరికి ఆవేశమెత్తుతూంది. నాటకదృష్టి అంకురిం

చింది. కోనేటిరావుబొమ్మ నీకళ్ళెదుట తాండవమా డుతూంది. మీలాంటిపాత్రికుల్ని చూసుకునే వాడు బ్బిపోతున్నాడు. ఆమధ్య 'రామాపత్రికలో' వీడి మీదవ్రాసినవ్యాసం నీవుచూసేవో లేదో. ఒకఊళ్ళో దుష్యంతవేసి 14సంలకుర్రాడిచేత శకుంతలవే యించేడట. పాపము కుర్రాడవడంవల్ల Love Sc-ene లో (ప్రేమాంకము) తగిన Response (జవాబు) ఇవ్వక కొయ్యదీపశ్శమ్మాలాగ నిలబడే వుండిట. దానిమీదొకమహానుభావుడు పేజిన్నర వ్యాసం కసిదీరవ్రాసేడు. కోనేటిరావు ఒక్కడు బాగుంటేసరా. తక్కినహంగులన్నీ బాగుండొద్దు. ఈడు జోడు చూడాలి. సన్నని డెక్కలప్పయ్య లాంటి వాణ్ణి భీముడు,లబందలాటి బొజారాయుణ్ణి ద్రౌపది వేయిస్తే ఎలాఉంటుందిరానాటకం. మనకెందుకీపొట్ట కూటినాటకాలగొడవ. నాకువేరేపనుంది వెళ్తొస్తాను. నీవువెళ్ళు. సాయింత్రంనన్ను కేకేస్తే ఇద్దరం షికారెడదాం.

గోపా:—అయితే, ఇందాకఅడుగుదామనుకున్నాను! వీళ్ళనిగబ్బిలాలు, పశువులు అన్నావేమిటి?

మర్మము.

వెంక:—వీళ్ళకి కేవలంసంగీతంరాక-దక్షి ణాదివాడిసంగీతాన్నితగలేస్తూ ఏవోకూనిరాగాలుతీ స్తున్నారు. అందుచేత ఆసంగీతంలోనూ పాండిత్యము లేదు. కవివ్రాసిన అభిప్రాయాలు, వాటిమాధుర్యం పోకుండా నటనచేసి చూపించడానికి తగినటనాశ క్తిలేదు. శాస్త్రసమ్మతంగా రాక, సంగీతవిద్వాంసులు గాని ఎవరైనా వచ్చిగొంతునులిమినాడునట్టుజూచి, అంటే డి రాగాలుపాడడమేగాని ఇక ప్రక్కలవాడికీ అనిపించారై ఖగానసుల, భోజనాని గబ్బిలాలన్నాము. ఇక-ఇల్లుం డాక్టర్లు వైద్యశాస్త్రాలు ఎవరైనా నోటితోవ న్యాసములతోగాని లిఖితపూర్వకముగా పత్రికల లోగాని ప్రకటిస్తను వాటినిలక్ష్యపెట్టక తమ వ్రాసిగాదన్న ట్లుగానటించే వాళ్లుకర్రిక్తైనూ పోతునాటని పశు ప్రాయులన్నాను! ఇక వెడతాను ఆలస్యమౌతూంది. (ఇద్దరువిడిపోయిరి.)

(సాయంత్రంఅయిదుగంటలకు.)

వెంకటాద్రివు, గోపాలరావులు కాలవగట్టున షికారుకెడుతూ గట్టుప్రక్క-చేలో అరకదున్నుకుం

టున్న ఇద్దరుపాలికాపులసంభాషణవింటూ అక్కడే చలికిలిపడ్డారు.

మొదటిపాలికాపు—(రెంతవవాడితో.) ఓరన్నా! ఓరనోయ్! మనూరికి నాటకంవోళ్ళొ త్తాన్నారంటారి యిన్నావా?

రెండవ—ఏవూరోళ్ళా?
మొదటి—కిట్టానగరపోళ్ళు.
రెండవ—ఆళ్ళా! కోనేటోళ్ళు.

మొ—నీవాడినాటకం యెప్పుడేనాచూసే వంటారి?

రెండ:—సూడకేం. మాపంతుల్తో యెల్లేను. ఆయనరిచ్చందుడుంటాడు—ఏంవేసవో! బమ్మలోకం లోంచి నిజాంగా డిగినట్టుంటాడారి. అప్పుడునేనుకా లుత్తున్నసుట్ట, సుట్టలాగేవుందరా. ఒల్లుతెలియందే. అందుట్లో లోతాసుడు సిన్నికురోరిడారి. ముద్దొత్తా డేంయి! ఆపంతుల్నిసూత్తే దేవుణ్ణిసూసినట్టేరా. ఈత లాయనదర్చనంసేద్దామంటే బామ్మడుదొరికేడుకా డ్రా. ఆడినాటకం! న్నులైకూటవేరా బాబు అందు మొయిసాయిత్తుడు నాయుడటారి. ఏంకోపంరాఆడిది.

మర్మము.

అరిచ్చందు డెలాబరించేడో కానొరే, మనమయితే టూరెత్తిపోయి పానంవొదిలెయ్యం.

గోపా:—చూసేవా వెంకట్రావు! ప్రొద్దున్న నామీదంత లెక్చర్ కొట్టేన్రు. ఆబాలగోపాలం ఎలా చెప్పు[illegible]ంటున్నారో. వాడిజాతకమహిమ. ఆగ్రహ సా[illegible]లాంటిది.

రెండ.—నేనాయనకుట్టుదేసంకూడా మం[illegible] స్త్రోయెల్లిసూసేనాని. ఎలాగుంటాదిరా. జ[illegible] ఎపోతాది. నేనుపెళ్ళాడేసేనుగాని, లేక పోతె [illegible]యింతోపోయి ఆయనపాదాలుకనిపెట్టు కుంబ [illegible]సుకున్నాను. మనలాంటెదవలకిఅలాంటద్దు ట్టంపడతాదా, యీయెదవరకేగాని. ఠుర్, ఫాం,ఫా పక్కకిపోతాదీయెదవెద్దూ.

వెంక- కోనేటిరావుపేరు చేలగట్లమ్మట కూడా పాకిందిపాపము. యింకేమికావాలి. శాస్త్ర పాడేవాడుంటే వాడికి తనకంపెనీలోనుంచి ఆమర్నాడే ఉద్వాసనట. ఒకడిపాటవోర్చలేనివాడూ ఒకనటకుడేనా! తనచేతిమీదుగా ఒకణ్ణితయారుచే

యలేకపోయేక ఎందుకువాడికొప్ప తగలెయ్యాను. తక్కినందరు నూనిసరుకైతేనే తననేతిసరుకు కాస్త బయలుపడుతుందని వాడిభ్రమట. అదా ఉండవలసినలక్షణం. అలాంటివాణ్ణి తక్కినసకంపెనీలవాళ్ళు వెలేసి పురజనులెవ్వరూ వెళ్ళకూడదంటే వాడికి బాగ బుద్ధొస్తుంది. ప్రాయశ్చిత్తమౌతుంది. కానివీళ్ళకా బుద్ధేది. కొట్లకుంకల్లాగ టికెట్లుకోసం హాలు దగ్గిర [illegible]తా దెబ్బలాడుకుంటూ చావడమే. [illegible] క్క అన్నవస్త్రాలులేక [illegible] మాడుతున్న [illegible]టి, [illegible] చెయ్యవెక్కిలాగుతుంది. ఇంట్లోకురా[illegible]ళ్ళ వేళ్ళాబడిపడిస్తే రాగిడబ్బుఇవ్వడానికి [illegible]వొప్పరు. కొట్టేసంత పనిచెయ్యడమే. వేదపారాయణుడైన సద్బ్రాహ్మణుడెవరేనా తనకొడుకుచదువుకో, కూతురుపెళ్ళికో, భార్యపురిటికో యాచనకొస్తే దొంగవేషమనీ, ఎక్కడైనా వంటకుండగూడదా అని 'నీకొడుకుచదువు నాకుద్ధరింపా; నీకూతురికి పెండ్లి తొందరేమి; నిన్ను పిల్లల్ని యెవరుకనమన్నారు' అనీ తృణీకరించి అతిచులకనగా పొమ్మంటాము. ఇలాంటిబటాచోరుకృష్ణులకు, సత్యవంతులకు మాత్రం రూపాయిలకొద్దీ తగలేసి, పైగావీరి

అనుశ్రితులకు సోడాకిళ్ళీలవాళ్లకి దక్షిణలుకూడా సమర్పిస్తున్నాము. మనలో charity [దాతృత్వము] అనేది ఆనాడేనశించిందయ్యా! ఇక చీకటిపడుతూంది లే, పోదాము. (ఇంటికిపోయిరి.)





మరిమూడురోజుల్లో దిగేడుకోనేటిరావు. అతనిబసదగ్గిర జనం అతన్నిచూద్దామని మూదమందలుగామూగిపోయేరు. కానతనిదర్శనమైతేనా. వచ్చినజనం అతనికి ప్రియాణబడలికనికొందరు,మనిషినిచూస్తేనాటకానికిరారన్నభయమని కొందరుఅనుకుని ఇళ్ళకువిసుగెత్తిపోయేరు. ఆమరునాడుదయం 8గంటలకు నాతనిబసదగ్గిరనుండి ప్రచురణపరివారం బయలుదేరింది. అదియేదో భాగ్యవంతుల పెళ్ళిఊరేగింపులాగవుందిగాని నాటకపేపర్లుపంచిపెడుతూన్నట్టు లేదు.

ఊరేగింపుకుమొదట ఇద్దరు డప్పులవాళ్లు, బాకాసాహేబు, రెండుతాషామర్పాలు ఉన్నాయి. వాళ్ళవెనుక నలుగురుకుర్రాళ్లు కర్రలకుకట్టిన పెద్దఅట్టలుపట్టుకున్నారు. వాటిమీద "సరస్వతీభవనములో సావిత్రిని" వ్రాసేరు. వాళ్ళవెనుక రెండుచిన్నచక్రాల తోపుడు తెరలున్నాయి. ఒకదానిమీ

దఒకవైపున సత్యవంతుడు చచ్చిపడినట్లును, రెండ
వవైపున యముడు వాహనారూఢుడై సత్యవంతుని
జీవము తనపాశముచే తీసుకుపోవునట్లును బొమ్మ
లువ్రాసేరు. రెండవదానిమీద రెండువైపులా
స్థలము వగైరాలు, నటకులనామములు, బిరుదుల
తో వ్రాసేరు. వీటివెనుక యిద్దరుకుర్రాళ్ళు
రంగు పూసుకుని వికారపునాట్యము. ఒకడిరంగు
ఎర్ర రుపు. ఒకడిది నల్లనినలుపు. దానితరు
వాత కర్రసాము. పిమ్మట, దొర—దొరసానివేషాలు.
ఆవెనక బ్యాండుబాడీ. దీన్ని క్రొత్తరాత్రి తెల్ల
సురుముస్తాబుచేసేరు. బ్యాండువాళ్ళు
ఖ , , టోపీ పెట్టుకున్నారు. మూడూ
శుభసూచకమని. బండికిరుప్ర
క్కలా తడకల్లో ఈతాకు, కొబ్బరాకుమట్టలుగు
చ్చేరు. బండిచక్రాల ఇనుపకట్లు జారకుండా
చుట్టిన గడ్డివెంట్లు కనిపించకుండా చక్రాంచుట్టూ వేప
రొట్టెకట్టేరు. చక్రాంఆకులన్నిటికీ రంగుకాగితపుపీలి
కలంటించి, ఎడ్లకాళ్ళకు కొన్నికడియాలుగాఅంటించి,
కొమ్ములకుకుచ్చులుకట్టి, మొఖాలమీద నల్లకాగి
తపుబిళ్ళలు బొట్లుపెట్టేరు. కాడినిండారంగుపీలికలే.
బండివాడికి రెండువైపులా రెండరిటిచెట్లుక్రిందదుంప

పైనిగెలతోటి కట్టియున్నవి. దీనివెనక ఒకవంపెద్దు బండీ. దీనికీ మొదటిబండిమస్తాబే. దీనిగూడంతా పచ్చకాగితమంటించి నల్లని పెద్దవంకర నగిషీ అక్షరాలతో 'సావిత్రి' అనివ్రాసేరు. మరిరెండుపెద్దఅట్ల[illegible]పైనా కూడ కంపెనీపేరు, తారీఖు, రేట్లు వ్రాసి నాటిని [illegible]రెండువైపులా వ్రేలాడునట్లు తాడు కట్టి ఎ[illegible]ద్దుమీద వేసేరు. ఎద్దుకు ఎండతగలకుండా ఇదొక [illegible]ఉపాయమే.

[illegible]బాకీలో తందనపదాలుపాడుతూ [illegible]గ్గురు[illegible]న్నారు. పిల్లలకి [illegible]త్వరగా అయిపోయి ఇల్లుచేరడమే లెక్కగాని, అవి పెద్దవాళ్ళ చేతుల్లోపడుట అక్కరలేదు. [illegible]ట్టహాసం వీధమ్మట వెడుతూంటే ఛాలశోభిస్తూంది. వందుకుంటున్న స్త్రీలు పట్టుచీర్లతో అరుగులునిండేరు. ఒకయింటి పూర్వసువాసినీ అంగాస్త్రముతో యీవలకురాలేక వీలు లేక స్థితలుపుచాటుననిలబడి తొంగిచూస్తూ "ఇంకాశ్వైపుండేనా స్నానంచేసేనుకానమ్మా, దిక్కుమాలినముండని. ఇప్పుడుతగులడ్డాను. అడ్డంలేరా వెధవా. అరుగుమీదకుపో. మొగ వెధవ్వకావ్వా. నీఖర్మంపంకాలింది గుమ్మంలోనిలబడ్డానికి" అని

మర్నము.

మనమడుమీాద కేకలేస్తూందిపాపము. వారికి ప్రాణ శేఖరుడుగలించి అధీనంతప్పినసూ, ఇలాంటిశోభ స్కారాలు చూడనివ్వకుండా అంటతప్పేలాలుఅడ్డొస్తాయి. పేపర్లబండి వెనుక పిల్లలు పల్టీలుకొడుతూంటే రంగుకాగితపుండలు ఇవతలికి ఉట్టిపడుతున్నాయి. ఆఉండచివర చేతిలోకివచ్చేసరికి చేటంతకాగితము అరిచెయ్యంతసైజవుతూంది. బోకుకారువెనక నీళ్ళచారికలాగ బండివెనక రోడ్డుపొడుగున రంగుకాగితపుముక్కలు చాలాఅందమిస్తున్నాయి. బండిలోకుర్రాళ్ళు యిదంతాచూస్తూ చిదానందంతో బీడీలుకాల్చుకుంటున్నారు. పేపర్లన్నీ యాత్రమాపాకోసమేగాని ఒకపెద్దచేతిలోను పడుటలేదు. బజాయివీధికొచ్చేసరికి పేపర్లయిపోయి అతివేగముతో 12గంటలకు బసచేరేరు. ఆమధ్యాహ్నమంతా ఉత్తబళ్ళేఊరేగించేరు.

(కోనేటిరావుబసలో మధ్యాహ్నం 2 గంటలకు.)

కోనేటిరావును ఎరుగున్న భాస్కరరావు,

నారాయణమూర్తి వచ్చి పరుపుమీదకూర్చున్న కోనేటిరావునుజూచి.—

నారా, భాస్క:—నమస్కారమండి. చాలా రోజులకు మామీద దయపుట్టింది. మళ్ళీ మాచె వ్రలతుప్పొకుల్లుందికాస్త.

కోనే:—(చిరునవ్వుతో నమస్కారమంగు కుని) రండి; రండి, కూర్చొండి. ఎంతమాటన్నారు. మామీద మీకుండాలిదయ.

నారా:—ఇన్నాళ్ళు సీతకన్నేసేరేంమాంవూరిమీద?

కోనే:—సీతకన్నుకాదండీ! ఈమధ్య ఎక్కడా తీరుబడిలేదు. ప్రయాణాలు, నాటకాలుఎక్కువై నాకుసుస్తీచేసింది. ఆసుస్తీకాస్తతగ్గుతూందనేసరికి బెంగుళూరునుంచి, మద్రాసునుంచి రికార్డులకు పిలుపులొచ్చేయి. అక్కడనుంచివచ్చినతరువాత ఇద్దరుబీదవిద్యార్థులకును, మానౌఖరుపెళ్ళికిని వెని ఫిట్లుఆడేను. ఇంతలో ఈకోనసీమటూరొచ్చింది. ఊపిరి శెలపడంలేదు.

మర్మము.

భాస్క:—[తనలో] ఏంకోస్తున్నాడు రా, నీడితన్నలబొడ్డు! అప్పటికీ ఇప్పటికీ ఒక [illegible] వున్నాడు మనిషి.

[గట్టిగా] ఇప్పుడు బాగానయమేనాండీ?

కోనే:—ఏమినయం! ఏదో ఉంటూంది. ఇంకా భస్మాలు, లేహ్యాలు, కషాయాలు పుచ్చుకుంటూనేఉన్నాను. ఇదిగో మనిషినిచూస్తేరా ఎలాగున్నానో, ఇంకా రక్తంపట్టలేదు.

నారా:—ఆ! అదే! మనిషిసగమయ్యారు. అదురుపాటుగాచూసి మీారనుకోలేదు. వేళకు నిద్రహారాలులేక!.

కోనే:—నమ్ముతారో లేదోగాని, [illegible]పు నిండా తిని, కరువుదీరా నిద్రబోయి నాలుగుమాసాలైంది.

భాస్క:—(తనలో) నమ్మకేము. నువ్వుచెప్పేదంతా నమ్మకమేపాపము. ఎప్పుడైనా అబద్ధమన్నమాట నీనోటినుంచివచ్చిందా, ఇప్పుడబద్ధమాడ్డానికి.

కో నే:—ఎవరేనాపిలిస్తే మాటతీసెయ్యలేను. కడుమొఖమాటము. రానంటే మోటతనంగాఉంటుందనిభయము.ఇప్పటినాదేహస్థితిలో వస్తానంటానో, రానంటానోఅని సంకోచించి నాకుతెలియకుండా మొన్నరాత్రి మావెంకటాద్రియ్యాకు అడ్వాన్సు రు300లుఇచ్చి భీమరాజుపేటాయనో కడ వెళ్ళిపోయేడుట. ఆసంగతే ఇప్పుడునాతోచెప్పుతున్నాడు. ఈటూరయ్యేక అక్కడికెళ్ళాలి. ఏదోమీదయవల్ల కాస్తపేరున్నవాళ్లమవుటచేత అసలేతీరుబడిలేదు.

భాస్క:—అలాగేమరీ! మీకనగా, వైకుంఠంగారికనగా తీరుబడివుంటుందా? ఎవడోవొకడొచ్చి వేపుకుతినిని లాక్కుపోతాడుమరి. మీమీదున్నమోజలాంటిది.

కో నే:—అతనింకా తనకేలును బట్టి అనుకున్నతేదీకి నాలుగురోజులటూయిటూమార్చి వెడతాడు. నాకుమట్టుకు అలాచెయ్యడానికి మనసొప్పదుసుమండీ. ఎంతోసరదాపడి, డబ్బుకూడాముందిచ్చి, కొండంతప్రయత్నంచేసుకుంటే, మనకేదో

మర్మము.

శాస్త్రబద్ధకంగాఉందని వాళ్ళమనస్సునొప్పించేటట్టు వెళ్ళడంమానెయ్యడమూ. వాళ్లెంతనిరుత్సాహులౌతారో చూడండీ!

నారా—కాదుమరీ! మీాయిద్దరకూ తేడాయేలదండి. Post Pone (వాయిదావెయ్యడం)లో ఆయన తరువాతేమరి. ఆముఖ్యమాచేత మూడు సార్లు మార్పించేడు తేదీ. మొదటే తనకువీలైన తేదీ యివ్వకూడదూ. మూడుసార్లు ఎడ్వర్టైజుమెంటు చెయ్యవలసివచ్చింది. ఎంతఖర్చు. ఆయన తిన్నట్టా, మేముతిన్నట్టాచెప్పండీ. సొమ్మంతా ముందేపుచ్చుకున్నాక ఆయనిష్టమేమరంతాను. జుట్టుచేతికిచ్చేక ఏమనుకుంటే ఏముంది.

కోనే—ఎంతెంత అవాంతరాలొచ్చినను నేనుఅన్నరోజున నాటకంపడాలి. ఏమైనాసరే.

భాస్క— అవును, నాకు తెలియదూ. మీామాట నిరుకేనండీ. పాపారావుగారేరి?

కోనే—(వినిపించుకోనట్టు నారాయణమూర్తివైపుతిరిగి.) మాటఘురాణా ఉండొద్దండి

పదేపదిసార్లు మొఖాలు చూసుకునేవాళ్లము. మాకిచ్చినంత ఎడ్వర్టయిజుమెంటు కేతగిలేస్తే ఇక మాకుమిగిలేదేమిటి.

నారా.—అలాగేనండి. పాపమురానడాలో లోటులేదు. రు550లువచ్చాయి. ఆమూలకి రు300 — లిచ్చేము. [illegible] ఖర్చులుపోను [illegible] ఆవగా [illegible] కాన్ట్రాక్టు పిల్లరకిచ్చిన [illegible]న్నారు. రు40లు [illegible]యి. [illegible] కెట్టి [illegible]. [illegible] నాయతేసేమ [illegible] ఉలగల్లాదండి. [illegible], చేద్దిత. [illegible].

[illegible] :—అదేనండి [illegible] బాధ. ఎప్పుడూ [illegible]గా చెప్పారు. [illegible] చెప్పరు. ఆరోగ్యానికే వాళ్ళకన్ని దొంగజబ్బులూను.

కోన:—[గంగమురాపుతుంటున్నాన్ని, [illegible] రావు వాళ్ళ పాపారావుమాట [illegible]కపూనడ నిన్ని, తనగట్టు [illegible]పడుతూంది [illegible],] గోపీనాథం! కొంచెము మంచినీళ్ళుతీసుకురానాయనా, కిళ్ళొకొట్టింది! (గోపీనాథం తెచ్చేను.) కోనేటిరావు రెండుగుక్కలు తాగి పరుపుమీద

వారిగేడు. వెంకటాద్రియయ్య గుండెలువ్రాస్తూ, గోష్పీనాధము విసరుతూ అతనికి ఉపచారముచేయు నట్లునటించేరు.

నారా, భాస్క — అయ్యా వెంకటాద్రినయ్యగారూ శెలవుతీసుకుని తరువాత కనిపిస్తాము. ఇప్పుడాయన్ని పలుకరించకూడదు. [అని వెళ్ళిపోయేరు.]

భాస్క — [చెవిలో నారాయణమూర్తితో] చూసేవా, వాడిమాటలధోరణి.

నారా — చూసేదేమిటి. వాడికికొత్తా, మనకికొత్తా యీడాబులన్నీని.

కోనే — (లేచి) నంవెంకట్రామయ్యా [అని మందహాసంతో పలకరించేడు]

వెంక — (పకాపకమనినవ్వి.) మంచిమందో సేరండివాళ్ళకి. మరుండలేదు.

కోనే — ఎందుకొచ్చినసొళ్ళుకబుర్లివిమరీ. ఇంకామాట్లాడితే మనపాపారావుసంగతి తేలిపో

తుంది. భాస్కరరావు అడక్కమానడు. ఇప్పటి నుంచీ తెలియపంయొంముకతచురాలేదని.– వీడెళ్ళి ఊళ్ళోసాటించడానికీ.

(రాత్రి యెనిమిదిగంటలకు శాలదగ్గిర.)

చుట్టుప్రక్క పల్లెటూళ్ళనుంచి కోరపాగాలు చుట్టి, లంకచుట్టలుకాలుస్తూ, చేపాటికర్రలుపట్టుకుని, జనం రెండెడ్లబళ్ళలోనుంచి దిగుతున్నారు. అందులో సగంపైగా గూడులేనిబళ్ళే. ఊళ్ళో పెద్దమనుష్యులు జరీకండవాలు వేసుకుని, చేత తమలపాకులుపట్టుకుని పెళ్ళివారినడకలతో నెమ్మదిగా శాలజేరుతున్నారు. యువకులందరూ గళ్ళ గూడకట్లు, పల్చని చొక్కా, తలకు జేబురుమాలు, కాళ్ళకు కలకత్తా చప్పుడు జోడు, చేతిలో సిగరెట్టు, నోట్లో కిళ్ళీతోను, గుంపులుగావస్తున్నారు. ఈమూడురకాలు టిక్కెట్ల కిటికీదగ్గిర సమావేశం. ముందుగేటుదగ్గిర రోడ్డంతా ఒకతీర్థమైపోయింది. కిటికీదగ్గిరగుంజులాటెక్కువైంది.

వః ట్రమూ

ఒకరైతు—(గట్టిగా) చీటీయెంతండీ. [ఎవడూ మాట్లాడ్డు)

చీటీడబ్బెంతంటే మాటాడ్డేం. (ఎవడుచెపుతాడు?)

ఇంతానాటకానికిరమ్మని చీటీఎంతో చెప్పరేటి—రొంటిడబ్బుతీసుకోడానికి.

ఒకడు—ఎవడుచెప్పుతాడోయ్ ఊ—ఆరుస్తావు. మూడు నాలుగు క్లాసులున్నాయి. ఎంతడబ్బుంది?

రైతు—మాకు రైల్లో మూడో క్లాసు,అలవాటు. ఇక్కడింకాతక్కువుంటే సూడండిబాబూ. డబ్బాబట్టేకనిపించదు. అంతా పీడ్రే నాగేశేదు.

ఒకడు—పీటమీదకూర్చోగలవా? దానికి 0—9—0 తొమ్మిదణాలు. అదినాలుగో క్లాసు.

రైతు—కూకోలేకేం. చేనుగట్టుకంటె తీసిపోయిందండీ. ఎక్కడకూకుంటేమండి—మనుసులాఁడాలికాని!

ఒకడు—అయి తేపీటటికెక్కట్టుకొను.

రైతు—(టికెక్కట్లవాణ్ణి) పీటండోయ్—పీట—పీట—

ఒకపెద్దమనిషి—[టికెక్కట్లవాణ్ణి] ఒగాడు రెండోక్లాసు లివ్వండి—

ఒకయువకుడు—(టికెక్కట్లవాణ్ణి.) (అయిదు రూపాయలనోటుకన్నంలో పెట్టి.) మూడు రూపాయిబేడలు—

కిటికీదగ్గిర వీళ్ళగొడవకు ఓపికపట్టిపట్టి ఇక పట్టలేక అక్కడున్న పుర్రుకాలవ కొందరిని బలిపుచ్చుకోడం మొదలెట్టింది. కిక్కిరుసుకొణాలచాటున Complimentary (అప్పనం) టికెక్కట్లు చవకధరలకు చెల్లుబడిఅవుతున్నాయి. కిటికీదగ్గిరబాధలు చూస్తూ "గేట్లోవాడికి కునికిపాట్లురాకపోతాయా, ఒంటిగంటకైనా మనములోపలకు దూరలేకపోతామా" అనిఅనుకుంటూ దగ్గిరబోడిగోడలమీద కొంతఅల్లరిమూకవేచిఉంది. టికెక్కట్లుకొని ప్రాణావశిష్టంగా ఈవలికిఊడిపడేవాళ్ళసముపాయార్థమై

కోమటిపుణుకులు, సాహేబుతేనీరు, కాపుచేగోళీలు, సిద్ధంగాపిలుస్తున్నాయి. టిక్కెట్టుకొనుక్కోడం ఒకగండం, గేట్లోనుంచి వెళ్ళడం ఒకగండంగా ఉంది. — శాలవెనుకగుమ్మందగ్గర కొన్నివొంటెద్దుబళ్ళు సగముచిరుగులతో ఉన్న బండివాడితలగుడ్డలు తలలుగట్టుకుని కొందరుగోషా [illegible] వస్తున్నారు. కొన్ని తెరలువేసిబళ్ళనుండి ఒకరిద్దరు ముసుగుస్త్రీలు ప్రాముఖ్యముగా దిగుతున్నారు. ఆడంగులు గేటుదగ్గరకురాగానే, టిక్కెట్టుత్వరగా పుచ్చుకోలేకపోవడంచేత పాపము స్త్రీలు చంటిపిల్లలతో చాలసేపునిలబడవలసివస్తూంది. ఈయిబ్బందికలం నవనీతహృదయుడగు గేబిల్ చూసి ఒక్కపరుగునవాలి, కుర్రాణ్ణికోప్పడి, కిళ్లీలు, బీడీలుపట్టుకురమ్మని డబ్బులిచ్చిపంపివేసి తానుటిక్కెట్లుచ్చుకోవడం మొదలెట్టేడు. కంపెనీయోగక్షేమాలు బాధ్యత తనపైనుండుటవల్ల ప్రతిటిక్కెట్టు దీర్ఘంగాపరిశీలిస్తూ వెళ్లవలసినగేటు సందులో చూపిస్తున్నాడు. "ఇందాకటికంటె ఇప్పుడు మరీ ఆలస్యమౌతూందని, డబ్బిచ్చినిలువు[illegible]ని" కొందరుమూలుగుతూంటే "అమ్మా, యింతశ్రమపడి

ఇన్ని ఖర్చులు పెట్టుకుని, నాలుగు రాళ్ళు సంపాదించు కొనుట కేకదా ఈ ఊళ్ళు తిరగడం" అని ఉపన్యసింప మొదలెట్టేడు. కొంతసేపటికి వచ్చిన ఆడంగులంతా ఎలాగో లోపలపడి గేటుపల్చబడగానే మల్లికను ప్రాణ్ణి అక్కడనిలేసి గేబ్రిల్ పెద్దగేటు దగ్గర కెళ్ళినుంచున్నాడు. భవనంలో అన్ని క్లాసులు నిండిపోయేయి.

రొద బయల్దేరింది. చుట్టసిగరెట పొగ మేఘములచే దీపాలు వెలవెలపోయేయి. ప్రజలల్లరిచే తబలాహార్మోనియాలు వినబడకపోయినా సోడా, కిళ్ళీ, బిస్కెట్టు కేకలు స్పష్టమౌతున్నాయి. ఆడంగుల వైపున పిల్లల ఏడుపులు, తల్లుల విసుగులు బహు జాలికరముగా ఉన్నాయి. గేటు దగ్గిర తనిఖీయేగాని లోపలన్ని క్లాసులు ఒకటే. పైక్లాసువారు, తక్కువక్లాసులవారు తమదగ్గిరకు రావడం చూచి విసుక్కుంటూంటే వాళ్ళలో కొందరు "నీసొమ్ము పోయిందయ్యా అని, కోనేటిరావు నీకు చుట్టమా అని, స్వరాజ్యమందు కేదూరమౌతూందని" చివాట్లేస్తూన్నారు. మూడురూపాయల గేట్లోవాడు చాలా [illegible]. కమ్మీజరీలపాగావాణ్ణి టిక్కెట్టు అడగలేదు. పోలీ

పాత్రము.

సుఇనస్పెక్టరుగారు ముగ్గురుపిల్లలు, ఇద్దరు కనిస్టీబులతోనువచ్చేరు. ఆయన్ని చూసేసరికి గేట్లోవాడికి మూడుప్రాణాలెగిరేయి. గేటుదగ్గరకొచ్చి "కోనేటిరావేడి? లోపలున్నాడా?" అని ధాటీగా అడిగే వాడికి అసలే టిక్కెట్లుఅడగలేకుండా ఉన్నాడు ఈరకంజనాభాతో మూడువంతులగొయ్యి నిండింది. తక్కినరెండుక్లాసులు నిండిపోయి, ఊపిరాడక తోపుళ్లతోనలిగి పోతున్నారు, చెమట్లుకక్కుతున్నారు, బాకీలవుతున్నాయి, సోడాలందడంలేదు. పైగాపొగ. ఇప్పటికి 9½ గం. లైంది. ఇదే నాటక ప్రారంభమైనను. కానికోనేటిరావేడి? ఇంకారా లేదు. నటకులు కోటాగదిలోగుసగుసలుమొదలెట్టి మధ్యమధ్య స్టేజిమీదకొచ్చి తెరకన్నాలు పెద్దవి చేస్తూన్నారు. ఉండుండొకసారి గంటవాయిస్తారు అడావిడిసభికులకిదేమందు. కాని ఓ నిరహాస్యం తెలిసిందేగనక గోలతిరగబెడుతూంది. చివరకొకడు గ్రామఫోనుతెచ్చి తబలావాడికిచ్చేడు. అదిచూడగానే సభలో "ఒరేయి, ఇదేటా నాటకం? వినిపిం

చమురోయ్, వినలేమురోయ్, తీసెయ్యరోయ్" అని కేకలు బయల్దేరేయి. 'అమావాస్యచీకట్లోకనుసైగన్నట్లు' తబలాహార్మోనియములకే దిక్కులేనప్పుడు ఇకగ్రామఫోను వినిపిస్తుందా? ఇప్పటికి 10½ గంటలైంది. ఇప్పుడొకజట్కాబండి అతివేగమున పెద్దగేటులోనుండి లోపలకువచ్చి తిన్నగా కోటాగదిగుమ్మముదగ్గరనిలబడింది. ఆగీఆగడంలో కోనేటిరావు దుడుంగున లోపలదూరేడు. ఇతను రాచపురుషవేషములకలవాటుపడినను రాచస్త్రీగోషా బాగాపట్టుపడింది. తనజట్కాకు తెరమాత్రంలేదు. ఇదొక్కటే యితనిగోషాకులోటు. వచ్చినవెంటనే ప్రార్థనచేయించి సభకు కొంతశాంతి కలిగించేడు. ప్రార్థనైనతరువాత ఎంతఆలస్యముగా ఆటమొదలెట్టినను సభఅల్లరిచేయరన్నసంగతి తక్కినవారికితోచలేదు. ఇతనుపెద్దనటకుడగుటచే ఇలాంటిబైరాగిచిటికిలతో నెగ్గుకొస్తూన్నాడు. 10 నిముషములలో తెరమెత్తించేసరికి 11 గంటలయింది. జనమంతా ఎక్కడివాళ్లక్కడే చలికిలబడి బహుని

పూర్ణము.

శ్శబ్దముగాను, అతికుతూహాలముగాను, తెల్లబోయి స్టేజిచూస్తున్నారు. ఇకచూడండి బాబూ నాటకం-





పూలదండలు ధరించి బాకాలూదుచున్న రెండు దిగంబర ఆడబొమ్మలతోను వారినొకపొద చాటునుండి తొంగిచూచుచు నానందించుచున్న నొకయువకునిబొమ్మతోను చిత్రింపబడిన మొదటి తెర (Front Curtain) యెత్తబోయిరి. కాని పైగిలకలు సరిలేకనో, లేక లాగేవాడు నాదారు మనిషి అవ్వటచేతనో అదిలేవలేదు. రెండుమూడుపర్యాయములుచూసి చివరకిద్దరు రెండువైపులా కర్రలతో పైకితోసేరు. నాటకపొడుగునా యిదే అవస్థ.

మొదటిసీను :- రెండు అంచుబద్ద లైనమట్టికుళ్ళలో పహోకొమ్మలుగుచ్చి రంగమునకిరు

ప్రేక్షకులు అప్పు, వ గాసుంతా నానా వెర్రి పుట్టిస్తూ - ఎంసుకూ! అటవీస్థలమనుకునేటందుమకూడు, వనము నుకునేటందుకూను. అది నేమ వనవిహార మనుకుందురు వెంకటాద్రియయ్య తెచ్చిన అడవిసీను వాల్చబడియు న్నది. అందులోను చెట్లుఆకులకు బాగా పుసట్టింది. అప్పుడు సభలో కొందరుపూర్వపరాయణులు కళ్ళు నలుపుకొని నటీసూత్రధారులు వస్తున్నారని అతిదీ క్షగా రంగంవైపుచూస్తున్నారు. కాని "అమ్మా, ఇటు, ఇటు" అని కేకలువేయుచు దారిచూపించుచె లికత్తెలతో, తలలోపువ్వులు, ముడి, జారుచున్నప మిటయు సవరించుకొనుచు, అతివాయ్యారపునడ కతో తనసుకుమారత్వము నొప్పించుచు, సావిత్రి ప్రవేశించెను. నాటకములు వ్రాయుకవులింకను తమ నామధేయప్రభావములు ప్రచురించుటకై నటీసూత్రధారులగుచ్చి అయిదారుపేజీల అనవసర గాథ వ్రాస్తున్నారని ప్రస్తుతనటకులు గ్రహించి నటీసూత్రధారులనామరూపాలు లేకుండాచేసేసేరు. తెరయెత్తగానే మిక్కిలిఆతురతతో వికసించిన సభి కులముఖాలు సావిత్రినిజూడగానే ముడతలుప డ్డాయి. వారిదృష్టి అనుమానాస్పదముగాఉండి

వచ్చినది పాపారావుసావిత్రికాదని సభలోగొణుగు పుట్టింది. పురుట్లోనే సంధి ప్రారంభమైంది. కొంద రుయువకులు— పరస్త్రీనిపలుకరించుట మర్యాదకా దనియు, నామెభర్త నెదుటబెట్టుకునే యడగవ చ్చుననియు వేచియుండిరి. కొందరభిమానస్తులూ, Complimentary (అప్పసం) టిక్కెట్లవారూ— భార్యాభర్తలకు సంతోషభంగముచేసి యాయుసు రుకట్టుకొనుటకిష్టము లేక చూసీచూడనట్టు తటస్థం గాఊరుకున్నారు.

రెండవసీను :— వనవిహారమునుండి సావిత్రి చెలికత్తెలతో మునిపల్లెకువెళ్లింది. దీనికీ మొదటిఅడవితెరే. ఆమునిపల్లెయందు నొకచోట తమదుస్థితిని గూర్చియు, అరణ్యవాసమునుగూ ర్చియు నాలోచించుచు మనఃక్లేశముచే మీసము దువ్వి మెలివేయుచు తళతళమని మిరుమిట్లుగొల్పు వెండిగొడ్డలిపట్టుకుని సత్యవంతుడేదో ఆలోచించు చుండెను. మరిఅయిదునిముషములలో సావిత్రి చెలి కత్తెలతో సత్యవంతునిసమీపమున పుష్పములుకో యునట్లభినయించుచు తనకు గడచినరాత్రిమందువ

మర్మము.

చ్చిన స్వప్నవృత్తాంతమంతయు వాసంతికతో చెప్పు చుండెను. వాసంతిక ముసలమ్మలాగ ఊకట్టి వినుట తప్ప సావిత్రిని అడ్డుప్రశ్నలు చమత్కారముగా వేయునంతటి గడసరికాదు పాపము. కారణము—పోర్షనురాకనే! ఆవృత్తాంతము రహస్యముగ నొకపొదరింటిచాటుననుండి వినుచు నామె స్వప్నగతపురుషలక్షణములన్నియు తనవేయని మిక్కిలియుబ్బిపోరుచున్నను సంశయబాధచే భయానందములమధ్య నూగులాడుచు సత్యవంతుడుండెను. అతనిపొద-మట్టికిందులోముక్కు. వారిరువురి ప్రేమానురాగములకంటెను, స్వప్నవిషయములకంటెను, సభికుల సంశయనివృత్తియే ముఖ్యమనియు, అందులకదియే మంచిసమయమనియు నెంచి సభలోనొకయువకుడు లేచి సావిత్రివైపుజూచి—

'సావిత్రమ్మగారూ! మీపేరేమండి?' అని ప్రశ్నించెను.

సావిత్రి ఉలికిపడి చెప్పుచున్న స్వప్నవిషయములుమాని వెర్రిమొఖము వేసెను.

యువకుడు:— చెప్పవయ్యా, చెప్పు, పేరు చెప్పు, నీపేరు చెప్పడానికేమీ? భయమెందుకు? సిగ్గెందుకు?

మహాపతివ్రతాశిరోమణియగుటచే భర్త యాజ్ఞలేనిదె జవాబిచ్చుటకిష్టపడక చివరకాతనిక నుసైగజూచి—

'నాపేరు—గోపాలం' అని గద్గదస్వరముతో భయకంపితమైన స్త్రీకంఠ మొప్పునట్లు జవాబిచ్చెను.

యువ:— (కోనేటిరావగు సత్యవంతుని జూచి) సత్యవంతుడుగారూ! ఈరోజురాత్రి పాపారావుగారిసావిత్రి చెలికత్తెఅయినదా, లేక, మగలా వాడుగామారినదా, లేక, చెప్పరాని ఆటంకములేవై మైనవచ్చినవా? పరస్త్రీతోనాడుచుంటివేమయ్యా? ఊరందరికి తెలియజేసిన స్వస్త్రీనివీడి గోపాలసావిత్రితో కులుకుచుంటివా? ఇదినీకుతగునటయ్యా? ఏకపత్నీవ్రతుడగు సత్యవంతుడిట్లు చేతులు మార్చ వచ్చునటయ్యా?

కోనే:— (నిశ్చేష్టుడై, సంతోషమారిపోయి)

పాపారావుగారికి నిన్నసధాత్తుగా ప్రయాణవేళకు శూలనొప్పివచ్చుటచే ఆయనరాలేకపోయినారు. మీకుత్సాహభంగమగునని నేను గోపాలమునుతీసుకువచ్చితిని. ఈతనుకూడ అనేకస్త్రీపాత్రలుధరించి సువర్ణపతకములు బహుమానమొందినవాడే. చాలాబాగుండును. (అనికూర్చునే అతిపెడసరజవాబిచ్చేడు.)

యువ:— (సభవైపుతిరిగి నమస్కరించి) అయ్యా! నామూలమున ఆట కొంచెమాలస్యముగునందులకు క్షమింపగోరెదను. ఈవుదయం పంచిపెట్టినపేపర్లలో ‘ పాలకుండల పాపారావుగారి సావిత్రి’ అని వ్రాయబడియున్నది. ఇప్పుడాయన స్థానే యీగోపాలం అనే ఆక్టింగుసావిత్రి సిద్ధమైనది. ఈవూరు కొంచెము పల్లెటూరువంటిదవుటచే తోసుకుపోతుందనుకొన్నాడు. ఎంతసాహసమో చూడండి. సభలో భయస్తులుకొందరు, అభిమానస్తులుకొందరు నుండుటచే ధైర్యము తెచ్చుకున్నాడు. వ్రాసేపేపరొకటి, ఆడేమనిషొకడు. (కోనేటిరావు వైపుతిరిగి) ఎవరూరారన్నభయముచేనైలున్నరబిరుదుతోకలతో పేర్లు పెద్ద అక్షరాలతో

వ్రాసి, చివరకు ఎవడో పుల్లయ్యను, ఎల్లయ్యన గుచ్చి ఆడడమా! ఇంతదొంగ వేషమా! దగాకోర తనమా! ఆమధ్య నరసరాయపురంలో తిన్న దెబ్బలు యింతలో నేమరుపా! పాపారావు రాలేదన్న సంగతి టికెట్లకిటికీవద్ద తెలియచేయకూడదూ! రామ రామా. సత్యవంతు డెప్పుడైన సైకిలుకట్టుకట్టి, సిల్కు లాల్చితొడిగేడయ్యా? సావిత్రి పొట్టిచేతులజూలు జాకెట్టుతొడిగి, చేతిఖాచీపెట్టిందయ్యా? ఇవేనా "పేరుపడినయేక్టర్ల" కుండవలసినలక్షణాలు? వారే మిచేసినా తప్పులేదా? సావిత్రి వనవిహారముకూ, యిప్పటి అరణ్యమున మునిపల్లెకూ ఒకే తెరా? ఏమిసాహసం, ఏమిదురంతం, ఏమన్యాయం! ఈమాత్ర వేషాలకేనా 11 గంటలకు ఎత్తించేవు—తెర. ఇక మీతో వాదించి కాలయాపనచేసిన లాభంలేదు. ఇప్పుడు యిళ్లకుపోవువాళ్ళకు సొమ్ము వాపసుచేయుదురా లేదా? ఆలోచించుకుని, బాగుగ దూరాలోచనచేసుకుని అయిదునిముషములలో సమాధానమీయవలెను. లేనిచో ఆట ఆడనివ్వము. (అని కూర్చుండెను.)

కోనే:— (రంగుముదిరిందని, కూర్చున్నవా

డు లేచి నుంచుని, చేతులుజోడించి, అతివినయపూర్వకముగా.) నాదొకమనవి. ఈప్రదర్శనమునకు వ్యవధి లేకపోవుటచే దుస్తులు కుట్టించలేకపోయినాను. కాలునలుకట్టివేయుటచే సామాను తేలేకపోయినాను. అనుకోనితలంపుగా పాపారావుగారికివచ్చిననష్టాలపోటునకు నేనేమిచేయగలను. ఇదియు ధార్ష్ట్యము. ఇకమన్నింపగోరెదను.

మరియొక యువకుడు:- [లేచి] (అతి తీవ్రముగా) దుస్తులులేకుండా, సామాను లేకుండా, మనుష్యులు రాకుండా, యీకనాటకమేమిటయ్యా! ఇలాగా మనువుతున్నావు, చూడాలని. అడిగేవాడు లేడనేగదా. అన్నీ సరిచూసుకుని నాలుగురోజులు పోయేక రాలేకపోయినావా? ఇప్పుడొస్తేనేకాని నిన్నేదని ఎవడేడిసేడు. మమ్మల్నిఉద్ధరిస్తున్నట్టు మాట్లాడుతున్నావు. ఇలాంటితుచ్ఛపుజబాబులుమాత్రంయివ్వకు. ఏదో ఎర్రసుద్ద, తాటాకుమడి ఘాసుకుని డబ్బుదోచేద్దామనుకున్నావా? అసలీనాటకమువ్రాసిన సప్తసముద్రాల శటగోపాలాచార్లుగారే మీకు వీలుగాఉండునట్లు కథబాగాక్లుప్తంచేసేరు. అందులో

మీాఅక్కింగుసావిత్రి అయిన పన్నెండుపేజీలవనవి హారం మూడునిముషాల్లో ఎగరగొట్టేసింది. నీకోసం ఎంతో బెంగపెట్టుకుని మోహాంబుధిమున్గి వెతుక్కుంటూ మునిపల్లెకు పరుగెట్టుకువచ్చింది. ఆలస్యమైతే నీవుదొరకపేమోాయనిపాపము. ఎంతెక ష్టకాలమోచూడావిడికి. ఎన్నెళ్లురంగుపూస్తేయేమి. మంచిచెడ్డలెరక్కపోయేక— మర్యాదతెచ్చుకోలేన ప్పుడు. ఇప్పుడు నామిత్రుడుచెప్పినట్లు డబ్బు వాప సుచేయకతప్పదు. బాగా ముమ్మాటికి ఆలోచిం చుకో. ఇందుండు తగుపెద్దలునూ, పోలీసువారు కూడా క్షమించాలి—మాసత్యవాక్యములకు [అని కూర్చున్నాడు.] మొదటివాడికంటె వీడిమాటలు కాస్తఘాటుగాఉన్నాయి.

శాలంతా మిక్కిలినిశ్శబ్దముగాఉండి వీరిమా టలకెవరూ నెమరాడలేకపోయిరి. సావిత్రీసత్య వంతులు నిర్ఘాంతబోయి యిరువురిరుప్రక్కల స్టేజి మీాద, కోర్టుడాకులో ముద్దాయీాలవలె చేతులు కట్టుకునిలుచుండిరి.

మర్శము.

(ఇంతలో నొక పెద్దమనిషి లేచి)

అయ్యా! ఏక్షణమున ఎవరికేకష్టమువచ్చునో ఎవరెరుంగుదురు? పాపారావుశూలనొప్పికి కోనేటిరావేమిచేయగలడు? కాలువలు కట్టివేసిన మాటబద్ధమా?

మొదటియువకుడు
రెండవవాడిచెవిలో } —ఇప్పుడు కోనేటిరావుబస చేస్న్న బంగాళా ఈయనదేరా! బహుశః ఈయనకు complimentary (అప్పనం) టిక్కెట్టు వచ్చివుండాలి. అయినా అడిగిచూడు.

రెండవయువ:—అయ్యామీరును మాలాగేడబ్బుపోసికొన్నారా, టిక్కెట్టు? ఏదీచూపించండొకసారి. (అని హేళనగాఅడిగెడు.)

పెద్దమనిషి:—(మిక్కిలిరోషముతో) నేనుగోడలుదూకి, గేట్లుబద్దలుగొట్టి, నీవంటివాళ్ళనాశ్రయించివచ్చేననుకున్నావా? ఇదిగోటిక్కెట్టు. (అని తటాలున తనజేబులోని పచ్చటిక్కెట్టుతీసి చూపించెను.)

రెండవయువ: — నాబోటిగాళ్ళనాశ్రయిస్తేయేముంది. హుజూరుకేవెళ్ళింది మీఆశ్రయింపు.

అయ్యో, సభవారందరు యీటిక్కెట్టురంగుచూడాలి. మాదియెర్రటిక్కెట్టు, ఆయనది పచ్చరంగు complimentary టిక్కెట్టు. అనగా ఫుల్సాగా, అప్పనంగాలాగినది. కోనేటిరావిప్పుడున్న బంగాళా ఈయనదే. అందుచేత ఈయనకీటిక్కెట్టువచ్చింది. 'బిడ్డబాధ గొడ్రాలికుండునా' డబ్బుతగలేసుకున్నవాళ్ళము మాకున్నబాధ ఈయనకెట్లుతెలియును. అయిన మూడురూపాయీలటిక్కెట్టూ లాగి ఈమాత్రమేనా కోనేటిరావును వెనకేసుకురాడా– యీబ్రాహ్మడు. పెద్దతలకాయల్ని యిలాంటిటిక్కెట్లతో లోబరచుకొని దగాచేసిపోతున్నాడు. ఇప్పుడుమనమూరుకున్నయెడల మనము మూర్ఖులమని తెలియుటకు వేరేకావలెనా? ముందు కంపెనీలవారికిది పాఠముగజేయవలెను (అనికూర్చున్నాడు.)

కోనే:– (మారుమాటరాక, నమస్కరిస్తూ) నాదితప్పే. ముమ్మాటికితప్పే. ఇట్టిలోపములకు శిక్షగా—

యువ:– లోపములుగావు, దగాలనిచెప్పు-బట్టూ-చోరులతనాలను—

మర్మము.

కోనే:- ఇట్టిదగాలకు, బటాచోరుతనాలకు, శిక్షగా ఈరోజున మాకువచ్చిన రు800 లలో సగము రు 400 లు ఈవూరునున్న గోసంరక్షణసమితికిచ్చి మిగతాసగము నాఖర్చులకుంచుకొనెదను. ఇంతటితో క్షమించి నాకష్టముగూడ మీరాలోచింపగోరెదను. ఇదియే నేనువినయపూర్వకముగ చేసుకొనుచున్నమనవి.

ఒకవృద్ధశాస్త్రి:- (లేచి) మిత్రులారా- యిదిగో నామెరిటికెట్టు. ఆయనఖర్చులకొరకు సగముసొమ్ముతీసికొనిచ్చి మిగతాసగము ఆయన సద్వినియోగముకొరకే యిచ్చుచున్నాడు గావున అంతటితో మనముసమాధానబరుచుకొని ఆటఆడ నిచ్చుటే ధర్మమని నాయభిప్రాయము. ఆయనతప్పుఒప్పుకున్నతరువాత అదేపదిసార్లురాపాడించినచో దానఅందములేదు. పెద్దవాణ్ణి. నాయందుగౌరవముంచి ఆడనివ్వమని నాకోరిక. (అనికూర్చుండెను.)

సభవారు:- (ఏకగ్రీవముగా) శాస్త్రిగారి మాట తీసివేయలేము. కాని శాస్త్రిగారే యిప్పుడు ఆ రు 400 లుపుచ్చుకుని రేపుసమితివా

రికివప్పజెప్పవలెను. సామ్మియ్యనిదే ఆడుటకువీలు లేదు. (అనిపెద్దకేకలుపెట్టిరి.)

బ్రతుకుజీవుడా అనుకుని సత్యవంతుడుతక్షణం లోనికిబోయి రు 400లు ప్రాప్తికి నోట్లు, చిల్లరవగైరాలు హారతిపళ్లెమునసుంచి, అయినుని ముషములలోవచ్చి తబలా, హార్మోనియమువారల నెత్తులమీదనుండి పిట్టులో శాస్త్రిగారికి అందిచ్చేడు. ఒంటరిగాఉండుటచే సభ:తన్నేమిచేసిపోదురోయని సావిత్రికి బొందిలో ప్రాణములాఅయినుని ముషములులేవు. శాస్త్రిగారు బాగుగలెక్కజూసుకున్నపిమ్మట లేచి "అయ్యా, కోనేటిరావుగారు రు 400 లుఇచ్చినారుగనుక మీఅందరితరపున నేను ఆటఆడమనిజెప్పుచుంటిని" అనిచెప్పికూర్చున్నారు. సభంతయు చప్పట్లుగొట్టి అతినిశ్శబ్దముగానుండిరి.





మూడవసీను.*.*— సావిత్రీసత్యవంతుల సందర్శనమంతటితో చాలించి తెరవాల్చబడెను. ఇప్పుడుజరిగిన సభావమానము పాత్రకాయలందరకు నాటకసహజవిచారమునకు తోడ్పడినది. తెరయెత్తిరి. సావిత్రి తనశయనమందిరమున సత్యవంతుని చిత్రపటము తనవక్షస్థలమునపిడుకొని నిద్రించుచుండెను. ఇప్పుడుపాత్రవెనుకవాల్చినది(King's co-urt seene) రాజుకొలువుతెర. వెంకట్రామయ్య తెచ్చినరెంటిలో ఇదిరెండవది. దీనికన్నితూట్లే. అప్పుడశ్వపతి భార్యాసమేతుడై నారదసహితంగా ప్రవేశించి, నామెవక్షస్థలమందున్న సత్యవంతునిపటముజూచి, యామె యట్టిరాజ్యభ్రష్టుడగు వనవాసిని వరించెననియూహించి, అచ్చెరువంది, నామెను

లేపి, అశ్వపతీమాళవులామెను మరొకరాజపుత్రుని నేరుకొనమని పలువిధముల నచ్చజెప్పెను. కానామెవిననంటున యికనాతడుతప్పడని వివాహప్రయత్నములుచేయుటకు యత్నింపదలచి సావిత్రిని లోనికితీసుకుపోయిరి. తెరపడింది. నారదుడు కేవలంఅనామకుడయ్యెను. తానేమియు సావిత్రికి వివాహముగూర్చి జెప్పలేకు— కన్నతలిదండ్రులకంటె తానెక్కువాయని. కథ యెంత వాయువేగంతో తిరిగిపోతుందో చూడాలనున్నా!

నాల్గవసీను•• — తిరిగి తెరయెత్తు

౧

సరికి సత్యవంతుడు తనముని బాలకస్నేహితులతో గూర్చుని ముచ్చటించుచు, రథశబ్దమువిని, తమ రాజ్యభ్రష్టత్వమునకు కారకుడైనఉగ్రసేనహాతకుడు తన్ను సమీపించుచున్నాడని భ్రమించి తనధనస్సు శబ్దమువైపు నెక్కుపెట్టగా నొకపౌరోహితునితో నశ్వపతి ప్రవేశించి, తనకుమార్తెయగు సావిత్రిని యతనికి భార్యగ జేయుదుననియు, తద్విషయమై నాతనితలిదండ్రులతో మాట్లాడవచ్చెన

పూర్ణము.

నియు చెప్పుచు సత్యవంతుని లోనికిగొనిపోయెను. తెరదింపేరు. ఇంతటిసంతోషవార్త విన్నను సత్యవంతునిముఖమున కళకాంతులులేవు, కారణము పైచెప్పినదే.

అయిదవసీను:- తెరయెత్తేరు.

సావిత్రీసత్యవంతులు పర్ణశాలయందుప్రవేశించి సత్యవంతుడావనబాధలన్నిటిని సావిత్రితో దెల్పుచుండ సత్యవతి యు నాతనిపరివారమును వారినికలుసుకుని సావిత్రికి సత్తవారింటయుండవలసినపద్ధతులన్నియు బుజ్జగించి, తిరిగిమద్రదేశమునకరిగెను. కొన్నిరోజులొండొరులపై జనించిన మోహపాశములద్రెంపుకొనలేక శుష్కించి తుదకెట్లో దైవసంఘటనచే వివాహమైనను, ఒకరిసమక్షమున నొకరికి వనబాధలు బాధలుగా కానిపించక సంతోషమేజనించుచున్నదని నోటమాటలేగాని ముఖములనణుమాత్రము గన్పట్టుటలేదు. దీనికిని పాతకారణమే. ఇట్లెండునిముషములలో ఇరువురు నిష్క్రమించేరు. తెరపడింది.

మూడురూపాయలక్లాసులో [illegible]టివారు

౧౩౫

సలో నొకచివరకూర్చున్నవాడు స్టేజి రెండవవైపున పక్క తెరలలో సావిత్రీసత్యవంతులు బీడీలు కాల్చుటజూచి—గట్టిగా— "అమ్మగోరోయ్! సావిత్రీ సత్యవంతులు నాగానే బీడీలు కాలుస్తున్నారు. భార్యాభర్తల కిద్దరకూ అలవాటైతే ఏవ్యసనమూ పరిమాణించదు" అని పక్క స్నేహితుడితో చెప్పేడు. ఈలోగా తెర ఆకాశమంతా వినిపించి, చప్పట్లు గొట్టి, ఈలలు వేసి, కేకలేసేరు. అందులోనే ఒకాకడు "సావిత్రీ సత్యవంతులు ఇంతసేపటివరకూ కాల్చని వ్వాడు పోడు. కాల్చుకొని వచ్చాడి. కొత్తవా, లేక నాలుగో చేతివా, నాలుగో చేతివా? (Third hand, Fourth hand Beedies) ఇద్దరూ చెరొకటీనా? లేక ఒక్కటే యిద్దరూనా?" అనిఅన్నాడు. మళ్ళీ చప్పట్లు కరతాళాలు మోగేరేయి. ఇదంతా చూసి నాటకసమ్మరప్రభావనిన్నీ, చాలాభాగాలెగిరిపోతున్నట్లునిన్నీ తెలిసికొని చాలమంది జారిపోయేరు-అప్పటవస్థలో హాలుపల్చబడినదలా మందిమాట కోసేటిరావుకు.

మర్మము.

ఆరవసీను•••—తెరెత్తేరు. అయినల్లకే

డో యెలాగాలయిందని నాటకముత్వరగాముగింప

నిశ్చయించి సత్యవంతుడు సావిత్రిచెయ్యిపట్టుకుని

కర్రలుకొట్టుటకు వెడిగొడ్డలితో ప్రవేశించేడు.

సావిత్రితో మాట్లాడుతూ మాట్లాడుతూ కొమ్మ

నరుకుతూన్నట్టుప్రక్క తెరలమధ్య రెండుదెబ్బలువేసి

"బాధ-బాధ-తాపము—తాపము-భరింపజాల-భరిం

పజాల-ప్రియసీ" అనిదగ్గరనున్న సావిత్రిభుజము

మీదచేయివేసి అది క్రమేపీ పాదములకొచ్చేటట్టు

తానుక్రుంగి నేలవాలిరిగేడు. సావిత్రి తొట్రుపా

టుతో భర్తయవస్థకు చేయునదేదియుతోచక విచా

రగ్రస్తురాలైయుండగా కారాకిళ్ళీనములుతూ యమ

పరివేశమైంది. నాటకమంతకు సావిత్రీయమసంభా

షణే కొంచెముముఖ్యమైనదిగనుక ఈభాగము

యెలాగో 20 నిమిషములు పట్టింది. ఇందు యముని

నోటతిరగ లేనిపదములు చాలాదొర్లేయి. అవిసరిగా

వెంకట్రామయ్యప్రక్క తెరలోనుండి అందిస్తూంటే

యముడు వెనక్కుతిరిగాయన వైపుచూస్తూండే

వాడు. అలాపొరపాటున అలవాటుప్రకారం చూసి

నందుకు మధ్యమధ్య ఎర్రనిదొండపండులాంటికళ్ళ

నాలుకను దయదాక్షిణ్యాలు లేకుండా కరుచుకుం టూండేవాడు. పతిప్రాణముల కొరకు అంగారదుఃఖసాగరమునమున్గిన సావిత్రికికూడ యముడు అపస్వర ఉచ్చారణకు నవ్వొస్తూండేది. కాని అంవైపుకు ముఖము త్రిప్పి బహుకష్టముతో ఆపుకునేది. కీళ్ళ వల్ల అపస్వరాలు వస్తున్నాయేమో అనిపించు యముడు వాడుదుడుకు అడుగులతో తూలుతూ మెల్లిగా ప్రక్క తెరదగ్గరకు జరిగి తుపుక్కున ఉమ్మేసేవాడు. తనభీకరాకారము చూపించుచు మధ్యమధ్యలో సోద్రేకము పూరించుటకై కొంచెము చుక్క యొక్క వేసేదు. ఇంత అపస్వర అపస్మారక యముడవుటచే సావిత్రికి యముడన్న అనుకున్నంత భయము మొదవ లేదు. అందులకు తోడు—తాను, సత్యవంతుడు, నిత్యము విహరించు అడవి తెరే గనుక—నాటకానంతరము వరకూ- యముడు ప్రక్క తెరలవైపు చూపించుచు యెంతటి ఘోరారణ్యములవర్ణించినను, ఎంతటి విషక్రూరమృగములజూపెట్టుచున్నను, ఎంతటి నదీపర్వతాగ్రములవర్ణించినను, ఎంతటి వైతరణాది భయంకరవిశేషములజూపెట్టినను, ఇక తనపురమున తనభటులు పాపులనుబెట్టు బాధలు యెంతస్వష్టముగా చూపించినను సావిత్రికవేవియు కాన్పించక, భయమిసుమంతయైన కలుగజేయ లేక పోయెను.

మున్నెము.

చాలసేపటివరకూ యముడు సావిత్రిని తనతో రావలదనియు, నామె యరణ్యాదిమార్గముల రాలేదనియు, వారించి నామెయుత్తమామలకు నేత్రదృష్టి నొసంగి పోవుచుండెను. కానామె పెంకిఘటమవుటచే వెడలక నాతనింకను వెంబడించెను. యముడు ఆగి నాకెుతలిదండ్రులు పుత్రప్రాప్తిలేక మిగులవిచారించుచున్నారని కర్ణపిశాచిపల్లనెరింగి వారికి నూర్గురుపుత్రులు కలుగునట్లుకూడ వరమిచ్చి ఇక నామెతనతో రావలదని పెద్దసింహాఘర్జనలతో నిష్క్రమించెను. కాని సావిత్రి ఎంతసభావమానము కలిగినను, మాటవరసకి అనకతప్పదుకాబట్టి— "నాపతిని ప్రసాదించుము, నామనఃకాంతుని నొసంగుము, నాపసుపుకుంకుమలు నిలుపుము, నాకు పతిభిక్షపెట్టుము, నాపాతివ్రత్యము నవలోకింపుము, యీదీనురాలి మొరాలకింపుము—యమధర్మరాజా, ఆలకింపుము, నన్నువెతలబెట్టకుము" అని పాఠంవప్పజెప్పినట్లు నాలుగుపడికట్టుముక్కలూ దులిపేసి తానుకూడ నిష్క్రమించెను. తెరపడింది.

ఏడవసీను.— తెరెత్తేరు. ముందు కాలినడకతో యముడు, వానితరువాత సావిత్రియు ప్రవేశించేరు. సావిత్రి యింకను యముని పతిప్రాణములొసంగుమని వేడివేడి యాతనుకఠినత్వముజూ

పించుటచే కంటతడిలేని దుఃఖమునాపుకొనలేక స్టేజిబల్లలు గట్టిగా హుంకరించేటట్లు నిటాలునక్రింద బడింది. ఇదేరా మంచిసమయమనిన్నీ, ఈవిధంగా నేనా కొంచెముకసిదీర్చుకోవాలనిన్నీ కొందరనుకొని ఒక్క-మాటుగా హాశ్చర్యమునటిస్తూ " Once More, Once More' మళ్ళీ, మళ్ళీ," అనికేకవేశేరు. సావిత్రి లేవబోతూండే రహస్యంగా తుట్టపెదవులాడిస్తూ లేవొద్దని యముడంత చెప్పినను వినిపించుకోక అంతదెబ్బతిని సంపాదించినOnce More వృథాగా పోగొట్టుకోడమేమని సావిత్రిలేచి మొదటిమారికంటె బల్లలు రెట్టింపునొప్పిని చేసేటట్టు పడింది. సభికులందరు మెచ్చుకున్నట్లు గట్టిగా చేతులుకందేటట్టు చప్పట్లుకొట్టేరు. సావిత్రి తిగ్గ అంతదెబ్బతినకపోతే ఇన్ని చప్పట్లూ, మెప్పూ గంగపాలౌనా మరి పాపము! కొందరోర్వలేని యముడంటి వాళ్ళు అలాటిపనులు మళ్ళీ చెయ్యొద్దంటారు. అది చాలదారన్యాయం. ఎవడిఅదృష్టాన్నిబట్టి వాడికంత మెప్పు, అన్ని చప్పట్లు, అన్ని నిట్టూర్పులు, అన్ని హాశ్చర్యాలు దొరుకుతాయి. అదృష్టవంతుణ్ణి చెరిపేవాడున్నాడా? "అమ్మముద్దు-నాన్నముద్దు"—అన్నట్లు, నాటకంవ్రాసిన కవిగారివంతు ఒకసారి

ఘంన్నము.

పడడం, ఆనందించే ప్రజలవంతు ఒకసారిపడడం, కష్ట పడిచెమటోడ్చే ఆడేవాడివంతు ఒకసారిపడడం మామూలే. మూడుసార్లకంటె ఎక్కువైతే వేళా కోళమన్నమాట—నటకుని ఏడిపించడానికన్నమాట. పాపము సావిత్రి యిక్కడ తనవొంతువొదిలేవేసింది. ఆలస్యమౌతుందని నాటకం. 'కస్తూరి నాట్యమంత లిలో' సత్యభామ కృష్ణుని మూడుసార్లుతన్నలేదూ, 'సీతారామాంజనేయ నాట్యసంఘములో' శకుం తల నాలుగుసార్లు దుష్యంతుని దొంగవారకంటి చూపుల చూడలేదూ, 'కాళికా నటసమ్మేళన ము...' విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని మూడు సార్లు కిరీటముతన్నలేదూ. ఇవన్నీOnce Moreలు మీదేజరుగుత. వాళ్ళకంటె మనసావిత్రినయం. రెండుసార్లేపడింది. తనవొంతు తిలనీళ్ళతో వొదిలే సింది—ప్రజాక్షేమంకోరి.

స్పృహవొచ్చి సావిత్రి లేచినతరువాత యముడు "నీపతిప్రాణములుతప్ప యింకేదేని వరముకోరు కొను" మనియడిగెను.

సావి:—నాయిచ్ఛవచ్చినవరమిచ్చెదవా? ముమ్మాటికిచ్చెదవా? ఇకవెతలబెట్టవుగదా?

యము:—నిస్సంశయంగాయిస్తా—పతివ్రాణము లుతప్ప. నేనువాక్సుద్ధిగలవాడినని నీవెరుగవా, లేక వినలేదా—రాజపుత్రీ!

సావి:— అట్లైన— (అని అతిదీనత్వముగా సం॥ మువ్వాగి యడగబోగా)

(హాలులో) పుణుకులు, మసాల—వడే; యేడి— డి—టీ; సభికులందరకు కనుపుబ్బిద్దలగు నట్లు నవ్వొచ్చింది.

సావి:—యమధర్మరాజా! వినయము, కోరు చుంటిని. (అడగబోగా)

[హాలులో] జం—తి—కా; కోవాబిళ్ళలు, కోవాబిళ్ళలూ;

(మరొకమూల) సువాసనకిళ్ళీ—ఒక్క—కాని; స్టాంగుసోడా—ఒక్క—షబ్బు. అని కేకలతో అమ్ము తున్నారు.

'సావిత్రి యివాకోరందని' మళ్ళీనవ్వేరు. ఆదేశాస్త్రఆట ఆడనివ్వకుండా 'పానకంలోపుడక

మర్మము.

ల్లాగ' యీఅప్రకంపి శాచాలుకొన్ని మధ్య—
సావిత్రి అడుగుటకుపిలుచిక్కడం లేదని తెరచాటు
నుండి సావిత్రీదేవి యముని సావిత్రికి పతిప్రాణము
లనిమ్మని బాంబులాగ ఒక్క కేక వేసింది. అప్పుడు
యముడు ఉలికిపడి తనకెందుకాఅపవాదని సావి
త్రికి భర్తప్రాణములిచ్చి తనఖర్మాన్నితను ప్రక్క
తెరలోకి దూరేడు. తెర వేసేరు. అది కోనేటిరావు
కేకగనకనే అంతపని చేసింది. మరొకరెవరిదేనాఅ
యితే యముడింకా బెట్టుసరిచేసును.

పిట్టులో మూడోవరుసలో మోహనరావు—
ఒరేయ్, హనుమంతు! గంటన్నరనుంచివింటున్నావు
గదా, వీళ్లరాగాలాపనలు యేఅక్షరంమీదో కని
పెట్టేవా?

హను—అంటే—బోధపడలేదు.

మో—పద్యంచదివేక చివరతీసేరాగం ఏఅ
క్షరంమీదో చెప్పు.

హను—ప్రతివాడూ "ఆ—ఆ—ఆ—ఆ"అని
మాత్రం చివరారుస్తున్నాడు.

మో—అద్దిగది. అదే నేనడిగేది. అల్లాప్ర
తివాడూ ఏదోఅక్షరం ఊతలేనిదే పద్యంముగించే
లేడు. ఒక్కొక్కఊరికి, ఒక్కొక్క తాలూకాకి—

ఒకొక్కక్కక్షరం ప్రాక్టీసుచేస్తారు. వీళ్ళది 'ఆ'గదా. బందరువారిది 'ఈ', రాజమండ్రివారిది 'హే', కాకినాడవారిది 'ఓ', విశాఖపట్నంవారిది 'నా'. పద్యం చివర '—కావుమా',' —ఏలకో', '—పోవడే', '—గావుతన్' మొదలగు ఏఅక్షరంగాని, అక్షరపొల్లుగాని వచ్చినను చివరఆర్పు వాడిపాతక్షరంతోటే. లేకపోతేఅక్కడ బండికి బ్రేకే.

హను— [గట్టిగానవ్వుతూ] అదా యీ 'ఆ' ఆర్పు. నేనదికూడా రాగవరసేఅనుకున్నానురా. కాని అన్నిపద్యాలకీ ,ఆ, తగిలించడం చెవికి కొంచెముబెట్టుగానే ఉందిసుమా—ఎంతరాగజ్ఞానం లేకపోయినా!

మో—రాగజ్ఞానమేఉండాలట్రా. Comm-on sense ఏమౌతుంది. ఎంతస్వల్పాల్లోపెద్దయేక్టర్లంతా బోల్తాలుకొడతారోచూడు. మొన్న నేనొక హరిశ్చంద్రుణ్ణి కాకినాడలోచూసేను. ఆంధ్రదేశమంతకు గొప్పవాడంటే కాబోలని వెళ్లేను.హరిశ్చంద్ర అంతా విచారపూరితప్రదర్శనముకాని చొంగచమక్కులకు నాటకమయ్యా*చంద్రమతి ప్రవేశిస్తూనే జారుతున్న తల్లోచామంతిదండ లోహితాస్యుడికిచ్చి

పక్కతెరలోకి పంపించింది. లోహితుడికి ఇంకామై నార్టీవోదల్లేదుగనుక తల్లిమాటవిశ్వసించి లోపలికి తీసికెళ్లేడు. *హరిచంద్రమహారాజులంగారు రాజ్యము విశ్వామిత్రునికిధారపోసి తనకోటు, కిరీటము, వగైరాలు రంగంమీదయివ్వక "మాయింటికిరా యిస్తానన్నట్లు" పక్కతెరలోకి లాక్కుపోయేడు బైరాగాణ్ణి. "దృష్టాంతరముగా ఆభరణములు, దుస్తులు యిమ్మని" విశ్వామిత్రుడడగ్గానే అక్కడ యివ్వకూడదూ. *అదిమొదలు తానమ్ముడయ్యేవరకూ తెల్లలాల్చీతొడిగి చేతులు గాలోసుకోడానికి దొక్కా-చేతులు మోచేతిపైకిమునిచేడు. విను— అప్పుడు చేతులకువేసుకున్న తెల్లరంగు సరిహద్దుకున్నూ, దొక్కా-చేతి మడతసరిహద్దుకున్నూ, మధ్య బెత్తెడు చేర మహారాజుగారి సహజశరీరరంగగు నీలమేఘచ్ఛాయ వెక్కిరిస్తూంది. "ముగ్గుబుట్టతలమీద తలపాగా సరిలేనప్పుడు మీసాలకెంతనల్లమశిపూస్తే యేముంది." ఎంతలో పట్టీకొట్టేడో చూసేవా పెద్దనటకుడు. * చంద్రమతిని అమ్మినప్పుడూ, లోహితుడేడ్చినప్పుడూ, తదితరవిచారసమయములందు దుంపల్లాంటి బుగ్గలు, నుదురు

ముడతలుపడక విచారసూచనలేమియు ముఖమున జూపలేక ఊండుండొకసారి తొట్రుపాటు సింహగర్జనలతో తెరవైపుకు తిరుగుతూండేవాడు. అదంతా "ముఖమున నైననుచూపెట్టలేసిఎక్కువవిచారమట"

*తాను వీరబాహునికమ్ముడైననెంటనే పాపమువీరబాహుడు తననల్లగొంగళ్ళ, నడుంగుడ్డ, తలగుడ్డ హరిశ్చంద్రుడికిచ్చేసేసు—యేపండక్కీ వాయిదా వేయకుండాను. సొంఖంగాగానే బట్టలుబహుమతీ చేయడం ఒకవీరబాహునికేచెల్లింది— తగినవాడుగునెడల్పులుగలసంచి తనదగ్గర లేకపోవడంచేత హరిశ్చంద్రుణ్ణి అతని ఎరంబాద్గంచు మల్లిపువ్వులాంటితెల్లనిపంచె ఊంచుకోమన్నాడు. తనకల్లుచట్టివాళ్ళతెలియనప్పుడు ఎక్కడపారేశాడోగాని కోటాంగదిలోని మంచినీళ్ళబానపట్టుకొచ్చి "దీన్నిండా రేపు కల్లోసుకుని నాయింటికాడికిరా, యీరదాపోయ్" అనితానింటికిపోయేడు. అందిచ్చియివ్వడంలో హరిశ్చంద్రుడు అంతటి దుర్భర సేవకత్వమున కేమియు విచారింపక గభీమని బానకాగలించుకుని గుండెలకు నొక్కుకున్నాడు.— సభకేసిచూస్తూ, అంతగొప్పప్రిజ్ఞచేసేడని— చంద్ర

మతనుకున్నాడో యేమిటో మరి, ఆబాన.— భగవంతుడన్నీ అలాకుదురుస్తాడుకాబోలు! అంత సైజు కడవగనకే హరిశ్చంద్రుడు ఒంటరిగాకూర్చుని విచారించేటప్పుడు తనచంకానుకునేటందుకు ఎత్తుసరిపోయింది. అంతకంటుచిన్నదైతే పోతంతమనిషి మోచెయ్యిఆనుకున్న—అదక్కడే బ్రద్దలౌను. వింటున్నావా, యీపప్పులో అడుగులు.

నాను:— వింటున్నా, వింటున్నా. అప్పునాకి, పెద్దనటకులేమిచేసినా తోసుకుపోతూంది. "కొత్తగావచ్చిన కోడలుఖర్మంగాలిందిగాని ఏధిగుమ్మం చూడకుండాఉండడానికీ—కాస్త వయస్సుమళ్లిన అత్తగారెన్నిపికార్లుకోడితేయేమి." ఇలాంటివాణ్ణి ఎవడూనోరువిప్పి అడగలేదు. పాపము నూతననటకుల మీదకు 'నల్లేరుమీద బండిలాగ' పరిలివాడూరావడమే. ఇంకాయెత్తు—, అదుగో తెరెత్తుతున్నారోయ్ ఇంతసేపటికి.

మో:— బిగిసిపోయినసత్యవంతుడినరాలు పట్టివ్వాలా లేవడానికి! యముడు వరమిచ్చీయివ్వడంలో ఎలాలేస్తాడు? వాడిపైము వాడుచ్చుకు

న్నాడా, ఇక నరాలపైము నరాలది. అదుగో నెమ్మదిగా లేచికూర్చుంటున్నాడు.

మొనిమిదవసీను...— తెరయెత్తే సరికి సత్యవంతుడు, నాతని తలిదండ్రులు, యమ[illegible] [illegible], నారదమహర్షిని ప్రవేశించి సావిత్రికై వేచి [illegible]. అప్పు[illegible]—కాని ఏమట [illegible] — సావిత్రి [illegible] వచ్చి "నాథా, [illegible], [illegible] జ్ఞాప[illegible]ముంచినా" [illegible] [illegible]. సావిత్రి [illegible] నారదమహ[illegible] [illegible] అందరు [illegible] [illegible]. [illegible]ంది. ఆతొందరలో [illegible] నాట [illegible] [illegible]. [illegible] ఇక నాటకాలు [illegible] [illegible]. [illegible]లుపెట్టు [illegible] [illegible]. [illegible] దెబ్బ [illegible] [illegible]— రంగులబాడి [illegible] [illegible]— యీని మాలు, వ్రతాలు.

నాటకపొడుగున ప్రక్క తెరలోనుంచి యీ [illegible]దితేనేగాని హార్మోనియమువాడునూ,

యత్నము.

వాడి మోచేతిపోటు తింటేనేగాని తబలావాడునూ వాయించేవారుకారు. ఆరాత్రి తనపని ఒక్కనిముషమైనను తీరికలేక, ఊపిరాడకుండా నెరవేర్చుకున్నది ఒక్క ప్రాంప్టరే (Prompter.) అందుకు గోతి జనాభా అంతా సాక్షులే. పాపము హార్మోనియము తబలావాళ్ళమీద ఎవడితిన్నవాడు కోరచూపులు చూడ్డమే. వాళ్ళపాటేదెలాగున్న అందరికీ నాగున వీళ్లిద్దరూను—"నంబికొండయ్యలైపోయేరు." వీళ్లిద్దరూ లేకపోతే వాళ్ళందరూ దాటేసిన చరణాలు సాగతేమవునో— వీళ్ళవాయింపులతో వాటినికప్పేశేరుగాని!

(నాటకానంతరమున కోనేటిరావు బసలోపండుకొని నిద్రబట్టక తనలో)

ఎంతపని జరిగింది. తానొకటితలచిన దైవమొకటితలచెనన్న సంగతి రూఢయింది. గోజాపసుంచిదైందిగాదు. ఇదివరకెన్నిసార్లు మనుష్యుల్నిమార్చి ఈవుల్లోఆడలేదు. కాని పూర్వపుఅనుభవాలున్నిగా దిప్పుడు. బాగామారిపోయింది. అంచేతే నాపాలికీ

సారి పారలేదు. ఆశాస్త్రిగారిధర్మమా అని ఇంకా సగండబ్బుతో వొదిలిపెట్టేరు నయం. లేకపోతే మరీ మాడిపోదును. వెంకటాద్రియ్య గుండే మొదలెట్టేడు—పల్లెటూళ్ళలో కిడుతుందాఅని. అతనినోరు మంచిదిగాదు. శకునిపిట్ట. మరొకడైతే అక్కడే నాలుగు వాయించేదును. ఎలాగో కోపం ఆపుకున్నాను. కలిపురుషుడుపాత్రవేసే కోదండంవచ్చినప్పటినుంచి కంపెనీకేమీ రాబడిలేదు. వాడునలుడికి కాదు కలిపురుషుడు—నాకే. ఒకొక్కక్కవెధవలా అడుగుపెట్టేడంటే మాశిపోతుంది. నాలుగురోజుల్లో ఏదోవొంకకల్పించి వాడికుద్వాసనివ్వాలి. పులిమీదపుట్రలాగ ఉన్నప్పులుండగా ఈట్రిప్పుకు రెండు వందలప్పుకూడాచేసేను. అదీఇప్పుడువిచారం. బాకీలవాళ్ళందరికీ ఈకోనసీమటూరు ఆశపెట్టి జరుపుకొస్తున్నాను. ఇందులో ఏదో బావుకుందామనుకున్నాను. రేపటినుంచి ప్రాణాలుకొరుకుతారు. ఏదో పన్నాగం పన్నాలి. తెల్లవారేసరికి కత్తెయ్యాలి మకాం—తిఖాళ్ళ తిప్పలూ లేకపోయినాసరే. ఇంత కురెట్టింపిక్కడలాగితేనే నాప్రజ్ఞ లేకపోతే యెందుకీవెధవసబ్బుమీసం. రోజుదొరక్కపోతుందా. చూతాము.

మర్మము.

(గట్టిగా) గోపీనాథం, వెంకట్రామయ్యా - పేరీ - వెధవా లేవరా నాలుగయింది. మనప్రయాణసరం జామంతా చూడండి. పోదామింటికి.

వెంకట్రా:- అదేమిటండీ - ఈమాత్రానికే - మనకిదికొత్తా?

గోపీ:- కొత్తనికాదు. ఇంతలో యిక్కడ లాభంలేదు. మరొకసారైనను నేను చెపుతాకాదూ. రండి నేనుందింటికిపోదాము. ఇంకీచుట్టుపక్కలున్నామంటే మనపేరుకు లోపంవస్తుంది.

వెంకట్రా:- (పెదవివిరిచేను.)

పేరిగాడుబళ్లకోసం వెళ్ళేడు, గోపీనాథం పెట్టె సర్దుతున్నాడు.

[మరునాడుదయమున నాదారినిబోవుచు అరుగుమీదున్న గోపాలరావును వెంకట్రావుజూచి.]

వెంక:—ఒరేగోపాలం! మీకోనేటి రావుగారైనవ ప్రాయశ్చిత్తం విన్నావా? భగవంతుడునాయందున్నాడుగాని లేకపోతే నీవునన్ను బ్రతకనిస్తువా? కాస్తయేమాత్రంబాగున్నానునాటకం.

గోపా:—వాడుబయల్దేరిన వేళావిశేషము:రా! ఏపూర్వసువాసినో, ఏమూనికావిడో, ఏకొత్తకుండో, వాడికెదురైయుండాలి. అన్నమనిషి రాలేదన్నవాడేగాని, వాళ్ళొదిలేసినభాగాలు అడిగేమొనగాడు లేకపోయేడు.

వెంక:—పంచాంగంలోఉన్న సుశ్శకునాల జాబితా అంతాఉపయోగించు—మీకోనేటిరావును వెనకేసుకురావడానికి. కుండ, కావిడి, ముండనేరమేరదమేమి. వాడుబయల్దేరినవేళావిశేషముగాదది—వాణ్ణి నువ్వు చూసినవేళావిశేషము—వాడిమీద నీకింత అభిమానం మొత్తుకుపోడానికి. "రంకులమాంచానికి, తలింపుదికొ్కటని" అసలు పాత్రవేసేమనిషి నేతీసుకురానప్పుడు, ఇకనాటకమంతాఆడితేయేమి, కొంతవదిలేస్తేయేమి?

గోపా:—గుడ్డలు, తెరలు, సామానులేదన్నవారేగాని వచ్చినవాళ్ళకుఆడపిచ్చి మంచిచెడ్డలు చూసేగోల్. ఈఅల్లరితోవాళ్లుబెదిరిపోయి నిరుత్సాహులయ్యేరు. బెదిరినగొడ్డు ఏంచేస్తుంది? డొంకల్లోకి, గోతుల్లోకిలాగేస్తుందిబండి. ఎంతపాడుచేస్తేయేమి. రు400 లుతో అందరిమూతులుకిట్టడ్డాయి. దీనికిమూడురెట్లు ముందులాగలేదూ?

మర్మము.

వెంక — ఇంకా హేడుముంగా రావడమే. ఏ మొఖం పెట్టుకొస్తాడు?

గోపా — అప్పటికిదాంతా చల్లబడదటోయ్. ఈవేళ వేడి రేపు మీకందరికీ ఉంటుందా? ఇవన్నీ తాత్కాలికములు. వాడెదుటున్నంతసేపే. ఆ రాత్రి నిద్దట్లోనే వాడి మాట మరిచిపోతారు. ఇలాంటి డకాక్క మొక్కలకి వాడెన్నింటికాగలడు! ఇది లక్ష్యమా. ఒక్క అమలాపురంలో ఆడకపోతే వాడికి గడవక పోదు. వాడికోసం ఊహూర జనం పరితపించిపోతారు.

వెంక — (నిట్టూర్పుతో) ఊ! నీకింకా కొసవెర్రి వదల్లేదు. ఇక వదల్దు. భగవంతుని దయ వాడిమీద పూరాగా ఉండి ఇలా నాలుగూళ్ళలో నాలుగు పరాభవాలయ్యాయంటే వాడి గర్వం, పెడసరం వగైరా రోగాలు బాగా మరమ్మత్తౌతాయి. నాకు వేరే పనుంది. పోతాను (అని వెళ్ళిపోయెను.)

కోనేటిరావు చాలా చిన్నపుచ్చుకుని, తాను బయల్దేరిన వేళావిశేషమనిన్నీ, తన గ్రహస్థితి యింకా

మూడుమాసాలవరకూ బాగాలేదని అవధానులు గారుచెప్పినను బయలుదేరివచ్చుట చాలాబుద్ధిపొరపాటనిన్నిపశ్చాత్తాపపడి సావిత్రీదేవిప్రసాదించిన రు400లతో ఆవుదయాం6గంటలకే పెట్టెచంకనెట్టేడు. ఖర్చులుపోను మిగతాసొమ్ము సావిత్రిపాత్రధారైన గోపాలముకునూ, అచ్చువారికినీ, సాతానిపేరయ్యకునూ సరిపోయింది. స్నానాతా పశ్చా పుశ్చాం అయింది. గంపెడాశతో ఉన్న పానకాలరావుకు ఆశాభంగమయింది. పైగా అయిదురోజులనుంచి బడికి వెళ్ళకపోవుటచే మాస్టరుఉద్యోగం ఊడింది. వెంకటాద్రిమయ్యరోగులంతా అతనివైద్యం మానేశేరు. ఊళ్ళోపెద్దలంతా పేపర్లలో అమలాపురంముచ్చట్లుచదివి రకరకాలుగా కోనేటిరావును పరామర్శచేస్తున్నారు. కానివన్నీ అతనికలవాటుపడినవ్యవహారాలేగనుకనూ, అతనికి సిగ్గుభిడియాలభయం లేదుగనుకనూ, అతిచమత్కారముగా "అనుకున్నడబ్బురానందుకు ఆడుటకుత్సాహములేక ఏదోతట్టతగలేసేంగాని, లేకపోతే మానాటకాలు పాడవడమేమిటని" నిర్భయముగా బీడీపొగలూత్తూ జవాబిస్తూండేవాడు—కాని లోపలమహాకుళ్లుతున్నాడు. అన్న